Vol. I

No. 2

12th February, 1980.

(Tuesday)

23 Magh, 1901 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES. |
|---|---|
| Oral Answers to Questions. | .. 39 |
| Written Answers to Questions (Starred). | .. 61 |
| Papers Laid on the Table of the House. | .. 63 |
| Paper Placed on the Table of the House: | |
| Decisions of the Business Advisory Committee. | .. 65 |
| Government Bills: | |
| (1) The A.P. Prevention of Anti-Social and Hazardous Activities Bill, 1980. | .. 65 |
| (2) The Public Wakfs (Extension of Limitation) [illegible] 1980. | .. 66 |
| (3) The A.P. Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1980. | .. 66 |
| (4) The Tirumala Tirupathi Devasthanams (Amendment) Bill, 1980. | .. 66 |
| (5) The Andhra Pradesh Record of Rights in Land (Amendment) Bill, 1980. | .. 66 |
| Announcement: | |
| re: Placing copy of Governor's Address on the Table of the House and the time fixed for the receipt of Amendments to the Motion of Thanks. | .. 67 |
| Government Resolution: | |
| re: Ratification of the Amendment to the Constitution of India. | .. 67 |
| Motion of Thanks to the Governor's Address. | .. 109 |
| Appendix. | [illegible] |


[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

Speaker: .. Sri D. Kondaiah Chowdary.

Deputy Speaker: .. Sri K. Prabhakar Reddy.

Panel of Chairmen: ..
1. Sri A. Eswara Reddy.
2. Smt. M. N. Vijayalakshmi Devi.
3. Sri S. Alwar Dass.
4. Sri K. B. Siddayya.
5. Sri S. Sambiah.
6. Sri K. Govinda Rao.

Secretary: .. Sri H. Sadasiva Reddy.

Joint Secretary: .. Sri D. L. Narasimham.

Deputy Secretary: .. Sri M. Ramanadha Sastry.

Assistant Secretaries: ..
1. Sri S. Purnananda Sastry.
2. Sri Md. Ghouse Khan.
3. Sri T. L. Balaram.
4. Sri M. Viswanatham.
5. Sri J. V. Ramana Murthy.
6. Sri P. Bashaiah.
7. Sri A. V. G. Krishna Murthy.

Chief Reporter: .. Sri Habeeb Abdar Rehman.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Second Day of the Sixth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 12th February, 1980.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Second Stage of Vamsadhara and Somasila Projects

1—

*4733 Q.—Sarvasri B. Srirama Murthy (Paravada) and P. Srirama Murthy (Amadalavalasa) :—Will the Chief Minister be pleased to state :

(a) whether any allotment has been made in the plan to take up the second stage of Vamsadhra and Somasila Projects during the period of 6th Five Year Plan;

(b) if so, the particulars thereof;

(c) whether any provision has similarly been made in the 6th Five Year Plan to construct multi-purpose project scheme at Ichampalli; and

(d) if so, the particulars thereof?

పంచాయితీరాజ్, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి) :—

(ఎ) వంశధార రెండవ దశకు కేటాయింపు జరిగింది. సోమశిల రెండవ దశకు కేటాయింపు జరగలేదు.

(బి) వంశధారా రెండవ దశకు ఆరవ పంచవర్ష ప్రణాళికలో రూ. 10 కోట్లు కేటాయించటం జరిగింది.

(సి) లేదండి.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):—వంశధారకు 10 కోట్ల రూపాయలు కేటాయించాము అన్నారు. సోమశిల గురించి చెప్పలేదు. దానికి కేటాయించకపోవడానికి కారణాలు ఏమిటి? ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి ప్రశ్న ఉదయించదు అన్నారు. దానికి కారణాలు ఏమిటి?

Sri M. Baga Reddy :— Sir, in Stage - II, it is proposed to provide shutters over spill-way raising the FRL-2 plus 330 to irrigate additional ayacut area up to 465 lakh hectares. The non-overflow dam will be raised to 345. The second phase was estimated to cost Rs. 30.00 crores. This scheme has to be cleared by the Government of Andhra Pradesh and the Government of India and no provision was made under the plan. ఫస్టు ఫేజ్ సోమశిలది 82-83వరకు కంప్లీట్ అవుతుంది. సెకండ్ ఫేజ్‌లో కట్టడం ఏమి లేదు. షట్టర్స్ ఫిక్స్ చేసేదే. రు. 20 కోట్ల పైన కంపెన్‌సేషన్ పే చేయవలసి వస్తున్నది. మొత్తానికి రు 30 కోట్లు అంచనా వేయబడ్డది. ఈ ప్లాన్‌లో ప్రొవిజన్ పెట్టలేదు. దాని కొరకు ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇది తప్పకండా తీసుకోవలసి వస్తుంది సెకండ్ ఫేజ్ తీసుకోకపోతే కంప్లీట్‌గా దీనిని యుటిలైజ్ చేసే అవకాశం ఉండదు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి-మధ్య ప్రదేశ్, ఒరిస్సా ఆంధ్రరాష్ట్రం, మూడు రాష్ట్రాల మధ్య ఉన్నటువంటి ప్రాజెక్టు. దీనికొరకు ఒక అగ్రిమెంట్ కూడా మూడు రాష్ట్రాల మధ్య జరిగింది. దీని సర్వే కూడా జరుగుతోంది. ఇరిగేషన్ మాత్రం మన ఆంధ్ర రాష్ట్రానికి ఉంటుంది. ఎలక్ట్రిసిటీలో మూడు రాష్ట్రాలకు షేర్ ఉంటుంది. సర్వే చేసేటందుకు కొంత ప్రొవిజన్ కేటాయించబడ్డది. రోడ్స్ వేస్తున్నారు. షెడ్స్ మొదలైనవి కట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు;—ఇచ్చంపల్లి ప్రాజెక్టు గురించి మంత్రిగారు తెలివిస్తు రోడ్స్ కొరకు, సర్వే కొరకు కొంత కేటాయించాము అన్నారు. ఏజిల్లాలో ఎంత ఆయకట్టు యిరిగేషన్‌కు రావడానికి అవకాశం వున్నది. రోడ్ల కొరకు సర్వే కొరకు ఎప్పుడు పని ప్రారంభించారు. ఎప్పుడు పూర్తి చేస్తారు? ఆరవ ప్రణాళికలో పూర్తి చేయడానికి ఎంత మొత్తం కేటాయిస్తారు? ఎంత మేరకు చేస్తారు?

Sri M. Baga Reddy:— Sir, investigations for the irrigation potential under Ichampally reservoir has been taken up and are in progress. According to the agreement concluded, the joint project will be surveyed, plan executed and subsequently operated and maintained under the direction of the Inter-State Control Board, duly constituted for this purpose by the 3 States. It is proposed to construct for approach road up to Dam site and also construct one Inspection Bungalow at the Dam site. At present no funds are provided for the project in 6th Plan. సబ్‌మెషన్ క్వశ్చన్ వున్నది. ఇరిగేషన్ ఆంధ్ర రాష్ట్రంలో వస్తున్నది. వేరే రాష్ట్రములో లేదు. డిటెయిల్ సర్వే చేయలేదు. ఏజిల్లాలో ఎంత ఆయకట్టు వస్తుంది? ఎంత అవుతున్నదనేది చెప్పలేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— వరంగల్ జిల్లాలో వస్తుంది. ఖమ్మం జిల్లాలో వస్తుంది. ఏజిల్లాలో ఎంత వస్తుందనే రఫ్ ఐడియా ఉంటుంది గదా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— డిటెయిల్డ్ సర్వే కాలేదు. ఏజిల్లాలో ఎంత అవుతుందనే యిన్‌ఫర్మేషన్ కావాలంటే తెప్పిస్తాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— తెప్పించండి.

శ్రీ పి.సుందరయ్య (గన్నవరం) :—వంశధారకు రు. 10కోట్లు ఆరవ ప్రణాళికలో కేటాయించాము అని మంత్రిగారు అన్నారు. గత పర్యాయం బడ్జెట్ కాగితాలలో చెప్పారు. రెండవ దశ రు 75 అవుతుందని అన్నట్లు నాకు జ్ఞాపకం. 83-88 ఆరవ ప్రణాళికలో పూర్తి కావాలంటే 10కోట్లు. 5కోట్లు చొప్పున కేటాయిస్తు ప్రజలను సంతృప్తి పరచే దానికి చెప్పవచ్చుగాని ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రు 10 కోట్లు కేటాయిస్తే నిరర్థకం. ప్రాజెక్టు పూర్తి చేయాలంటే అత్యధికంగా కేటాయించే దానికి ప్రయత్నం చేస్తుందా? కేటాయింపు పద్ధతుల గురించి ప్రభుత్వం పునరాలోచిస్తుందా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— ఈమధ్యనే మా మేజర్ యిరిగేషన్ ఛీఫ్ యింజనీర్ సెంట్రల్ గవర్నమెంటు వారితో మాట్లాడి వచ్చారు. వంశధార వరకు ఫస్ట్‌స్టేజ్, సెకండ్ స్టేజ్ అని సెపరేట్‌గా పట్టింపు చేయకుండా ఫస్టుస్టేజ్ సెకండు స్టేజ్ కలిపి కంప్లీటు చేయమని చెప్పడం జరిగింది. ఫస్టేస్టేజ్ మొత్తం 82, వరకు కంప్లీట్ అవుతుంది. సెకండుస్టేజ్‌లో ముఖ్యమైన యిబ్బంది ఎప్పుడు వచ్చినది అంటే—రిజర్వాయర్ ఎక్కడైతే కడుతున్నారో, ఒరిస్సా ప్రభుత్వ ఏరియాలో సబ్‌మెర్షన్ అవుతున్నది. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ఒరిస్సాకు కూడ పర్మిషన్ యివ్వాలని వ్రాయడం జరిగింది. సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ నుంచి క్లియరెన్స్ వచ్చిన తరువాత స్టార్టు చేయడం జరుగుతుంది. పెద్దలు సుందరయ్య గారు చెప్పినట్లు కొద్ది కొద్దిగా డబ్బు అంటే — ఈ ప్రాజెక్టులు చాలా పెట్టుకొన్నాము. వంశధార పూర్తి చేయాలని అనుకొన్నాము. మీడియమ్ యిరిగేషన్ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. వారు చెప్పిన ధోరణిలో ఒకటి రెండు తీసుకొని కంప్లీట్‌గా చేసుకుంటే బాగా ఉంటుందేమో? అన్నిటి మీద యింత అంత ఎక్స్‌పెండిచర్ బుక్ అయింది కాబట్టి దేనిని ఆపలేము. ప్లాన్‌లో ఎక్కువ డబ్బు ఎలాట్ చేయించుకునేటందుకు ప్రయత్నం చేస్తాము. డబ్బు ఎక్కువ చేస్తే దీనికి కూడ ఎక్కువ ఎలాట్ చేసి పూర్తి చేసే దానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ సి. జంగారెడ్డి (శాంపేట):—అధ్యక్షా, ఇచ్చంపల్లి గురించి మంత్రిగారు సెలవిస్తూ డామ్‌సైట్‌కు అప్రోచ్ రోడ్ వెయ్యడానికి ప్రణాళికలో చేర్చామన్నారు. అప్రోచ్‌రోడ్ ఎక్కడ నుంచి వేస్తున్నారు ? ఈ సంవత్సరం దీని కొరకు బడ్జెట్‌లో ఎంత కేటాయించారు ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— రోడ్డు ఎక్కడ నుంచి వేస్తున్నారో ఆ వివరాలు 8-40 a. m.
నా వద్ద ప్రస్తుతం లేవు. తెప్పించి యిస్తాను.

శ్రీ సి. జంగారెడ్డి: — దీని క్రింద ఎన్ని గ్రామాలు మునిగిపోతున్నవి ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఇంకా డిటెయిల్ సర్వే కండక్ట్ చెయ్యలేదు.

శ్రీ సి. జంగారెడ్డి:—ఇది నిజాం కాలం నుంచి వస్తున్నది, స్వరాజ్యం వచ్చి 33 సంవత్సరాలయినా, యింకా పట్టించుకోకపోతే ఎట్లా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— ఈ రోడ్డు వరంగల్లు నుంచి వేస్తున్నారు. 120 కి. మీటర్ల రోడ్డు ఉంటుంది. మొత్తం 3.50 లక్షల ఎకరాలు ఇరిగేట్ అవుతుంది. ఏ జిల్లాలో ఎంత అవుతుందో ఇంకా డిటెయిల్డు సర్వే కాలేదు.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి (వెంకటగిరి):— అధ్యక్షా, ఈ సోమశిల ప్రాజెక్టు మీదుగా కృష్ణ నీటిని మద్రాసుకు ఇస్తున్నారు. మంచి నీటి కొరకు. అది నెల్లూరు దక్షిణ తాలూకాల నుంచి పోవాలి. ఓపెన్ చానెల్ ద్వారా, ఆ నీళ్లను చూస్తూ నాన్ డెల్టా తాలూకాలవారు ఊరికే వుండాలంటే యిది చాలా ఘోరమైన విషయం. సెంకెండ్ ఫేజ్ స్టార్టు చేసే ఎస్యూరెన్సు ఇంతవరకూ రాలేదు. 20 కోట్లు కాంపెన్‌సేషన్ క్రింద ఖర్చు అవుతుంది అంటున్నారు. సెకెండ్ ఫేజ్‌లో సోమశిల ద్వారా నెల్లూరు దక్షిణ తాలూకాలకు, నాన్–డెల్టా తాలూకాలకు నీళ్లు యిచ్చే ఎస్యూరెన్స్ ఇవ్వకపోతే అది చాలా అన్యాయమవుతుంది. మద్రాసుకు యిచ్చే దానితోపాటుగా సెమల్‌టేనియస్‌గా యీ వర్కు కూడా టేకప్ చేస్తామని ఎస్యూరెన్స్ ఇవ్వాలి. కృష్ణ నీటిని నెల్లూరు జిల్లాలోని నాన్-డెల్టా ఏరియాకు యివ్వడానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:— శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పినట్లు 20 కోట్లు కాదు దీనికి మొత్తం 30 కోట్లు అవుతుంది. 20 కోట్లు కాంపెన్‌సేషన్ క్రింద అవుతుంది సెకండ్ స్టేజిలో. రోడ్సుకు సంబంధించి సుమారు పది కోట్లు అవుతుంది. ఈ ప్రాజెక్టు సెకెండ్ ఫేజ్ తప్పకుండా ఉంటుంది అందులో అనుమానమేమి లేదు. సెకెండ్ ఫేజ్ వచ్చినప్పుడు నెల్లూరు ఏరియాకు తప్పకుండా వస్తుంది.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:— అధ్యక్షా, వంశధారా ప్రాజెక్టు సెకండ్ స్టేజ్ గురించి అడిగితే వారు మొదటి స్టేజ్ 82 వరకు అయ్యేటుగా లేదు అంటున్నారు. తరువాత, ఒకటవ స్టేజ్, రెండవ స్టేజ్ ఆ తేడా తీసెయ్యాలి అన్నారు. మూడవ మాటగా, ఎంత మునిగిపోతుందో తెలియదు అన్నారు. క్లియరెన్స్ రాలేదు కాబట్టి ఏమవుతుందో తెలియదు అన్నారు చివరిగా, ఆఖరికి అసలు, వంశధార ప్రాజెక్టు ఏమవుతుందో, ఎంత ఖర్చు అవుతుందో, ఎప్పటికి, పూర్తి అవుతుందో ఆ వివరాలు వుంటే చెప్పగలరా? రెండవది ఇచ్ఛాంపల్లి గురించి, చెబుతూ సర్వే జరుగుతున్నది అన్నారు. ఆ సర్వే ఎప్పటికి పూర్తి అవుతుంది, బంగళా కట్టామన్నారు. అంతకుతప్ప యింకేమీ జరగలేదన్నమాట. సర్వే ఎప్పటికి పూర్తి అవుతుందో ఆ టైము లిమిట్ ఏమైనా వుందా ? ఆ వివరాలేమైనా చెబుతారా ?

శ్రీ ఎం. బాగారెడ్డి:—వంశధార సెకెండ్ స్టేజ్ కి 70 కోట్లు ఖర్చవుతుంది. దానిలో, ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా, ఒరిస్సా ప్రాంతంలో కొంత సబ్ మెర్జ్ అవుతుంది, అందుకని వారు అబ్జెక్షన్ రెయిజ్ చేశారు. క్లియరెన్స్ కొరకు మేము కోరాము. దాని కొరకు ఎదురు చూస్తున్నాము, పర్స్యూ చేస్తున్నాము. ఈ మధ్యనే మన చీఫ్ ఇంజనీరుకు కేంద్రప్రభుత్వం వారు సలహా ఇచ్చారు.

ఫష్టు. సెంకెడ్ ఫేజెస్ లింకప్ చేసి ప్రోగ్రామ్ వెయ్యమని, రెండవది ఇచ్ఛంపల్లి సర్వే మూడు రాష్ట్రాలకు సంబంధించిన విషయం, అక్కడ వుండడానికి గాను, అదంతా అడవి ప్రాంతం, గ్రామాలేమీ లేవు. అక్కడ సర్వే వారు. వుండడానికి ఒక బంగళా, లేక హట్ అనండి, ఏదో ఒకటి ఏర్పాటు చేసుకోవాలి పోవడానికి రోడ్డు వెయ్యాలి. ఇది ఇండిపెండెంట్‌గా మన స్టేట్‌కు సంబంధించిన ప్రాజెక్టు కాదు. ఇరిగేషన్ మనకు ఐనప్పటికి, మనం ఎక్కువ భాగం ఖర్చు పెట్టవలసి ఉన్నప్పటికి, ఎలక్ట్రిసిటీకి సంబంధించి వారు కూడా భాగస్వాములుగా ఉన్నారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఇంకా దానికి క్లియరెన్స్ రాలేదు.

శ్రీ పి శ్రీరామమూర్తి:– అధ్యక్షా. 77లో వంశధార ప్రాజెక్టు సెకెండ్. స్టేజ్‌కు అప్పుడు వున్న ముఖ్య మంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేశారు, ఒక కోటి రు. లు సెకండ్ స్టేజ్‌కి అని బడ్జెట్ ప్రొవిజన్ కూడా చూపించారు. ఇప్పటికి మూడు సంవత్సరాలైంది. ఆ కోటి రు. లు కూడా ఖర్చు కాలేదు. అంతేగాక, ప్రెస్‌లో గవర్నమెంట్ నుంచి స్టేట్‌మెంట్ ఒక రకంగా వస్తున్నది. అసెంబ్లీలో మంత్రిగారి నుండి ఇంకొక విధంగా వస్తున్నది. మరొకసారి జనవరి చివరి వారంలో ప్రెస్‌లో ఏ విధంగా వచ్చిందో చూడండి. నీరడి వద్ద బరాజ్ కన్‌స్ట్రక్షన్, వంశధార కుడి కాల్వ నిర్మాణం గురించి ప్రెస్‌లో వచ్చింది. శాసనసభ్యులు ప్రజలవద్దకు వెళ్లేటప్పటికి చాలా ఎంబరేసింగ్ ఉంటున్నది. అసలు దీనికి ప్లానింగ్ కమిషన్ ఎప్రూవల్ వచ్చిందా? వరల్డు బాంక్ ఎసిస్టెన్స్ ఏమైనా వచ్చిందా? ఈ ప్రాజెక్టు ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ ఎం. బాగారెడ్డి:–ఇది ఆరవ ప్రణాళికలో ఇంక్లూడ్ అయిన ప్రాజెక్టు. ఇది రాదని ఎవరికి సందేహం వుండవలసిన అవసరం లేదు. 70 లక్షలు ఇంతవరకు సెకెండ్ స్టేజ్‌కు సంబంధించి ఖర్చు పెట్టడం జరిగింది. మొదట నీరడి వద్ద బరాజ్ కట్టాలని, అక్కడనుంచి నీళ్ళు తెచ్చి 30 మైళ్ళు, హిరమండలం వద్ద రిజర్వాయర్ కట్టాలి అక్కడ నుంచి గుట్టకు చానెల్ ఇవ్వాలి ఒక లక్ష ఏడు వేల ఎకరాలు ఇరిగేట్ అవుతుంది అక్కడ, డైరక్టుగా ఇరిగేషన్‌కు 20–30 వేల ఎకరాలవరకు ఉంటుంది. దీనిని గవర్నమెంటు పర్‌స్యూ చేస్తున్నది. ఇది తప్పకుండా వస్తుంది.

**Payment of Compensation to the Ryots Who Lost their Lands due to Construction of Railway line Between Bibinagar and Nadikudi**

11—

*5353—Q. —Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the Minister for Roads and Buildings be pleased to state:

(a) the reason for not making payment of compensation so far to the ryots who had to fore go their lands due to construction of Railway line between Bibinagar and Nadikudi;

(b) whether arrangements will be made for immediate payment of compensation without any delay to those who lost their little bit of Land and to those whose irrigation wells which are their sources of livelihood which have been filled to the ground; and

(c) whether steps will be taken to provide employment in Railways to the persons belonging to the families who lost their source of livelihood?

రోడ్లు, భవనాలు శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):—(ఎ), (బి) బీబీనగరు నడికూడినడుమ క్రొత్త బ్రాడ్ గేజ్ లైను వేయుటానికై సేకరించిన భూములకు నష్టపరిహారాన్ని చెల్లించేందుకుగాను ఇటీవలే రూ 32,00,000/— లు మంజూరు చేయుడం జరిగింది. 9-2-1980 తేదీగల రోడ్లు, భవనాలు శాఖవారి ఎం.ఎస్.నెం. 30 జి.ఓ.లో ఈ ఉత్తరువులు జారీ అయ్యాయి,

(సి) 1975 లో ఈ ప్రాజెక్టు ప్రారంభం అయినప్పటి నుంచి ఎక్కువ మంది కూలీలను నియమించడం జరిగిందని - మామూలుగా స్థానికులనే నియమించడం జరిగిందనీ దక్షిణ మధ్యరైల్వే జనరలు మేనేజరు తెలియజేశారు. అందువల్ల, భూములు సేకరించబడి, ఉపాధికోసం ఎదురుచూసే వారికి, రైతులకు అవసరమైన మేరకు చేపట్టిన పనులలో, బహుశా అవకాశం కలిగి వుండవచ్చని ఆశించబడుతున్నది. కాగా వారు చేసిన సర్వీసును బట్టి వారిని రెగ్యులరుగా నియమించే విషయాన్ని రైల్వేవారు పరిశీలించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సేకరించగా భూములను కోల్పోయిన కుటుంబాల వారికి ఉపాధిని కల్పించే ఇతర విధానం మరొకటి ఏది లేదని కూడా అయన తెలియజేశారు.

8.50 a. m శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—30 లక్షలు కేటాయించాం అంటున్నారు. మొత్తం ఇవ్వవలసిన కాంపెన్సేషన్ ఎంత? కొద్దిగా భూమి ఉన్న వారికి ఆ భూమి పోగొట్టుకున్నప్పుడు వారికి ప్రయారిటీ ఇవ్వకపోతే ఎట్లా? వారి నుండి భూములు తీసుకుని కొంపలు కూలకొట్టి రెండు సంవత్సరాలైనది. వారికిచ్చే పరిహారం వెంటనే చెల్లించే ఏర్పాటు చేయకపోతే ఎట్లా? క్రితం బడ్జెటు సమావేశంలో వెంటనే చెల్లించే ఏర్పాటు చేస్తామని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. 30 లక్షలు సరిపోతాయా? అదే జీవనాధారంగా ఉంటూ బావి పోయి, బావి ఇటుప్రక్క భూమి అటుప్రక్క ఉండి పైపు పెట్టుకోడానికి కూడా పర్మిషను ఇవ్వకుండా ఉంటే బాధపడుతున్న రైతులున్నారు. వారి విషయమై తక్షణమే చెల్లించే ఏర్పాటు చేసారా? ఉద్యోగ వసతి కల్పించడానికి వీలు లేదు అంటున్నారు. ఉన్న రెండెకరాలు తీసుకుంటె వారికి పని కల్పించకపోతే ఎట్లా?

శ్రీ కె. రోశయ్య:— లాండ్ ఎక్విజిషను వివిధ స్థాయిలలో ఉంది. బీబీనగర్ నుంచి తిప్పర్తి గ్రామం వరకు ఒక స్థాయి. తిప్పర్తి నుంచి వాడపల్లి వరకు 46 కి. మీ. లలో 774 ఎకరాలు తీసుకోవలసి ఉంది. అది ఒక స్థాయి. వాడపల్లి నుంచి నడికుడి వరకు ఒక స్థాయి. నడికుడి గుంటూరు జిల్లాలో ఉన్నందువల్ల వివరాలు రాలేదు. బీబీనగర్ నుంచి తిప్పర్తి వరకు కాంపెన్సేషన్‌కు సంబంధించి మొత్తం చెల్లించవలసింది రు. 36,50,131 లు. డిఎస్, డిడి నోటిఫికేషను పూర్తి ఐన వాటికి వెంటనే మరునటి రోజునే చెల్లించడానికి వీలున్న మొత్తం రు. 5,32,151 లు. ప్రభుత్వం విడుదలచేసిన మొత్తం నుంచి ఈ మొత్తం వెంటనే చెల్లించడానికి వీలున్నది. మిగిలిన వాటికి వివిధ స్థాయిలలో నోటిఫికేషను ఉన్నాయి. లాండ్ పొజిషను తీసుకున్నప్పటినుంచి వారికి ఎగ్రిడ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ 4 శాతం చొప్పున చెల్లిస్తారు. భూములు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించడం విషయంలో— రైల్వే నిర్మాణం కొరకు భూమి సేకరించి ఇవ్వడం జరిగింది. సాధ్యమైనంతవరకు భూములు ఎవరైతే పోగొట్టుకున్నారో వారికి ప్రాధాన్యత ఇచ్చి పని ఇవ్వాలని ప్రభుత్వం వైపు నుంచి జనరల్

మేనేజరుకు చెప్పడం జరిగింది. ఇంతవరకు చాలా మంది పేద వారిని ఈ పనులకు వినియోగించుకోడం జరుగుతోంది. ప్రత్యేకించి వారికి ఉపాధి సౌకర్యం కల్పించే స్కీము ఏదైనా ఉందా అంటే అటువంటిదేమీ లేదు.

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు:— ఈ నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందా, కేంద్ర ప్రభుత్వం భరిస్తుందా? కేంద్ర ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం సంపాదించుకోడానికి చర్య తీసుకున్నారా? నడికుడి–బీబీనగర్ రైల్వే లైను మాత్రమే కాకుండా వేరే లైనులను కూడా ప్రతిపాదన చేసినట్లు ఇదివరలో మంత్రిగారు చెప్పారు. వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం ఎంతవరకు ప్రయత్నం చేస్తున్నది?

శ్రీ కె. రోశయ్య:—రైల్వే లైను నిర్మాణం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండేది. అటువంటి ప్రాజెక్టు దేనినైనా చేపట్టేటప్పుడు అందుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇన్సెంటివ్స్‌గా తీసుకునే పద్ధతి మంచిది కాదని ప్లానింగు కమీషను వారు చెప్పడం జరిగింది మరొక సందర్భంలో. మన చిరకాల వాంఛితమైన బీబీనగర్–నడికుడి రైల్వే నిర్మాణం కొరకు ఇంతకుముందే భూములు మనం ఇస్తామని చెప్పడం జరిగింది. ఇప్పుడు చెప్పిన 32 లక్షలే కాకుండా భవిష్యత్తులో రమారమి రు. 82,43 200 ల వరకు గుంటూరు జిల్లాలో 40 కి. మీ వరకు చెల్లించవలసి ఉంటుంది ప్లానింగు కమీషను వారు చెప్పిన మాటలు జోడించి ఈ భారం రాష్ట్ర ప్రభుత్వం మీద పడకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టుకోడానికి అవకాశం ఉంటుందా అని లోతుగా వెళ్ళి పరిశీలించడం జరిగింది. ఏది ఏమైనప్పటికీ మనమే చెల్లిస్తామని చెప్పిన తరువాత కేటగారికల్‌గా కమిట్ ఐన తరువాత చిరకాలంగా మనం కోరుకుంటున్న విషయం కనుక వెనుకకు వెళ్ళకుండా వారిచ్చినా ఇవ్వకపోయినా మనమే చెల్లించడం జరుగుతుంది మిగిలిన రైల్వే లైన్లకు సంబంధించి వారికి ప్రత్యేకంగా తెలియచేస్తాను. వాటి గురించి కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించడం జరుగుతుంది త్వరలో నేను వెళ్ళి రైల్వే మంత్రిగారిని కలుసుకుని వారి ఆమోదం పొందడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను

శ్రీ పి సుందరయ్య —రైతులనుంచి భూమి స్వాధీనం చేసుకున్న తరువాత 1975లో స్వాధీనం చేసుకున్నారు కదా ఇప్పటికే నాలుగు సంవత్సరాలు పైగా ఐనది కదా—వారికి సాగు చేసుకునే అవకాశం నాలుగు సంవత్సరాలుగా లేనప్పుడు 51 లక్షలు మాత్రమే పరిహారం ఇస్తాము, మిగతావి నోటిఫికేషన్లలో ఉన్నాయంటే ఎట్లా? ప్రభుత్వం యంత్రాంగం చేతకానితనం వల్ల వారిని బాధిస్తే ఎట్లా? భూములు స్వాధీనం చేసుకోడంలో ముందే ఉన్నారు కాని నష్టపరిహారం ఇవ్వడానికి ఈ పద్ధతి అనుసరిస్తున్నారు. నోటిఫికేషన్ల తతంగం వెంటనే పూర్తిచేసి మార్చి నెలాఖరులోపల పరిహారం ఇచ్చేట్లు చూస్తారా? వారిని మట్టి పనికి తీసుకుంటున్నారు కొద్దిపాటి పరిహారంతో వారు బ్రతకాలంటే అర్థం లేదు. వారి నుంచి తీసుకున్న భూములకు ప్రత్యామ్నాయంగా భూములు ఇచ్చే ఏర్పాటు చేస్తారా? మూడవది 4 శాతం వడ్డీ ఇస్తాం అంటున్నారు. ఏ బ్యాంకు నుంచి ఐన ఆ రేటుకు తెస్తారా? రైతుల నుంచి భూములు తీసుకుని వారికిచ్చే పరిహారానికి మాత్రం 4 శాతం వడ్డీ ఇస్తామని కాకుండా మార్కెట్టులో ఉండే ప్యారిటీ రేటు ప్రకారం వారికిస్తారా?

శ్రీ కె. రోశయ్య:—లాండ్ ఎక్విజిషను ప్రొసీడింగ్స్ త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతోనే ఒక స్పెషల్ డివిజనును 1978 లో ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ పి. సుందరయ్య:— నా ప్రశ్నకు సమాధానం రావడం లేదు. 1975లో స్వాధీనం చేసుకున్నారా, లేదా?

మిస్టర్ స్పీకర్:—వారు జవాబు చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. రోశయ్య:- రైల్వే లైను నిర్మాణానికి వారి నుంచి కన్సెంట్ లెటర్స్ తీసుకోడం జరిగింది. లాండ్ పొజిషన్‌లోనికి తీసుకున్నప్పటినుంచి వడ్డీతో చెల్లించడం జరుగుతుంది. 4 శాతం వడ్డీ కాదన్నారు. రాష్ట్రం మొత్తానికి సంబంధించిన మంచి ప్రాజెక్టు కోసం, మనం చాలా కాలంగా కోరుతున్న దానికై కొద్దిగా వ్యక్తులకు బాధాకరమైనప్పటికి— ఎవరికో ధారాదత్తం చేసేది కాదు కదా—

శ్రీ పి. సుందరయ్య:—రైతుల పొట్ట కొట్టాలా? ప్రభుత్వమే పెట్టుకోవచ్చు కదా.

శ్రీ పి. సుబ్బయ్య:—ఉన్నతాశయం కోసం అంటే పేద రైతుల మీదనే వేయాలా? వారిని కూడా బాగు చేయాలి కదా.

మిస్టర్ స్పీకర్:—వారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య:—సుబ్బయ్యగారికి ఆశయాలు కన్పిస్తున్నాయి. నేను ఆశయాలు అనలేదు. రాష్ట్రం ప్రజలు చాలా కాలంగా కోరుకుంటున్న మంచి ప్రాజెక్టున్నాను. వివిధ స్థాయిలలో ఉన్న లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ తొందరగా పూర్తి చేసి పరిహారం పే చేయడానికి ఎటువంటి ఇబ్బంది లేదు తీసుకున్న వాటికి 82 లక్షలు సరిపోతుంది మరొక ఐదు లక్షలైనా సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయడానికే ప్రయత్నం చేస్తాను. ఇంతవరకు జి. ఓ. యిస్యూ కాలేదు. జి. ఓ. యిస్యూ చేయించాను, రాఘవరెడ్డిగారితోను, యితర అధికారులతోను మాట్లాడి సాధ్యమైనంత తొందరలో డబ్బు డిస్‌బర్స్ చేయించడానికి ప్రయత్నం చేస్తాను

9-00 a. m. శ్రీ యం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి):—రోశయ్యగారు చాల మార్పు చెందారు. అక్కడకు వెళ్లిన తరువాత సాధ్యమైనంత త్వరలో, వీలైనంత తొందరలో చేయిస్తాను. అంటూ మంత్రులు చెప్పే భాషను వారు కూడ నేర్చుకున్నారు

మిస్టర్ స్పీకర్:- మీరు కూడ అక్కడకు పోతే అదే భాష వస్తుంది.

శ్రీమతి యం. స్వరాజ్యం (తుంగతుర్తి):—14 సంవత్సరాల క్రితం ఒక రోడ్‌కి సంబంధించి కోరుకొన్న గ్రామానికి చెందిన భూమిని తీసుకొన్నారు. ఇంత వరకు డబ్బు యివ్వలేదు.

శ్రీ కె. రోశయ్య:—ఆ ఇన్ఫర్మేషను సభ్యురాలు నాకు అందచేస్తే ఎందుకు కాంపెన్సేషన్ పే చేయలేదో కనుక్కొని చేయించే ఏర్పాటు చేస్తాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి):—స్టేటు ప్రాజక్టులకు గాని, సెంట్రల్ ప్రాజక్టులకు గాని భూములు తీసుకొన్నపుడు అక్కడ భూములు పోగొట్టుకొన్న వారి రిహేబిలిటేషన్ కోసం కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు రూపొందిస్తారా?

శ్రీ కె. గోవిందయ్య:— స్ట్రెయిట్‌గా దానికి నేను సమాధానం చెప్పలేను కాని స్టీలు ప్లాంట్ వస్తునపుడు అక్కడ డిస్‌ప్లేస్ అవుతున్నవారికి గాని, రైల్వే లైను నిర్మాణములో భూములు పోగొట్టుకొన్నవారి విషయంలో గాని రిహాబిలిటేట్ చేయడంలో కొన్ని నారమ్స్ గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారితో చర్చిస్తాను.

## Approval of C. W. & P. C. for Srisailam Right Canal

2—

*5389-Q.—Sri Poola Subbaiah (Markapur) :—Will the Chief Minister be pleased to state:

(a) whether the proposal sent by the State Government regarding the Srisailam Right Canal has been approved by the C. W. & P. C. at Delhi ; and

(b) if not, the reason therefor?

శ్రీ యం. బాగారెడ్డి:—(ఎ) లేదండీ.

(బి) రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై సెంట్రల్ వాటరు కమీషను 1979, జూన్, జులై మాసాలలో కొన్ని వివరణలు కోరింది. రాష్ట్ర ప్రభుత్వం 1979, ఆగష్టు, అక్టోబరు మాసాలలో ఆ వివరాలకు సమాధానాలు పంపింది

శ్రీ పి. సుబ్బయ్య:—వారు కోరిన వివరణ ఏమిటి? మనము పంపిన సమాధానం ఏమిటి?

శ్రీ యం. బాగారెడ్డి:-శ్రీశైలం కుడి కాలువకు సంబంధించి ఇక్కడనుంచి ప్రతిపాదన పంపినపుడు ట్రిబ్యునల్ అవార్డులో దీనికొరకు ప్రొవిజన్ ఏమి లేదు. మీరు నీరు ఎక్కడనుంచి తెస్తారు? ఎట్లా ఈ స్కీమును తీసుకుంటారు. నీరు సేవింగ్ లేదు. దీనికి రిప్లయి యివ్వాలని వారు అడిగారు. దానికి సమాధానం రాష్ట్రప్రభుత్వం మాకు అలాట్ అయిన కోటాలో 11 టి.యం.సి నీరు రీజనరేట్ అవుతుంది. 8 టి యం సి నీరు కె.సి కెనాలు క్రింద బెటర్ మేనేజ్‌మెంట్ వల్ల ఛేంజ్ అఫ్ క్రాప్ వల్ల మొత్తము 11.8,19, టి.యం.సి.నీరు సేవింగ్ వుంటుంది. దీనివల్ల కావలసిన నీరు వుంటుంది కాబట్టి క్లియరెన్స్ యివ్వాలని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమీషన్‌కి చెప్పడము జరిగింది.

శ్రీ పి సుబ్బయ్య:-అందుకనే అప్రూవల్ రాలేదు. కమిటెడ్ వాటరులో ఈ ప్రాజెక్టుకు యింత అలాట్ చేస్తున్నామంటే కమీషన్ అమోదించదా? రీజనరేటెడ్ వాటరులో 11 టి. యం సి. నీరు బెటర్ మేనేజిమెంటు వల్ల 8 టి. యం.సి నీరు సేవింగ్ వుంటుందని చెప్పడం వల్ల కమీషన్ ఆమోదించలేదు దీనిని ప్రభుత్వం గ్రహించినదా? 800 టి.యం.సి కమిటెడ్ వాటరు మనకు వుంది. దానిలో 50 టి యం.సి. నీరు రాయలసీమకు కేటాయిస్తామని మన ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి రాలేక పోతున్నదా? కృష్ణా నీటిని రాయలసీమకు యివ్వకూడదనే ఆలోచనవుందా?

శ్రీ యం. బాగారెడ్డి:—సెంట్రల్ వాటర్ పవర్ కమీషన్ ఒప్పుకోనలేదని సుబ్బయ్యగారికి తెలిస్తే తెలియవచ్చు. కాని ప్రభుత్వానికి అటువంటి ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ పి. సుబ్బయ్య:-ఇంతవరకు దాని చరిత్ర ఏమిటి? ఎన్ని మాసాలుగా పంపుతున్నారు ఎవరు ఆమోదించడం లేదు.

శ్రీ యం. బాగారెడ్డి:-రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యము. దానిలో భేధాభిప్రాయం లేదు వుండదు కూడా. కమిషన్ రెయిజ్ చేసిన అభ్యంతరాలకు సమాధానం రాష్ట్ర ప్రభుత్వం పంపినది. ఇంతవరకు రిజెక్ట్ అయినట్లుగాని మరల అభ్యంతరాలు కాని చెప్పలేదు. ఎట్లా అయినా చేయాలనే నిర్ణయంతో ప్రభుత్వం వున్నపుడు 3 కోట్ల 80 లక్షలు శాంక్షన్ చేసి, అక్కడ కెనాల్ యొక్క హెడ్ వర్క్స్ ఎట్లా స్టార్టు చేయడం జరిగింది? ఇంత ఖర్చు పెట్టి కెనాలు తవ్వకుండా వుండే ప్రశ్న రాదు. అటువంటి అనుమానానికి ఆధారం లేదు. ప్రభుత్వం పర్స్యూ చేస్తుంది. ఈ కెనాలు పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఈ రాష్ట్రము యొక్క ఇంటరెస్ట్‌లో ఇంతకన్న విషయాలు చెప్పడం ఈ స్టేజెస్‌లో మంచిది కాదు.

శ్రీ పి. సుందరయ్య — ఈ మధ్య ఒక మంత్రిగారు రోశయ్యగారో ఇంక ఎవరో కాని టెక్నికల్ శాంక్షన్ వచ్చింది, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రాలేదని చెప్పినట్లుగా గుర్తు. వారు ఏదో అడిగారు, దానికి రిప్లయి చెప్పారు అని మంత్రిగారు అంటున్నారు. ఆ మంత్రిగారికి వీరి డిపార్టుమెంటుకి దాని ప్రత్యేక సమాచారం ఏదైనా వచ్చివుంటే ఆ మంత్రిగారు చెప్పింది సరియైనదేనా?

శ్రీ కె. రోశయ్య — నేను చెప్పలేదు నాకు తెలియదు

శ్రీ పి సుబ్బయ్య:— వెంకటేకంటి సుబ్బయ్యగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:— వారు మన రాష్ట్ర మంత్రి కాదు.

శ్రీ పి. సుందరయ్య:— ఆంధ్రదేశములో పుట్టి, పెరిగి వెళ్లిన మంత్రి.

మిస్టర్ స్పీకర్ : - పార్లమెంటులో ఈ ప్రశ్న అడగడం మంచిది.

శ్రీ పి. సుబ్బయ్య:— టెక్నికల్ శాంక్షన్ వచ్చింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రాని మాట నిజమా?

శ్రీ యం. బాగారెడ్డి:— ఎవరు అన్నారో, ఎక్కడ అన్నారో నాకు తెలియదు. ఆ విషయం నేను ఎట్లా చెప్పగలను?

Establishment of Thermal Power Station at Bhadrachalam

3—

*5219 Q.—Sarvasri G. Mallikharjuna Rao (Gurjala) and K.B. Siddaiah (Puttur) :—Will the Chief Minister be pleased to state

(a) whether it is a fact that the State Government have sent a proposal to the Central Government to establish a Thermal Station at Bhadrachalam:

(b) the estimated cost for the same:

(c) the total production capacity of the same:

(d) whether the Central Government has communicated its approval for the said Thermal Station,

(e) if so, when it will be started; and

(f) the steps (Infrastructure steps) taken in this regard ?

శ్రీ యం. బాగా రెడ్డి:— (ఎ) అవునండి. భద్రాచలం సమీపంలో గల మణుగూరు వద్ద ఒక థర్మల్ స్టేషనును ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి కేంద్ర విద్యుచ్ఛక్తి అధికారవర్గానికి ఒక ప్రతిపాదనను పంపింది.

(బి) రూ 145.86 కోట్లు.

(సి) ఈ థర్మల్ స్టేషను మొత్తం ఉత్పత్తి శక్తి 420 మెగావాట్లు ఇందులో రెండు యూనిట్లు ఉంటాయి. ఒక్కొక్క యూనిటు శక్తి 210 మెగా వాట్లు.

(డి) లేదండీ, ఈ ప్రతిపాదన ఇంకా కేంద్ర విద్యుచ్ఛక్తి అధికార వర్గం, కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

(ఇ) కేంద్ర ప్రభుత్వ ఆమోదం అందిన తరువాతనే ప్రాజెక్టు పని ప్రారంభించబడుతుంది.

(ఎఫ్) ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన భూములను స్వాధీనపరచు కోడానికై మన రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి అనుమతి ఇచ్చింది సవివరమైన దర్యాప్తు పనులను జరపడానికి వీలుగా మండలి స్టోరేజి షెడ్లు నిర్మించడం వంటి ప్రాథమిక పనులను చేపట్టి ది.

శ్రీ జి. మల్లికార్జునరావు: — అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వము నుండి 9.10 a.m.
యీ థర్మల్ స్టేషను కొరకు ప్రతిపాదనను ఎప్పుడు పంపించారు ? ఎంత కాలం అయింది ? ఇప్పటివరకు వచ్చిన సమాధానం ఏమిటి ?

శ్రీ యం బాగా రెడ్డి: — 1976 లో రిపోర్టు పంపించడం జరిగింది. ఇంత వరకు వారు స్క్రూటినీ చేశారు. ఈ మధ్యన దానిపైన కొన్ని అబ్జక్షన్సు రైజ్ చేసి పంపించడం జరిగింది. విజయవాడ థర్మల్ స్టేషను వుందిగదా, దానిని ఎక్స్పాండు చేసుకుంటే సరిపోతుంది, రెండవది ఎందుకు, అనవసర ఖర్చు అన్నారు దానికి సమాధానం పంపించడం జరిగింది. ఈ మధ్యనే డి.ఓ. లెటరు ముఖ్యమంత్రి గారు కన్సరన్డ్ మినిష్టరుగారికి వ్రాయడానికి డ్రాఫ్టు పుటప్ అయింది. రేపో ఎల్లుండో లెటరు పోతుంది.

శ్రీ కె. బి. సిద్దయ్య:—విద్యుచ్ఛక్తి కొరతవల్ల రైతాంగం బాధ పడుతున్నది. కనుక థర్మల్ ఉత్పాదక కేంద్రాలు అధికంగా అవసరం, ముఖ్యంగా భద్రాచలంవద్ద త్వరలో ప్రారంభించడానికి ఏమి చర్యలు తీసు కుంటున్నారు ?

శ్రీ యం. బాగా రెడ్డి:—సిద్దయ్యగారు చెప్పినట్లే ప్రభుత్వం తొందరగా చర్య తీసుకోవాలని అనుకుంటున్నది ఇంతకుముందు ఎస్టిమేట్సు పంపినప్పుడు రికాస్ట్ చేయమంటే చేసి పంపిస్తే సుమారు 190 కోట్లు ఎస్టిమేట్సు అయింది దానితరువాత రెండవ అబ్జక్షను విజయవాడలో వున్నదానినే ఎక్స్పాండు చేసు కుంటే సరిపోతుంది యింకొకటి ఎందుకు అన్నారు. కాని దీనివల్ల మనకు లాభాలు వున్నాయి. విజయవాడకు కోల్ తీసుకుపోవలసి వస్తుంది. భద్రా చలంలో అయితే మైన్స్ హెడ్ పైన థర్మల్ స్టేషను వుంటుంది, విజయవాడకు పంపించాలంటే టన్నుకు 85 రూపాయలు ట్రాన్స్పోర్టు చార్జీలు అవుతుంది.

ఇక్కడనే జనరేట్ చేస్తే చార్జెస్ తక్కువగా వుంటాయి. ఇక్కడనే పెట్టాలని నిశ్చయంగా వుంది. ముఖ్యమంత్రిగారు కనసరన్డు మినిస్టరుగారికి డి.ఓ. లెటరు వ్రాస్తున్నారు.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):—మనం అడిగినతరువాత ఇతర స్టేటులకు క్లియరెన్సు ఇవ్వడం జరిగింది. కోల్ దూరం తీసుకుపోవాలంటే ఎక్కువ ఖర్చు అవుతుందని ఇతర స్టేట్సుకు క్లియరెన్సు యిస్తున్నారు. మనకు యివ్వక పోవడం అన్యాయం. విజయవాడ, దీనిని రెండింటిని క్లబ్ చేయడం సెంట్రల్ గవర్నమెంటుకు మంచిది కాదు. రెండింటికి సంబంధం పెట్టకూడదని, ఆ విషయం రాకుండా చూడాలని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:—ఈ ప్రభుత్వం. విజయవాడకు సంబంధం పెట్టలేదు కేంద్ర ప్రభుత్వం వ్రాస్తే మేము చెప్పాము. విజయవాడ ఎక్స్పాన్షన్ ప్రపోజల్సు పంపించాము అది యిది వేరే అని. కొత్తగూడెం, రామగుండంలనుండి పర్లి వైద్యనాథ్, రాయచూర్ లకు కోల్ పోతున్నది మైన్స్ వద్ద పెడితే ట్రాన్స్పోర్టు చార్జెస్ తక్కువ అవుతాయి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—పిట్ హెడ్స్ పై థర్మల్ స్టేషన్సు కట్టడం అవసరమని కేంద్ర ప్రణాళిక సంఘంవారు చెప్పి వున్నారు. 6వ పంచవర్ష ప్రణాళికలో చేర్చారా? ఎంత మొత్తం ప్రతిపాదించారు ?

శ్రీ యం. బాగారెడ్డి :—6 కోట్ల ప్రొవిజన్ వుంది ఎలక్ట్రిసిటి బోర్డు డిబెంచర్సు ఫండ్సు రైజ్ చేసుకునే అవకాశంవుంది. ఆ క్లియరెన్సు వస్తే ప్లానులో యింక్లూడ్ చేయడానికి అవకాశం వుంటుంది. దాని కొరకు కూడ రాజేశ్వర రావుగారు చెప్పినట్లు ప్రయత్నం చేస్తాము.

శ్రీ సిహెచ్. కాశయ్య (కొత్తగూడెం):—కూడడానికి యిన్స్టాల్డ్ కెపాసిటీ 1600మె. వా. అయినా యాక్చువల్ జనరేషను 600 లోపే వస్తున్నది. ఢిల్లీ వారు చూస్తే వీరికి యింకా పవరు స్టేషన్సు ఎందుకు అనే అభిప్రాయములో వున్నారు. ఆ అభిప్రాయాన్ని దూరము చేయవలసిన అవసరముంది రెమ్యూనరేటివ్ అని ట్రైబల్ ఏరియాస్ ఓపెన్ చేయడానికి వుపయోగపడుతుందని యింప్రెస్ చేస్తే యీ ప్రాజెక్టు సాంక్షన్ చేయడానికి అవకాశం వుంది. రాష్ట్ర ప్రభుత్వం కొంత పెట్టుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోడానికి ఒప్పుకుంటే కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుంది. ఆ దృష్టితో ప్రతిపాదనను తీసుకొని ప్రత్యేక శ్రద్ధతో కేంద్ర ఆమోదం సంపాదిస్తారా ?

శ్రీ యం. బాగారెడ్డి :— కాశయ్యగారు చెప్పిన పాయింట్సు కూడ కన్సిడరు చేస్తాం.

## Raising of Casuarina Plantation in the Coastal Area to serve as Cyclone Breakers

4—

*5207 Q.—Sri B. Rama Subba Reddy (Kanigiri) : — Will the Minister for Home and Forests be pleased to state :

(a) whether it is a fact that casuarina would be raised along 170 k,m. of coastal line this year i.e. 1979 to serve as cyclone breakers and

(b) if so, the amount alloted for the purpose?

The Minister for Home (Sri M.M. Hashim):—(a) Shelter belt of casuarina is being raised over a length of 128 k,m. of the coastal line during the 1979 season to serve as protection against cyclones.

(b) An amount of Rs.32.35 lakhs has been sanctioned to raise approximately 16,000 R.K.M. of shelter belt.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు తెలుగులో చెబితే బాగుంటుంది.

మిస్టరు స్పీకరు:— రామసుబ్బా రెడ్డిగారికి ఇంగ్లీషు బాగా తెలుసు.

శ్రీ పి. సుబ్బయ్య:—అందుకనే ట్రాన్స్లేటర్సు కావాలని పదే పదే అడుగుతున్నాము. దయచేసి అంగీకరించండి.

Mr. Speaker:—That is a separate question.

Sri P. Subbaiah:—The intention of this question is how best we can protect the coastal line from cyclone effect. Year after year, the coastal line is being affected and property damaged. We want to have a phased programme and also casuarina growth along the coastal line. Would the Minister spend more money? Would the Minister come with a phased programme?

Sri M.M. Hashim:—The suggestion of the Hon ble Member is very good. The point is that of availability of money.

Sri P. Subbaiah:—Question should not be good. Answer should be good.

Sri M.M. Hashim:— Certainly we will do it.

Sri Ch. Rajeshwar Rao:— Along with the growing of Casuarina, are you contemplating to construct structures for the protection of population of that area?

Mr. Speaker:— That is a separate question.

Sri Ch. Rajeshwar Rao:—He is the Minister concerneda, connected with cyclone.

Mr. Speaker :— He is not a Cyclone Minister. He is only Minister for Forests.

Sri S. Jaipal Reddy (Kalwakurthi)—;The Minister is not a victim of cyclone, but a beneficiary of cyclone.

శ్రీ కె. గోవిందరావు:— వారు స్కీము చెబుతున్నారు. ఏ డిస్ట్రిక్ట్సును కవర్ చేస్తున్నారు? ఎస్టిమేట్ ఎంత?

Sri M.M. Hashim:— All the coastal line.

Sri. K. Govinda Rao:— What is the total estimate?

Sri M.M. Hashim:—The total coastal belt is 978 kms. out of which the area covered by vegetation is nearly 417 kms. Now the work which has been taken up is of 128 kms.

## Decision for 'on-giving Govt. Lands to the Landless Poor Who Participated in Land Occupation Movement

5—

*4719Q.— Sarvasri Ch. Rajeshwara Rao and Poola Subbaiah:— Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government have decided not to give Government lands to the landless poor who participated in the Land Occoupation Movement launched by the two Communist Parties in the State recently?

(b) whether it is a fact that the Minister for Revenue has announced the same at a meeting held on 5th May at Pothareddy Palem in Nellore District; and

(c) whether it is also a fact that the instructions have been issued to the revenue officials concerned to remove the names of the participants in the land Occupation Movement from the Distribution list of Government land?

రెవెన్యూశాఖామాత్యులు (శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి) :—(ఎ) లేదండి.

(బి) లేదండి.

(సి) లేదండి.

శ్రీ పి. సుబ్బయ్య :— మంత్రిగారు సమాధానం చెబుతూ లేదని అన్నారు. ఆ విధంగా జరిగింది కనుకనే ఈ ప్రశ్న వేయడం జరిగింది. ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలూకా రాచర్లలో ఒక సొసైటీని ఏర్పాటు చేసారు. అందులో 100 మంది సభ్యులను చేర్చారు అందులో జైలుకు పోయి వచ్చిన వారిని సభ్యులుగా చేర్చుకోలేదు. వారు ఉద్యమంలో పాల్గొన్నారు కనుక వారిని సభ్యులుగా చేర్చుకొనడానికి వీలులేదని ఆ సొసైటీలో చేర్చుకోలేదు. ఇప్పుడు మంత్రిగారు అటువంటివి లేదని అంటున్నారు అక్కడ ఆ విధంగా జరిగింది దీనికి మంత్రిగారు ఏమి సమాధానం చెబుతారు ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:—శ్రీ సుబ్బయ్యగారు చెప్పింది నాకు తెలియదు. వారు వ్రాసి నాకు పంపిస్తే విచారిస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య —ఉద్యమంలో పాల్గొన్నవారు పేదవారైనా సరే వారికి ఇవ్వడానికి వీలులేదని ప్రభుత్వం యొక్క ఇన్‌స్ట్రక్షన్సు ఉన్నాయని అక్కడి ఆర్.డి.ఓ. గారు చెప్పారు.

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:—అటువంటి ఆర్డర్సు వచ్చాయని ఆర్.డి.ఓ చెబితే ఆ ఆర్డర్సును చూపించమని అడగండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అటువంటి ఆర్డర్సు లేవని మంత్రిగారు చెప్పారు, సంతోషం. గిద్దలూరు ప్రాంతంలో కాని, ఇతర ప్రాంతాలలో కాని ఆ విధంగా జరిగితే తక్షణం చర్య తీసుకోనండి. వారు పోరాటంలో పాల్గొన్నారా లేదా అని చూడకుండా భూమిలేనివారికి పట్టాలు ఇచ్చేట్లు ప్రభుత్వం నిష్పక్షపాత వైఖరి అవలంభిస్తుందా ?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి:— ప్రభుత్వం నిష్పక్షపాత వైఖరి అవలంభిస్తుంది.

Setting Up of Permanent Fund to Pay Compensation to those Who Lost Crops Etc. in Cyclones Etc.

6—

*4911 Q.— Sri K. B. Siddaiah :—Will the Minister for Revenue be pleased to state

(a) whether there is any proposal before the Government to set up a permanent fund to pay compensation to those who lost crops, houses, cattle etc on account of Cyclones and other calamities;

(b) if so, the extent of amount; and

(c) the date from which the said proposal will be implemented

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి) —(ఎ) లేదండి. అయితే 7వ ఆర్థిక కమీషను సిఫారసుల ననుసరించి, ప్రకృతి విపత్తులకు లోనైన వారికి సహాయపడుటకుగాను రాష్ట్ర ప్రభుత్వం మార్జిను పైకముగా రూ. 8.53 కోట్ల ముత్తాన్ని ప్రత్యేకించవలసి ఉన్నది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. బి. సిద్దయ్య :—తుఫాను మరియు యితర విపత్తులు సంభవించి 9-20 a. m నప్పుడు తాత్కాలికంగా సహాయం చేయడం జరుగుతున్నది. ఆ విధంగా తాత్కాలిక సహాయం కాకుండా హరిజనులు, బలహీన వర్గాలవారు పంటలు, ఇండ్లు, పశువులు మొదలగు వాటిని నష్టపోయినప్పుడు వారికి నష్టపరిహారం చెల్లించ డానికి ఒక శాశ్వత నిధిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కాబట్టి బడుగు వర్గాలవారు నష్టపడినప్పుడు వారికి నష్టపరిహారం ఇవ్వడానికి ఒక శాశ్వత నిధిని ఏర్పాటు చేయ డానికి ప్రభుత్వం యోచిస్తుందా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :—ఇటువంటి విపత్తులు సంభవించినప్పుడు వారికి నష్టపరిహారం చెల్లించడమనేది ప్రపంచంలో ఎక్కడా లేదు. అదేవిధంగా మన దేశంలో కూడా లేదు. వారు కోలుకునేందుకు ప్రభుత్వం ఆదుకొని సహాయం చేస్తుంది. ఈమధ్య సంభవించిన తుఫానుకు సహాయం ఎక్కువగా జరిగింది. దీనికి శాశ్వతంగా ఒక నిధిని పెట్టి నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వం ఆలోచించ డానికి ఆస్కారం లేదు.

శ్రీ పి. సుబ్బయ్య :—దీనిని గురించి ఇదివరలో చాలా చర్చలు జరిగాయి. తుఫానులు వచ్చినప్పుడు వారిని ఏవిధంగా ఆదుకోవాలో ఇనస్ట్రక్షన్సు, జి.ఓ.లు ఇవ్వడం జరుగుతున్నది. కాని ఆ విధంగా అసలు కావడం లేదు. తుఫాను వచ్చినప్పుడు ఇళ్లు పడిపోయినవారికి ఇంత, పశువులు పోయినవారికి ఇంత అని ఆర్బిటరీగా ఇస్తున్నారు. ఆ విధంగా కాకుండా తుఫాను వచ్చినప్పుడు ఫలానా విధంగా చేయాలని నిర్దిష్టమైన రూల్సు తయారు చేస్తారా? ఫామిన్ వచ్చినప్పుడు ఈ విధంగా చేయాలని నిర్దిష్టమైన రూల్సు తయారు చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—డిజాస్టర్ మాన్యువల్ అని ఇప్పుడు తయారు చేస్తున్నాము. చట్టం కూడా ఒకటి తీసుకొని వస్తున్నాము.

శ్రీ సి.హెచ్. కాశయ్య :— మంత్రిగారు మాట్లాడుతూ ఈ మధ్య వచ్చిన తుఫాను సందర్భంలో చాలా సహాయం చేశామని అన్నారు. అప్పుడు 200 కోట్లు

రూపాయలు కావాలని మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. కాని 200 కోట్లు కాని 10 కోట్లు కాని రాలేదు. రైతులకు సహాయం ఏమీ జరుగలేదు. కాబట్టి ఇప్పుడైనా మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంనుంచి తాము కోరిన డబ్బు తీసుకొనివచ్చి ఆ రైతులకు సహాయం చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి — మేము ఋణ రూపంగా ఇవ్వడానికి అడిగాము. వారు చాలావరకు అంగీకరించారు. రైతులకు చాలావరకు సహాయం చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :— ఈ ప్రశ్నలో తుఫానులు మరియు యితర విపత్తుల మూలంగా పంటలు, ఇండ్లు, పశువులు మొదలగువాటిని నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించుటకు ఒక శాశ్వత నిధిని నెలకొల్పుటకు ప్రభుత్వానికి ఏమైనా ప్రతిపాదన కలదా అని అడిగితే పశువులు పోతే నష్టపరిహారం ఇచ్చే పద్ధతి లేదని అన్నారు. గతసారి తుఫాను వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారు సమావేశం ఏర్పాటు చేసినప్పుడు పత్రికలలో స్పష్టంగా వచ్చింది. ఇళ్లు కోల్పోయినవారికే కాకుండా పశువులను కోల్పోయినవారికి కూడా నష్టపరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పి పత్రికలలో వచ్చింది. అవి కావాలని అంటే నేను రేపు వాటిని తీసుకొని వచ్చి సభలో చూపిస్తాను. ఉదయగిరి తాలూకాలో రెండు వేల పశువులు చనిపోతే ప్రభుత్వం వారికి ఋణ సౌకర్యం అయినా కల్పించ లేదు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను. దీనిపైన ప్రభుత్వం చర్య తీసుకుంటుందా?

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి :— ఋణాలు ఇచ్చాము. ఉదయగిరిలో చాలా వరకు ఇచ్చాము ఋణాలు ఎంతవరకు ఇచ్చామో ఆ వివరాలు కావాలంటే ఇస్తాను.

## Formation of Separate Tribal District in the State

7—

*4345-Q — Sarvasri D. Narsaiah (Asifabad), B. Sammaiah (Parkal) and Smt. D. Sarojinidevi (Gopalapuram) :—Will the Minister for Revenue be pleased to State :

(a) whether the Government are considering any proposals for forming a Separate Tribal district in the State;

(b) if so, the stage at which the matter stands;

(c) whether it is a fact that there are 1.69 lakhs of tribals and 2.27 lakhs of scheduled castes in Adilabad district according to the census of 1971 ; and

(d) if so, whether the Government would consider to declare Adilabad as tribal district?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి) :—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) అవునండి.

(డి) లేదండి.

శ్రీ డి. నరసయ్య:—గిరిజనులు ప్రతి జిల్లాలోను ఉన్నారు. వారి గురించి

ప్రభుత్వం ఎన్ని ఆర్థిక కార్యక్రమాలు చేబట్టినా సక్రమంగా జరగడం లేదు. కాబట్టి వారికి ప్రత్యేక జిల్లా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. కాబట్టి దానిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి :— కొన్ని ఏజన్సీ ప్రాంతాలను కలిపి ట్రయిబల్ డిస్ట్రిక్టుగా ఫారం చేస్తే బాగుంటుందని ఒక కలెక్టరునుంచి సలహా వచ్చింది. ఇది ప్రభుత్వం పరిశీలిస్తున్నది. చిన్న జిల్లాలను చేయాలని ముఖ్యమంత్రిగారికి ఉంది. ఆ సమయంలో ఇది కూడా ఆలోచిస్తాము.

శ్రీ సిహెచ్. కాశయ్య :— చిన్న జిల్లాలతోబాటు రాష్ట్రాన్ని కూడా మూడు చిన్న రాష్ట్రాలుగా చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

(జవాబు లేదు)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— పెద్ద రాష్ట్రం ఉండాలి. జిల్లాలు పెద్దగా ఉన్నాయి కనుక చిన్న జిల్లాలు చేయాలని, వాటిని శాసనసభ కమిటీద్వారా చేస్తామని ముఖ్య మంత్రిగారు అన్నట్లు పత్రికలలో చూసాము. అది ఎంతవరకు వాస్తవం?

డాక్టరు ఎమ్. చెన్నారెడ్డి :— శాసన సభ కమిటీద్వారా అని నేను అనలేదు. ఒక టెక్నికల్ పర్సన్సు కమిటీకి వదలిపెడదామని శాసనసభ ఏకగ్రీవంగా చేస్తే ప్రభుత్వం ఏమైనా చేయాలి. కాని చిన్న జిల్లాలు ఏర్పాటు చేయడంతోబాటు వివాదాలు పెంచకూడదని నేను అనుకొంటున్నాను.

## Issue of Homestead Certificates to the Homeless Girijans of Thotapalli Village, Bhadrachalam Division.

8—

*5211-Q— Sri Ch. Vittal Reddy (Narasapur) : — Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that home-less Girijans of Thotapalli village of Bhadrachalam division agency area in Khammam District, had constructed huts and had been living in them and that they had not been issued homestead certificates;

(b) whether it is also a fact that on 3-7-79 when the local landlord was removing the huts with the help of the police and without the permission of the Tahasildar, Girijan leader by name Sri Vepula Veeraiah prevented their attempts from removing the huts :

(c) whether it is also a fact that the Police opened fire as a result of which the said Girijan leader died instantaneously and many other Girijans received injuries;

(d) if so, the action taken thereon;

(e) whether steps will be taken to conduct judicial enquiry into the matter; and

(f) whether immediate action will be taken against the Police Officers who opened fire?

ముఖ్యమంత్రి(డాక్టర్ ఎం చెన్నారెడ్డి):-(ఎ) లేదండీ. ఖమ్మం జిల్లా భద్రాచలం తాలూకా, తోటపల్లి గ్రామంలో నివసిస్తున్న శ్రీ సత్యనారాయణ శాస్త్రి భార్య శ్రీమతి వి. కృష్ణవేణమ్మకు 29వ నెంబరు సర్వే పట్టా భూమివున్నది. అయితే అదే వూరిలోవుంటున్న తొమ్మిది మంది ఆదివాసేతరలు ఆ పట్టా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి 1979 ఫిబ్రవరిలో గుడిసెలు వేసుకున్నారు. సదరు కృష్ణవేణమ్మ ఫిర్యాదు చేయగా 27-6-79 తేదీన భద్రాచలం పోలీసు స్టేషను సబ్ ఇన్‌స్పెక్టరు భారత శిక్షాస్మృతి, 447, 427 సెక్షన్ల క్రింద 80/79వ నేరంగా ఆ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆక్రమణదారులకు రెవిన్యూ అధికారులు ఇండ్లఅనుమతి సర్టిఫికేటు ఇవ్వలేదు.

(బి) సదరు శ్రీమతి కృష్ణవేణమ్మ, 8-7-79 తేదీన నియమించి తనపట్టాలో వేసిన గుడిసెలకు చేలను తీసివేస్తుండగా, అయ్యవారిపల్లెకు చెందిన వేల్పుల వీరయ్య అనే ఆదివాసీ, ఆయన సహచరులు కొందరు కలిసి అడ్డు తగిలారు. పోలీసుల సహాయంతో ఆ గుడిసెలను తీసివేశారని చెబుతున్న విషయం నిజంకాదు.

(సి) అవునండీ. పోలీసువారు ఆత్మరక్షణకోసం కాల్పులు జరిపారు. ఫలితంగా శ్రీ వేల్పుల వీరయ్య చనిపోయాడు. అయ్యవారి పల్లెకు చెందిన కోయ కులస్థుడు బుచ్చయ్య కుమారుడు అయిన సోడా పంతులు గాయపడడం జరిగింది.

(డి) భద్రాచలం పోలీసుస్టేషనులో భారత శిక్షాస్మృతి 149వ సెక్షనుతో పాటు 147, 148, 307, 397, 341, 332, 333, సెక్షన్ల క్రింద 82/79వ నేరంగా కేసు నమోదు అయింది. ఆ కేసు దర్యాప్తులో ఉంది. ఈ కేసులో 63 మంది నిందితులకు సంబంధం ఉంది. వీరిలో 38 మందిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతా 25 మంది కోర్టులో తమంత తాముగా హాజరయ్యారు.

(ఇ) ఈ సంఘటన గురించి మేజిస్ట్రేటు విచారణ జరిపించాలని ఖమ్మం జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఆ విచారణ ఇప్పుడు జరుగుతూ ఉంది.

(ఎఫ్) మేజిస్ట్రేటు విచారణ నివేదిక ఇంకా అందవలసి ఉంది.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:— ఈ గుడిశలు ఎప్పుడు వేశారు. ఎన్ని సంవత్సరాల తరువాత వాటిని తీసివేయడానికి పూనుకున్నారు. వీటికి హోమ్ స్టెడ్స్ సర్టిఫికేట్ ఇవ్వవచ్చు కదా? ఏమైనా ఆలోచన చేస్తారా?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి:— అవి ఫిబ్రవరి 79లో వేశారు. జూన్‌లో ఇది జరిగింది. హోంస్టెడ్ సర్టిఫికెట్స్ ఇచ్చే సందర్భం లేదు.

Sri S. Jaipal Reddy :—Sir, I have a supplementary.

Mr. Speaker :—No, the case is going on in the criminal court.

Sri S. Jaipal Reddy:—The Narayanapur case also is going on

there. How the Prime Minister has gone there? How are we concerned with that?

Mr. Speaker :—I am not allowing any question in this matter. I have allowed the question only to give bare facts.

Sri S. Jaipal Reddy :—You allow me to put the question Sir.

Mr. Speaker :—Let us not go deep into the matter.

Sri S. Jaipal Reddy :—First, hear my question Sir.

Mr. Speaker :—Now, there are two magesterial cases going on. It is not as if an enquiry is going on.

Sri S. Jaipal Reddy:—Why are you anticipating my question Sir?

Mr. Speaker :—Because it is subjudice. I am going to the next question.

Sri S. Jaipal Reddy :—How?

Mr. Speaker:—I am not going to yield on that.

Sri S. Jaipal Reddy:—What is the ground on which you do not yield?

Mr. Speaker:—I do not want to give you any grounds.

Sri S. Jaipal Reddy:—You have no ground. What is the ground on which you are denying the supplementary question?

Mr. Speaker:—There is no purpose on this. I request Mr. Jaipal Reddy to resume his seat.

Sri S Jaipal Reddy:—There must be some rationale in your ruling. The point is this.

Mr. Speaker:—I have gone to the next question.

Sri S. Jaipal Reddy:—You have not heard my question. You are anticipating the questions. I have not put the supplementary question.

Mr. Speaker:—That is a different matter.

(Many Members from the Treasury Benches interrupted)

Sri S. Jaipal Reddy:—You have not heard my question. You have anticipated my question. You do not see as to what the question is? Sir, if you proceed with this kind of practice, it is very difficult for us to co-operate.

Mr. Speaker:—All right.

Sri S. Jaipal Reddy:—If. you say all right, we say we care less. You must first allow me to put question. You have no right to anticipate question. You cannot sit in judgment on questions before I put them.

Mr. Speaker:—It is not like that. The matter is sub judice. I do not want any futher question in this matter.

Sri S. Jaipal Reddy:—You first answer my question Sir. I will ask the Minister later on. I am putting the question to the Speaker. You have no business to anticipate the question. You

must hear my question. How do you know what question I am going to put? The point is.... ..

Sri Ch. Kasayya.—(Interruption)

Mr. Speaker:—Kasayya garu, there are two criminal cases going on, and I do not want any further question on that matter.

Sri S. Jaipal Reddy:—The Government ordered magisterial enquiry. I would like to know......

Mr. Speaker:—It is not government magisterial enquiry but it is a criminal case and two cases are pending.

Sri M. Venkaiah Naidu :—I would like to bring to your notice one thing. My request is when the leader of the party is making a submission, the chair is not allowing him to make it.

Mr. Speaker :— I am going to the next question.

Sri S. Jaipal Reddy :— No Sir, this question must be postponed.

Mr.Speaker :—You must be amenable to me. I request the Hon'ble Chief Minister ....

Sri S.Jaipal Reddy : —I am afraid the chair has become an incarnation of irrationality.

Mr.Speaker :—We will sit in the Chambers and discuss and chalk out guid lines.

Sri S. Jaipal Reddy :—The Chair also must respect the Member before I respect the Chair. Let the question be postponed.

Mr,Speaker : —I am not going to yield on that point.

Sri S.Jaipal Reddy : —What is the point on which you are not yielding?

Mr. Speaker : —I am not going to reopen it. Do not cross your bounds.

Sri S. Jaipal Reddy : —We have the fundamental right.

Sri M.Venkaiah Naidu :—Would you like the oppostion party to function or not?

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, ఈ ప్రశ్న నిరుపేదలు గిరిజనులు గుడిసెలు వేసుకుంటే, స్త్రీలను, పురుషులను ఇళ్లలో నుంచి బయటికి లాగి ఫైరింగ్ చేస్తే ఒక వ్యక్తి చనిపోయిన ఉదంతం గురించింది. ఇది తప్పక ఖండించవలసిన విషయం. ఒక గిరిజనుడు చనిపోయాడు. సబ్ జూడిస్ అంటే ఎలా? దీనికి సంబంధించిన సమగ్రమైన సమాచారం మంత్రి ఎప్పుడు ఇస్తారు?, మంత్రినిసమగ్రమైన సమాచారం ఇవ్వమని మీరు ఆదేశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రశ్న వచ్చినప్పుడు ఇందులో కేసెస్ జరుగుతున్నాయని మనకు తెలియదు ఇందులో రెండు క్రిమినల్ కేసులు జరుగుతున్నాయి. ఆ సమాచారం మనకు ముందు రాదు. ఇప్పుడు ఫేక్ట్స్ చెప్పారు కనుక leetus

not go deep into the matter.

(Interruption)

Mr. Speaker :--Two criminal cases are going on in Nos.81/79 and 82/79. కాబట్టి ఎంత తక్కువగా మనం వాటి లోతుపాతుల్లోకి పోతే అంత మంచిది. Let us not go deep into the matter. Otherwise it will prejudice the cases.

శ్రీ హెచ్. రాజేశ్వరరావు:— చార్జెస్ ఏమిటి, విచారణ ఏమి జరుగు 9-40 a.m. తున్నది అని మేము అడగడం లేదు.

మిస్టర్ స్పీకర్:— డీప్‌గా పోతే మంచిది కాదు.

డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి:— ఒక క్లారిఫికేషన్. రాజేశ్వర్ రావు పేద ఆదివాసులు ఉండగా తీసివేసారు అన్నారు. నేను జవాబు చదువుతున్నప్పుడు అందులో అదివాసేతరులు నాన్ ట్రియిబల్స్ కూడా అక్రమంగా ప్రవేశించి గుడిసెలు వేసుకున్నారు అని చెప్పాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— చాలాకాలంగా వేసుకున్నారు నాన్ ట్రియిబల్స్, నాన్ ట్రయిబల్స్‌తో బాటు హరిజనులు, గిరిజనులు భూమిలేని ఇతర కులాల వారు అక్కడ నివశిస్తున్నారు. చనిపోయినవాడు అక్కడివాడు కాడు. అక్కడ జరుగుతున్న దానిని చూడడానికి వచ్చాడు, భూస్వాములు, ప్రక్క గ్రామస్తులువచ్చి అక్కడ నిలబడి ఆగుడిసెలను పీకించివేయడానికి పూనుకున్నారు.

Mr. Speaker:—Don't you think these comments will prejudice?

Sri Ch. Rajeswara Rao:—No, not at all. This is the public feeling and it is a responsible one. మీ అధ్వర్యంలో సమావేశం జరుగు తుంటే గిరిజనులకు, పేదవాళ్లకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడ వద్దంటే ఎట్లా? ఇద్దరు అన్నదమ్ముల తగాద గురించి ప్రస్తావిస్తే మీరు ఆక్షేపణ చేస్తే అర్థం ఉంది. గుడిసెలు వేసుకుంటే భూస్వాములు వచ్చి పోలీసులను తీసుకువచ్చి, గుడిసెలు పీకించివేయిస్తే, ఆ విషయం ఇక్కడ శాసన సభలో కాకుండా మరిం కెక్కడ చెపుతాము?

Sri M.Venkaiah Naidu:—What is the matter that is pending in the Court, we would like to know. Is it about firing?

Mr. Speaker:—I will discuss with the leaders about the formalities and the grounds about this matter. అందుకనే ఈ ప్రశ్నలో డీప్‌గా పోవద్దని చెపుతున్నాను.

శ్రీ పి. సుందరయ్య :— అధ్యక్షా, మీకు అధ్యక్షులుగా క్వశ్చన్ అవర్ అయిపోయింది అని చెప్పడానికి మీకు హక్కు ఉంది. కాని మేను దానిని అంగీక రిస్తామా లేదా అనేది వేరే విషయం, కాని మీరు ఒక రూలింగ్ ఇస్తున్నారు. అది ఏమంటే కోర్టులో రెండు కేసులు ఉన్నాయి కాబట్టి దానిని గురించి ఎలాంటి సప్లిమెంటరీస్ అడగకూడదు అన్నారు. అది సబ్‌జూడిస్ అవుతుంది, నిందితులకు గాని కోర్టుకు గాని నిష్పక్షపాతంగా వ్యవహరించడానికి సప్లిమెంటరీస్ అడ్డువస్తాయి అన్నారు. ఆరకంగా అయితే అనేక కేసులు అనేక సందర్భాలలో వస్తున్నాయి, వచ్చినప్పుడు కంటెమ్టు ఆఫ్ కోర్టు అవుతుందని చర్చించకూడదనే

పార్లమెంటుకి సాంప్రదాయం ఉంది. ఆ కేసుల మీద ఆ నిందితునికి అన్యాయం జరుగుతుంది అనో లేక ఇక్కడ చర్చ జరిగితే అక్కడ న్యాయాధిపతి మీద ప్రభావం ఉండి నిష్పక్షపాతంగా వ్యవహరించలేరు అన్న విషయం ఉంది. ఎటువంటి ప్రసంగం గాని, ఎటువంటి రిమార్కులు గాని శాసనసభలో జరిగిన దాని మీద కోర్టులో బయటికి లాగే హక్కు లేదు. ఆక్షేపణీయమైన రిమార్కులు ఉంటే వాటిని రూల్ అవుట్ చేయవచ్చు. అందులో ఒకసారి అధ్యక్షులు పొరపాటు కావచ్చు. కొన్ని సాంప్రదాయాలను బట్టి అసలు ఏమి చర్చించనీయకుండా ఒక ఉపప్రశ్న వేస్తేనే అది కోర్టులో ఉంది సబ్ జూడిస్ అని రూలింగ్ ఇవ్వడం ఇంత వరకు నాకు ఉన్న అనుభవాన్నిబట్టి, పార్లమెంటులో గాని, ఇక్కడ గాని ఇవ్వలేదు. బయట జడ్జీలను తిట్టవచ్చు. అందుకు మమ్మల్ని ఎంత కాలం జైలులో పెట్టినా పెట్టవచ్చు మీయొక్క బలాబలాలనుబట్టి, కాని శాసనసభలో...

శ్రీ బి. జ్ఞానప్రకాశం (దర్శి) :— వారు ప్రశ్నను డిబేట్ క్రింద మారుస్తున్నారు.

శ్రీ పి. సుందరయ్య :— వారు స్పీకర్ ఎప్పుడు అయ్యారో నాకు తెలియదు.

Mr. Speaker:—I am not going to that question. He wants to make some suggestion. ఆ ప్రశ్నకు సంబంధించిన కాదు. సుందరయ్యగారు ఏ కొన్ని సూచనలుచేస్తున్నారు.

Sri S.Jaipal Reddy:—Because you are not allowing any questions to be put, it is a non-question hour.

శ్రీ పి సుందరయ్య:— అందువలన మీరు ఆ రూలింగ్ ఇవ్వదలచుకుంటే లీడరును, ప్రతిపక్షనాయకులను పిలిచి, సబ్ డిజూస్ అంటే ఏమిటి చేర్చించండి గాని అలా కాకుండా కోర్టులో కేసులు ఉన్నాయి కాబట్టి దానిని ఇక్కడ చర్చించడానికి వీలులేదు అనడం సబబుగా లేదు.

మిస్టర్ స్పీకర్ :— అలాగే లీడర్సును పిలిచి కొన్ని సారమ్సు మాట్లాడుకుందాము.

శ్రీ ఎమ్. ఓంకార్ (నరసంపేట) :—అయితే దీనిని పోస్టుపోన్ చేయండి.

Mr. Speaker:—This question does not arise. Question hour is over.

శ్రీ హెచ్. రాజేశ్వరరావు :— కోర్టులో ఉన్నటువంటి వ్యవహారాన్ని న్యాయస్థానం యొక్క గౌరవాన్ని, బాధ్యతలను ఏ మాత్రం ఉల్లంఘించకుండా మాట్లాడుతాము. మాకు ఆ జ్ఞానం ఉంది. నిందితులు ఎవరెవరి మీద ఏ ఏ సెక్షన్ల క్రింద కేసులు పెట్టారు, వాటి మీద ప్రభుత్వ వైఖరి ఏమిటి, నిందితులు ఎవరు తెలుపమనండి. కోర్టులో రెండు కేసులు ఉన్నాయి......

మిస్టర్ స్పీకర్:—మీరు రికార్డ్సు సరిగ్గా చూడండి. ఇవన్నీ కూడా అందులో ఉన్నాయి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—ప్రభుత్వం కూడా ఈ విషయంలో న్యాయం చేయాలంటే సబ్ జూడిస్ అని కాకుండా ఈ కేసులో నిందితులు వీరు, ఈ చార్జెస్ మీద ఆరోపణ జరిగింది అని....

మిస్టర్ స్పీకర్:— మనం ఛాంబర్ లో కూర్చుని మాట్లాడుకుందాము.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:—ఛాంబర్ లో చర్చించే విషయం వేరు. ఈ ప్రశ్నకు సంబంధించిన సమాచారం.... ...

Mr. Speaker:—I agree to Sri Sundarayya's proposal. Don't put any question in the light of our discussions.

Sri Ch. Rajeshwara Rao:—Then you ask the Hon'ble Chief Minister to give a supplementary statement.

Mr. Speaker:—Or you put a separate question.

Sri Ch. Rajeshwara Rao:—We need not.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు ఇక్కడ సభలో మేము స్పీకరుతో చెప్పుకోకపోతే ఇంకెవ్వరితో చెప్పుకోవాలి. మేము ఇంకా ప్రశ్న అడగకముందే, ఏమి అడుగుతామో కూడా తెలియకముందే, మా ప్రశ్న వినకుండానే తమరు కోపగించుకొని, ఈ విధంగా.....

మిస్టర్ స్పీకర్:—నేను ఏమీ కోపగించుకోలేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—తమరు అవకాశం ఇవ్వకుండా ఈ 9.
మాదిరిగా నేను తరువాత ప్రశ్నకు వెళ్లి పోతున్నాను అంటే తొందరపాటు అవుతుంది. అలాంటి పరిస్థితి లేకుండా ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వండి, అలా లేదో మీరు చెప్పండి, మా మార్గము ఏదో మేము చూసుకోవలసి వస్తుంది.

## Written Answers to Questions (Starred)

### Posting of Deputy Warden to each Social Welfare Hostel

9—

*5629 Q.-Sri B. Arumugam (Wapanjeri) :—Will the Minister for Housing and Harijan Welfare be pleased to state:

(a) whether there is any proposal to post a Deputy Warden to each social welfare hostel; and

(b) if not, the reasons therefor?

A.—

(a) No, Sir.

(b) The need for a Deputy Warden has not been felt.

Stopping of Sanctioning of Old Age Pensions

10—

*5595-Q.-Sri P. Venkata Rao:—Will the Minister for Housing and Harijan Welfare be pleased to state:

(a) whether it is a fact that sanctioning of old age pensions have been stopped; if so when and the reasons therefor;

(b) the reasons for not providing new pensions to the old aged; and

(c) when the same will be considered?

A.—

(a), (b) and (c):—Sanctioning of Old Age Pensions has not been stopped. Instructions have however been issued that no extra commitments on account of Old Age Pensions should be made without prior sanction of Government. Provisions have been made as follows during the past three years increasing availability of funds 3 times over 1976-77: —

| Year | | Provision in lakhs of Rs. |
|---|---|---|
| 1976-77 | .. | 49.62 |
| 1977-78 | .. | 85.86 |
| 1978-79 | .. | 150.81 |
| 1979-80 | .. | 151.00 |

Leasing out of Bus Routes to Private Operators by APSRTC.

12—

*5004 Q.- Sarvasri P. Sreeramamurthy (Amadalavalasa) and Nallapareddi Sreenivasul Reddi (Venkatagiri); —Will the Minister for Transport be pleased to state:

(a) Whether it is a fact that the A. P. S. R. T. C. has taken village link routes to run buses and subsequently leased them out to private operators;

(b) Whether the High Court of Andhra Pradesh has given a judgement recently that the A. P S. R. T. C. has no right to lese out the routes to private operators;

(c) If so, the action taken on the judgment; and

(d) The time by which the A. P. S. R. T. C. will take over all the bus routes in Andhra Pradesh?

A.—

(a) Yes, Sir. It is a fact that the A. P .S. R. T. C has taken Village Link Transport Service Scheme Routes to run buses and subsequently some routes have been leased out to Private Operators.

(b) The Andhra Pradesh High Court held that the lease of the permits by the Corporation to the private persons is illegal.

(c) In view of the judgement of the High Court, the Corporation proposes to introduce its buses on the routes.

(d) The A. P. S. R. T. C resolved to extend the take over of entire passenger transport in the State in a phased programme upto the and of the 6th Plan period, depending upon the availability of vehicles for expansion programme and availability of funds.

## PAPERS LAID ON THE TABLE

(1) A.P. Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 1979.

(2) A. P. Prevention of Anti-social and Hazordous Activities Ordinance, 1979.

Dr. M. Channa Reddy:—Sir, I beg to lay on the Table a copy each of the following Ordinances as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(1) The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 11 of 1979).

(2) The Andhra Pradesh Prevention of Anti-Social and Hazardous Activities Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 13 of 1979).

(3) The Public Wakfs (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Ordinance, 1979.

Sri Ahmed Shareef:—Sir, I beg to lay on the Table a copy of the (Public Wakfs) (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 17 of 1979.) ar required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(4) The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishad (Amendment) Ordinance, 1979.

Sri Ahmed Shareef:—Sir, with your permission, on behalf of the Minister for Panchayati Raj, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment)

Ordinance 1979, (Andhra Pradesh Ordinance No. 14 of 1979) as required under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution of India.

(5) The Tirumala Tirupathi Devasthanams (Amendment) Ordinance, 1979.

Sri P. Seshavatharam:—Sir, on behalf of the Minister for Endowments, I beg to lay on the table a copy of the Tirumala Tirupathi Devasthanams (Amendment) Ordinance, 1979 Andhra Pradesh Ordinance No. 15 of 1979 as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(6) The Andhra Pradesh (Agricultural produce and Livestock Markets (Amendment) Ordinance, 1979.

Sri B. Ram Dev:—Sir, with your permission, on behalf of the Minister for Civil Supplies, I beg to lay on the Table a copy of the Andhra Pradesh (Agricultural produce and Livestock Markets) (Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 16 of 1979) as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(7) The Andhra Pradesh Record of Rights in Land (Amendment) Ordinance, 1980.

Sri N. Janordhan Reddy:—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Record of Rights in Land (Amendment) Ordinance, 1980 (Andhra Pradesh Ordinance No. 1 of 1980) as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(8) A. P. Ordinances No. 18 and 19 of 1979, and No. 2,3 and 4 of 1980.

Sri A. Vengal Reddy:—Sir, with your permission, on behalf of the Minister for Municipal Administration and Information, I beg to lay on the Table a copy each of the following Ordinances as required under sub-clause (a) of Clause (2) of Article 213 of the Constitution of India.

(1) The Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 18 of 1979).

(2) The Hyderabad Municipal Corporations (Second Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 19 of 1979).

(3) The Hyderabad Municipal Corporations (Amendment) Amending Ordinance, 1980 (Andhra Pradesh Ordinance No. 2 of 1980).

(4) The Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1980 (Andhra Pradesh Ordinance No. 3 of 1980).

(5) The Andhra Pradesh Municipalities (Second Amendment Ordinance, 1980 (Andhra Pradesh Ordinance No. 4 of 1980).

(9) The Andhra Pradesh Civil Courts (Amendment) Ordinance, 1979.

Sri Y. Venkat Rao:—Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Civil Courts (Amendment) Ordinance, 1979 (Andhra Pradesh Ordinance No. 12 of 1979) as required under sub-clause (a) of Clause (2) Article 213 of the Constitution of India.

Mr. Speaker:—Papers laid.

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE IN PURSUANCE OF RULE 348

Sri E. Sadasiva Reddy (Secretary to Legislature) :—Sir, I lay under Rule, 348 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, a copy of Letter No.R S.1/1/80-Bt dated the 28th January, 1980 from the Secretary-General, Rajya Sabha, together with a copy in each of the following:

1. The Constitution (Forth-fifth Amendment) Bill, 1980 as introduced in Lok Sabha.

2 The Constitution (Forth fifth Amendment) Bill, 1980 as passed by the Houses of Parliment.

Mr. Speaker :—Paper laid.

## PAPER PLACED ON THE TABLE

The Report on the Decisions of the Business Advisory Committee

Dr. M Channa Reddy:—Sir, I beg to place on the Table, a copy of Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 8th February, 1980.

Mr. Speaker:—Paper placed.

## GOVERNMENT BILLS

### 1. The Andhra Pradesh Prevention of Anti - Social and Hazardous Activities Bill, 1980.

Dr. M. Channa Reddy:—Sir, I beg to move for leave to introduced the Andhra Pradesh Prevention of Anti-Social and Hazardous Activities Bills, 1980.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduced the Andhra Pradesh Prevention of Anti-Social and Hazardous Activities Bills, 1980."

The Motion was adopted and the Bill introduced.

2. The Public wakfs (Extension of Limitation) Andhra Pradesh (Amendment) Bill, 1980.

Sri Ahmed Shareef:—Sir, I beg to move for leave to introduce the Public Warks (Extention of Limitation) (Andhra Pradesh Amendment) Bill, 1980.

Mr. Speaker:—Motion moved.

The question:

"That leave be grant to introduce the Public Wakfs (Extension of Limitation) (Andhra Pradesh Amendment) Bill, 1980."

The motion was adopted and the Bill introduced.

3. The Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishad (Amendment) Bill, 1980.

Sri Ahmed Shareef:—Sir, with your permission, on behalf of the Minister for Panchayati Raj, I beg to to move for leave to introduce the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1980.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduced the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads (Amendment) Bill, 1980."

The Motion was adopted and the Bill introduced.

4. The Tirumala Tirupathi Devasthanams (Amendment) Bill, 1980.

Sri P. Seshavatharam:—Sir, with your permission, on behalf of the Minister for Endowments, I beg to move for leave to introduce the Tirumala Thirupathi Devasthanams (Amendment) Bill, 1980.

Mr. Speaker:—Motion moved.

The question is:

"That leave be granted to introduce the Tirumala Tirupathi Devasthanams (Amendment) Bill, 1980.

The Motion was adopted and the Bill introduced.

5. The Andhra Pradesh Record of Rights in Land (Amendment) Bill, 1980.

Sri N. Janardnana Reddy:— Sir, I beg to move for leave the introduce the Andhra Pradesh Record of Rights in Land (Amendment) Bill, 1980.

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Record of Rights in Land (Amendment) Bill, 1980"

The Motion was adopted and the Bill introduced.

ANNOUNCEMENT

re : Placing of Governor's Address on the Table of the House and time fixed for the receipt of Amendments to the motion of thanks on Address

Mr. Speaker :—I have to apprise the House that on 8th February, 1980, Sri K. C. Abraham, Governor of Andhra Pradesh was pleased to address the Members of this House, a true copy of which has been placed on the Table of the House. Any amendments to the motion of thanks to the Governor's address will be received by the Secretary, Legislature, before 3.00 p.m. on 18-2-1980.

(See Appendix for Address by the Governor).

GOVERNMENT RESOLUTION

re :— Ratification of the Amendment to the Constitution of India, as passed by the Two House of Parliment.

Dr. M. Channa Reddy :— Sir, I beg to move :

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of the proviso to Clause (2) of Article 368 thereof, proposed to be made by the Constitution (Forty-fifth Amendment) Bill, 1980, as passed by the two House of Parliament."

Mr. Speaker :—Motion moved. 10-00 a. m.

డాక్టర్ యం చెన్నా రెడ్డి: — అధ్యక్షా ఆర్టికల్ 334 లో షెడ్యూల్డు కాస్టు, అండ్ ట్రైబ్స్ కొరకు రిజర్వేషన్స్ మరియు ఆంగ్లో ఇండియన్ కొరకు దానిని ఉండే సీటు నామినేషన్ స్పష్టపరచబడింది. అది 40 సంవత్సరాలుగా ఉండే 40 సంవత్సరాలుగా మార్చడం ఈ కాన్‌స్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ యొక్క ఉద్దేశం. ఆర్టికల్ 368 (2) (డి) లో ఉండే ప్రకరంగా నాట్ లెస్ దెన్ హాఫ్ ఆఫ్ ది హౌస్ తో ఇది రాటిఫై కావలసింది కాబట్టి ఆ సందర్భంలో ఇది మీ ముందు ప్రవేశపెడుతున్నాము. ఈ విషయం ఏ సమస్య లేకుండా వివాదానికి అతీతమైనటువంటిది. హరిజనులకు గిరిజనులకు రిజర్వేషన్స్ పెట్టిన 30 సంవత్సరాలలో అభివృద్ధి ఎంత జరిగినా, అనాడు ఏ కారణాలవల్ల అయితే అనుకున్నారో ఆ కారణాలు, ఆ పరిస్థితులు పూర్తిగా పోలేదు. అందుకని పార్లమెంటులోని ఉభయసభలలో ఈ విధంగా తీర్మానం చేసిన సంగతి మనకు తెలుసు. దానికి రాటిఫికేషన్ కోసం మీ ముందు పెట్టడం జరిగింది. ఈ విధంగా 10 సంవత్స

రాలపాటు పొడిగించాలి, 30 సంవత్సరాలు ఉన్నదానిని 40 సంవత్సరాలు చేయాలనే ఉద్దేశంతో పెట్టబడ్డది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అధ్యక్షా, రాజ్యాంగ సవరణను జనతాపార్టీ పక్షాన నేను హృదయపూర్వకంగా సమర్థిస్తూ ఈ సందర్భంలో కొన్ని మాటలు చెప్పదలచుకొన్నాను. రాజ్యాంగంలో ఈ విషయాన్ని పొందుపరచినప్పుడు అప్పుడు వున్నటువంటి హరిజన నాయకులు, ఇతర నాయకులు ఈ సమాజంలోని హరిజనులు, గిరిజనులు మిగతా వర్గాల వారితో ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా సరిసమానమైనటువంటి ప్రతిపత్తి సంపాదించుకోరో, అంతవరకూ ఈ రిజర్వేషన్స్ ఉండాలనే మాట అనుకున్నాం. ఈనాడు 30 సంవత్సరాలలో ఈ రిజర్వేషన్స్ వల్లనైతే నేమి మిగతా సంక్షేమ కార్యక్రమాల వల్లనైతేనేమి ఎంతో కొంత మార్పు లేదని చెప్పడం కష్టం. కాని మార్పు ఎంత కావాలో ఎంత జరగాలో అంత జరగలేదనే విషయాన్ని మనమందరం కూడా ఒప్పుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు యీ రిజర్వేషన్స్ వల్ల ఏదైతే ప్రయోజనం వుందో ఆ వర్గాలకు చాలా పరిమితంగా జరిగింది. ఈనాడు ఇందిరా కాంగ్రెసు పార్టీ వారు మేము హరిజనుల ఉద్ధరణ కొరకు వాళ్ళ ప్రగతి కొరకు అవతారం ఎత్తినాము. ఇక అవతారం చాలించమని చెబుతున్నారు. ఏమర్జెన్సీ అంధకార సమయంలో ఇందిరా కాంగ్రెసువారు బ్రహ్మాండమైన తప్పుడు ప్రచారం కూడా చేసుకున్నారు. కాని 1966 నుంచి 1977 వరకు వుండే రాజ్యాన్ని ఎమర్జెన్సీ అంధకార సమయంలో అదొక డైనామిక్ డికేడ్‌గా ప్రచారం చేసుకున్నారు. కాని ఆ డైనామిక్ డికేడ్ కాలంలో జరిగిన ప్రగతి ఏమిటో మనం ఒక పరిశీలించవలసిన అవసరం వుంది. 1966లో దారిద్ర్య రేఖ క్రింద జీవిస్తున్నటువంటి వారి సంఖ్య 24 కోట్లు. అయితే 1977 వ సంవత్సరంలో జనతా పార్టీ భారతదేశంలో ఒక విప్లవ పంథాలో విజయం పొందే వరకూ వారి సంఖ్యఎంతా తరిగిందని ఆలోచిస్తే అది తరగలేదు, పెరిగింది. దారిద్ర్య రేఖ క్రింద జీవిస్తున్నటువంటి భారతీయుల సంఖ్య 24 కోట్లు నుంచి 42 కోట్లు వరకు పెరిగింది. ఈ విధంగా యీ కాంగ్రెసు రాజ్యంలో బీదవాళ్ళకు సహాయం జరుగుతుంది ఈ 42 కోట్ల మంది ప్రజలలో హరిజనులు, గిరిజనులు మున్నగు వారి సంఖ్య ఎంతంటే 50 శాతం పైచెలుకు. అంటే భారత దేశంలో 21 కోట్లమంది ప్రజలు హరిజనులు, గిరిజనులు దారిద్ర్య రేఖ క్రింద బ్రతుకుతున్నారు. కాబట్టి, ఈ రిజర్వేషన్ తప్పకుండా పొడిగించాలి. ఎందుచేతనంటే ఏ ఉద్దేశంతో ఈ రిజర్వేషన్స్ ప్రవేశపెట్టబడ్డాయో అది పూర్తి కాలేదు. కాని వారికొరకు ఏ కార్యక్రమాలు చేపట్టకుండా, సమాజంలో ఎటువంటి మార్పులు తేకుండా సామాజిక ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు లేకుండా ఈ రిజర్వేషన్స్ ఎన్ని రోజులు పొడిగించినా వారు మిగతా వర్గాలతో సరిసమాన స్థాయికి రాజాలరు. అందుచేత నేను మనవి చేసేది ఏమంటే సామాజిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు ప్రభుత్వము, అన్ని పార్టీలూ కలిసి తేవలసిన అవసరం నావుంది. అప్పుడే ఈ రిజర్వేషన్స్ ఉద్దేశం పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను.

మనకు స్వాతంత్ర్యం రాకముందు హరిజనుడు ఎలా ఉన్నడో ఈనాడు కూడా సగటు హరిజనుడు అలాగే ఉన్నాడు. ఆయన జీవనస్థాయిలో పెద్దగా మార్పు లేదు. కాని 1946 లో బిర్లా కంపెనీల ఆస్థి 50 కోట్లు అయితే ఈనాడు 1980 లో ఆ బిర్లా కంపెనీల ఆస్థి 1850లో కోట్లకు పెరిగింది అందువల్ల సామాజిక వ్యవస్థలో మార్పులు రావాలన్నప్పుడు మనం ఒక వ్యక్తి యొక్క ఆదాయం పైనా, సంపద పైనా, సీలింగ్ పెట్టవలసిన అవసరం ఉంది. ఇటువంటి మార్పులు తేవాలి కేవలం రిజర్వేషన్ కార్యక్రమం మాత్రమే సరిపోదని మనవి చేస్తూ, ఇటువంటి మౌళికమైన మార్పులుకూడా అన్ని పార్టీలు, ముఖ్యంగా అధికారాన్ని చెలాయిస్తు బీదలకొరకు పాటు పడుతున్న మీరు ముందుకు రావాలని, లేకపోతే కేవలం ఈ రిజర్వేషన్స్ వల్ల వాళ్ల యొక్క కన్నీటిని తుడువడంతప్ప వాళ్ల శ్రేయస్సును మీరు రక్షించలేరని మనవిచేస్తు ఈ సవరణ నేను హృదయ పూర్వకంగా సమర్థిస్తు సెలవు పెసుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య :—అధ్యక్షా ఈ రిజర్వేషన్ పద్ధతిని పార్లమెంటు లోనూ, శాసన సభల్లోనూ రాజ్యాంగ చట్టం ఆరంభించిన తర్వాత 10 ఏళ్ల వరకు మాత్రమే పరిమితం చేయడం జరిగింది. వేల కొలది సంవత్సరాలుగా వస్తున్న అంటరానితనంవల్ల బాగా వెనుకబడినటువంటి హరిజనులకూ, గిరిజనులకూ, వాళ్లకు కూడా ఈ రాజ్యాంగాన్ని నడపడంలో ఉచిత స్థానం గ్యారెంటీ చేయక పోతే అత్యధిక సంఖ్యలో ఉన్న ఇతర కులాల ప్రజలు వాళ్లకు తగిన స్థానం ఇవ్వరు అందుచేత 10 ఏళ్ల లోపల వాళ్లకు అలాంటి భయాలు లేకుండా ఇతరులతో సమాన స్థాయికి వారిని తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ రిజర్వేషన్స్ పెట్టడం జరిగింది. 10 ఏళ్ళుకు గడిచిపోయాయి. మరో పదేళ్ళు పొడిగించారు, 30 ఏళ్ళు అయిపోయాయి. అది గడిచిపోయిన తరువాత ఇప్పుడు 40 ఏళ్ళు అంటున్నారు. ఈ 40 సంవత్సరాలు అయిన తరువాత రిజర్వేషన్స్ పోతాయా? 30 ఏళ్ళలో సాధించలేని ఘనకార్యాన్ని ఈ 10 ఏళ్లలో సాధించగలమని ప్రభుత్వం ఈ రోజు అటువంటిది చేస్తున్నట్లయితే తప్పకుండా ఈ 10 ఏళ్లు అయ్యేలోపల రిజర్వేషన్స్‌కు ఇక ముందు అవకాశం లేకుండా, వాళ్లనుకూడా ఇతర పౌరులతో సమానంగా వారిని పరిగణించే స్థాయికి మేము తీసుకురాగలం, దానికి ఈ పథకాలు మేము అవలంభిస్తున్నాం, ఈ 30 ఏళ్ల కాలంలో మేము విఫలమైన కారణం ఈ పొరపాట్లు చేయబట్టే, మేము అనుకున్నది సాధించడానికి ప్రతిపక్షాలు అడ్డువస్తే మేము చేయలేకపోయాం అనే కారణాలు చెప్పక, ఈ 10 ఏళ్లలోపల అసమాన పరిస్థితులు తొలగించి, వాళ్లకు కూడా సమాన పౌర హక్కులు సమాన ఆర్థిక స్థాయి కల్పిస్తామనేది తెచ్చినట్లయితే సంతృప్తికరంగా వుంటుంది అదేమి లేకుండా 1950లో హరిజనుల, గిరిజనుల పరిస్థితులు ఎలా ఉన్నాయో, 30 ఏళ్ల తరువాతకూడా అటువంటి పరిస్థితులే ఉన్నాయి. కాబట్టి ఆనాడు ఏ కారణాలచేత ఈ రిజర్వేషన్స్ పెట్టామో ఆ కారణాలే నేటికికూడా ఉన్నాయి. కాబట్టి ఇంకో పదేళ్ళు పొడిగిస్తామని చెప్పడం మనయొక్క వైఫల్యాన్ని. ఈ సమస్యయొక్క

తీవ్రతను కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని గుర్తించిందని చెప్పటం పొరపాటే అవుతుంది జగ్జీవన్‌రాంగారు చెప్పారు. పదేళ్ల అంటే అర్థం ఏమిటి ? దేశంలో కులాలు ఉన్నంతకాలం ఈ రిజర్వేషన్స్ ఉండాలని నిర్మొహమాటంగా చెప్పారు కులాలు 100 ఏళ్ళుంటాయో, 70 ఏళ్ళు ఉంటాయో తెలియదు. కాని జగ్జీవన్‌రాంగారు ఇంకొకమారు ఏమంటారంటే నేను హరిజన నాయకుణ్ణి కాదు, దేశ నాయకున్ని, అన్ని కులాలకూ, అన్ని మతాలకు నాయకుణ్ణి నన్ను హరిజన నాయకుడిగా చిత్రిస్తున్నారేమిటి అని కోపడుతున్నారు. నేను హరిజనులలో పుట్టాను కాబట్టి ఒక్క హరిజనుల కోసమే చేస్తున్నాననడం ఎందుకు? కులాలు పోవాలి. కులతత్వం పోవాలి. కులతత్వం వల్ల మాకు నష్టం, అందుచేత ఈ కులతత్వం పోవాలంటారు ఒక ప్రక్క. రెండవ ప్రక్క ఏమిటంటే
10.10. am. ఈ కులాలు ఉన్నంత కాలం ఈ రిజర్వేషన్స్ ఉండాలంటారు. అది 50 ఏళ్ళు పడుతుందో, ఇంకా ఎక్కువ కాలం పడుతుందో జోస్యం చెప్పడానికి తయారు కావడంలేదు. అందుచేత మంత్రివర్గం, ఢిల్లీలో ఉన్న ప్రభుత్వంగాని కాంగ్రెస్ ప్రభుత్వమే విఫలం అయిందని చెప్పలేదు కాంగ్రెస్ ప్రభుత్వమే కాదు స్వతంత్రం వచ్చినప్పటినుంచి మధ్యలో రెండు ఏళ్లుతప్ప ఏదోరీతిగా కాంగ్రెస్ ప్రభుత్వమే పరిపాలన చేస్తున్నారు. ఈ విపరీతానికి కారణం కాంగ్రెస్ పార్టీ అనడం లేదు, జనతా పార్టీలో అత్యధిక సంఖ్యాకులు కాంగ్రెస్‌లో ఉన్నవారే. దేశం మొత్తంగా 30 ఏళ్ల తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ అనేది అనుకుంటే మనం తీసుకున్న విధానాలే విఫలం అయినాయి. జనభాలో నూటికి 10,25 వంతులు హరిజనులు తక్కువ కాకుండా ఉన్న వారు యితర ప్రజలతో సమాన హోదా యిచ్చి, వారు కూడ మన దేశ పరిపాలనలో సమ భాగస్థులు అనే రీతిగా వారిలో ఆ ధైర్యం, ఆ విశ్వాసం రాకుండా మన విధానాలు ఉన్నాయని అంగీకరించినప్పుడు 10 ఏళ్ళు పొడిగించడానికి అభ్యంతరం లేదు. కాని సమస్య పరిష్కరించే విధానం యిది కాదు. ఇప్పటికైనా కూడ హరిజనులు, గిరిజనులు మన దేశంలో ముందుకు పోవాలంటే ఈ కుల తత్వ పరిధిలో నుంచి వేల కొలది సంవత్సరాలుగా సామాజిక పరిణామంలో వచ్చినటువంటి కులతత్వాన్ని పూర్తిగా పోగొట్టే దానికి 40 ఏళ్ళు కావచ్చు, 50 ఏళ్ళు కావచ్చు. దానిని చేసే దానికి ప్రాథమిక చర్యలు అయినా తీసుకోకపోతే స్వతంత్రం సంపాదించిన ఫలితం కూడ రోజు రోజుకు భగ్నం అయ్యే పరిస్థితి రాబోతున్నది. ఈ రోజుకు కూడ ఎందుకు రాలేదు అంటే దానికి కారణం ఏమిటి? అనేక చిట్కాలు చెపుతూ ఉంటారు. వర్ణాంతర వివాహాములు చేసుకుంటే, డబ్బుసహాయ చేస్తే, ఉద్యోగాలు గ్యారంటీ చేస్తే అప్పుడు ఈ కులతత్వాలు పోతాయని అంటే యిటువంటి చిట్కాలతో అయ్యేది కాదు. ఒకే కులంలో వారి వారి వావివరుసలలో చేసుకోవాలని కాదు. వర్ణాంతర వివాహాలు ప్రోత్సహించవలసిందే. ఆ స్త్రీ పురుషులు యిష్టపడి చేసుకున్నట్లయితే ఏ కులానికి చెందినా అటువంటి పరిస్థితులు రావాలంటే ఆర్థిక పరిణామాలు రావాలి. ఈ మధ్యన మన రాష్ట్రంలో పంచాయతి సమితులకు, జిల్లా పరిషత్‌లకు కూడ ఈ జనాభాదృష్ట్యా వారికి సర్‌పంచ్ పదవులు, సమితి

అధ్యక్షుల పదవులు, జిల్లా పరిషత్‌లలో కొన్ని రిజర్వేషన్సు చేశాము. దీనితో ఈ రిజర్వేషన్స్ సమస్య పరిష్కారం అయిపోతుంది అనే భావం పొరపాటు. 30 ఏళ్ళుగా కానిది యింకో పది ఏళ్ళు చేస్తే అవుతుంది అనుకోవడం అనేది పొరపాటు. ఈ 30 ఏళ్ళలోపల ఈ ప్రజల యొక్క ఆర్థిక స్థాయి ఏమైనా పెంచగలిగామా రిజర్వేషన్స్ వస్తే కొంత మందికి కొన్ని ఉద్యోగాలు కొన్ని పదవులు రావడం, అదేవిధంగా పాఠశాలలలోను, వృత్తులలోను, జాబ్స్‌లోను యింత శాతం కేటాయించాలంటే ఆచరణలో జరగపోయినా కొంతమందికి ఉద్యోగాలు రావడం, ఆస్థిరావడం కొంతవరకు సంతోషమే. హరిజనులలో, గిరిజనులలో తాతా, బిర్లాలు లేరు. కొంతవరకు అయినా హరిజనులకు గిరిజనులకు రావడం సంతోషమే. వారి అభివృద్ధికి ఈ రిజర్వేషన్స్ తోడ్పడతాయా అనేది పరిశీలించాలి. తోడ్పక పోవడానికి కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్నటువంటి ఆర్థిక విధానాలే వారి మౌలిక సమస్యలను పరిష్కరించేదానికి నిరాకరించడం. కళ్ళు తుడిచేదానికి రిజర్వేషన్స్ ఉన్నాయి. రాజ్యాంగంలో భాగస్వాములుగాని వీరు మైనారిటిగా ఎల్లకాలం బ్రతకాలి. రిజర్వేషన్స్ యిచ్చాము. మెజారిటిగా ఉన్న యితర కమ్యూనిటీస్, డబ్బు ఉండి, పలుకుబడి ఉన్న వారి చెప్పుచేతలలో ఈ మైనారిటీ వారు ఉండాలి అని చెప్పేదానికి రిజర్వేషన్స్ పనికి వస్తుంది గాని సమాన హోదా రావడం లేదు. హరిజనులు గాని, గిరిజనులు గాని యితర కులాలతో సమానంగా అభివృద్ధి చెందలేదు. మేము వెనుకబడిన వారం. మాకు ఈ ప్రత్యేక సౌకర్యాలు లేకపోతే మేము ఎప్పుడూ కూడ ముందుకు పోలేము అనే ఫీలింగ్ ఈ రోజు వున్నది. దానికి పరిష్కార మార్గం ఏమంటే రిజర్వేషన్స్‌తో సంతృప్తి పడితే కాదు. హరిజనులు, గిరిజనుల చదువు విషయం తీసుకోండి. మిగిలిన కులాలతో పోల్చినప్పుడు మిగిలిన కులాలలో 40, 50 మంది చదువుకొన్న వారు వుంటే వీరిలో 10, 15 మంది కన్న లేరు. ఆస్థి చూసుకున్నట్లయితే గవర్నమెంట్ అంగీకరిస్తున్నది. అనేక గ్రామాలలో పరిశీలించి వచ్చాము. ఇతర వర్ణాలలో వ్యవసాయ కార్మికులు లేరు అని కాదు. బాగా అగ్రికులాలలో కూడ వ్యవసాయ కార్మికులు ఉన్నారు, చాలా కొద్దిమంది హరిజనులు గిరిజనులలో నూటికి 95 మంది భూమి లేకుండా వారంతా ఏ రోజు కూలి ఆ రోజు చేసుకునే దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు తప్ప గ్రామాలలో హరిజన గిరిజన కుటుంబాలలో వారికి భూమి లేదు. వృత్తులు లేవు. అందుచేత హరిజనులు గిరిజనులు నూటికి 95 మంది ఏ రోజు కూలి మీద ఆ రోజు బ్రతుకుతున్నారు. కొంతమందికి జాబ్స్ యిస్తాము. అని ఆశలు చూపించి పెత్తనం చెలాయిస్తున్న పై వర్గాల వారు పెత్తనం సాగించే దానికి మార్గంచూపిస్తున్నది. గాని నిజంగా ఈ సమస్యలు 10 ఏళ్లు కాదు, 20 ఏళ్లు అయినా తొలగించాలంటే గ్రామసీమలలో ఉన్న హరిజనులకు, గిరిజనులకు భూమి యిచ్చే పద్ధతి అవలంభిస్తున్నదా లేదా? భూసంస్కరణలు తెచ్చాము. సీలింగ్ చట్టాలు తెచ్చారు. ప్రచారం బాగా వున్నది రెండు పంటలు పండే భూమి 15 ఎకరాలు, ఒక పంట పండేది 25 ఎకరాలు, కుష్కి 50 ఎకరాలు అని పెట్టారు. దానికి ఎన్ని బొక్కలు

ఉన్నారయో తెలుసు. ఏవిధంగా పెద్ద పెద్ద ఆసాములు తెచ్చుకుంటున్నారో తెలుసు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. రెవెన్యూ మంత్రిగారు చెప్పారు. అటువంటి కేసులు మా దృష్టికి తీసుకువస్తే ఆటోమాటిక్‌గా కలెక్టరు పునర్ విచారణ చేసి ఆ బినామి వాటిని తొలగించేదానికి చట్టం తెస్తాము అని ఫిబ్రవరిలో చెప్పారు. మరల ఫిబ్రవరి వచ్చినది. వాగ్దానం గాలికి ఎగిరిపోయింది. మంత్రిగారు చెప్పారా లేదా అని రికార్డ్ చూపి చుకొనే దానికి పనికి వస్తుంది తప్ప యింకొకటి లేదు. అలాంటి చట్టం తెచ్చి గ్రామాలలో హరిజనలు, గిరిజనులకు భూమి యిచ్చారంటే పని చేసుకుంటాడు. పెత్తనం చేసుకొనే వారికి భూమిని యిచ్చారంటే యితర వృత్తులు చేసుకుంటారు. వ్యాపారాలు చేసుకుంటారు. అటువంటి వారికి భూమి ఉండాల్సిన అవసరం లేదు. భూమి గ్రామాలలో ఉన్న హరిజనులకు, గిరిజనులకు, యితర పేద వర్గాలకు పెంచాలి. వారికి జీవనోపాధి కల్పించాలి అని చట్టాలు చేయనంత కాలం వారి స్థితిగతులు బాగు చేద్దాము అనేది సాధ్యం కాదు. హరిజనులకు, గిరిజనులకు యితర పేద వర్గాలకుపని చూపించే కార్యక్రమం తీసుకుంటే తప్ప వారికి సమస్య పరిష్కారం కానేకాదు. అలాంటి విధానాలు ప్రభుత్వం తీసుకోవడం లేదు. విఫలం అయిపోయింది. రాజ్యాంగ చట్టాన్ని సవరించాల్సి వస్తుంది. ఈ రిజర్వేషన్స్ అవసరం వున్నది 30 ఏళ్లుగా అవసరం వున్నది. ఇంకో 10 ఏళ్లు అవసరం వున్నది. అవతల 10 ఏళ్లు అయిన తరువాత నా లాంటి వారు బ్రతికి ఉండకపోవచ్చు. మరల 10 ఏళ్లు పొడిగించుకంటూ ఉంటారు మెజారిటీలో ఉన్న ఏ గవర్నమెంట్ అయినా యిట్లా చేస్తాము అని చెపుతారు. దానివల్ల ప్రయోజనం లేదు. ఆ కార్యక్రమం తీసుకోండి అంటే లేదు. ఇళ్ల స్థలాలు యిస్తాము అని చెప్పారు, ముఖ్యమంత్రిగారు చెప్పారు. మన రాష్ట్రం విషయం తీసుకుందాము. 11లక్షల కుటుంబాలకు స్వరాజ్యం వచ్చిన తరువాత యిచ్చాము అని చెప్పారు. ఇంకా ఇవ్వాల్సినది ఎంత మంది అంటే—20 లక్షల కుటుంబాలకు యివ్వాలి. గుడిసెలు వేసుకొనేదానికి రు 400 లు అన్నారు. అవి రెండున్నర లక్షల కుటుంబాలకు యిచ్చారు అన్నారు. 11 లక్షలలో రెండున్నర లక్షల మంది గుడిసెలు వేసుకున్నారు. గాని ఎనిమిదిన్నర లక్షలమంది వేసుకోడానికి వీలు లేదు గదా ?

10-20 a. m. ఇటువంటి ఒట్టి వాగ్దానాలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తాము అంటున్నారు. భూమి ఇవ్వడం పోయింది. ఇళ్ల స్థలాలు అంటున్నారు. ఇచ్చిన మేరకు మేము కాదనడం లేదు. కాని యిది సమస్యకు పరిష్కారం మాత్రం కాదు. అందరికి ఇచ్చే పరిస్థితి కల్పించాలి. ఇంక, భూస్వాములకు, భూములు వున్న వారికి నష్టపరిహారం ఇవ్వడం విషయం వుంది ఇందాక పి. డబ్ల్యు, డి. మంత్రిగారు అంటున్నారు రోడ్డు వెయ్యడానికి పబ్లిక్ పర్పసెస్ కొరకు, రైల్వే లైన్లు వెయ్యడం కొరకు మేము భూములు ఆక్రమించుకుంటాము అంటున్నారు. నష్టపరిహారం తరువాత యిస్తామని భూములు లాక్కుంటున్నారు. నష్టపరిహారం నిదానంగా ఇస్తారట. రిహాబిలిటేషన్ నిదానంగా చేస్తారట. అలాగే పెద్ద ఆసాముల భూములు ప్రభుత్వం పేద వారికి

ఇళ్ల స్థలాల నిమిత్తం ఒక సంవత్సరం లోపల ఇస్తామని ఎందుకు ఆర్డరు వెయ్యరు? ఆ విధంగా రాజ్యాంగములో లేకపోతే ఆవిధంగా దానిని సవరించండి. అయి దెకరాలున్న పేద వారిపైకి పోకుండా, పెద్ద వారిపైకి వెళ్లండి, ఇతర ఆస్థులు ఉద్యోగాలు, ఆదాయాలు లేని వారికి ఆవిధంగా ఇవ్వడానికి మీకున్న అభ్యంతరమేమిటి ?

అదేవిధంగా నిరుద్యోగ సమస్యగా ఉంది. ఏ పనీ చెయ్యడానికి లేక ఏ ఉద్యోగమూ, వృత్తిలేక పస్తులుండలేక, చనిపోలేక నేరాలు, దొంగతనాలు చేసే స్థితికో లేక, కాస్త గంజిపొయ్యండి మీ పంచనుంటామని పెద్ద వారికింద బతుకులు వెళ్లమార్చే పరిస్థితో తప్ప యీనాడు పేద వర్గాలకు ఇంకొక మార్గం లేదు ఈ రిజర్వేషను వలన ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదు. అందుకుగాను, యీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా రాజ్యాంగ సవరణ తీసుకురావాలి. పదేళ్ల పొడిగింపు అనడం వలన అది పరిష్కారం కాదు. హరిజనులు, గిరిజనులు, వారి నాయకులకు, కాంగ్రెస్—ఐకి వోటు వేసినందుకు యీ విషయం ఆలోచించమని నేను మనవి జేస్తున్నాను.

ఇంక, కులతత్వం వుంది. పంచాయతీలనుంచి పార్లమెంటు వరకు వీరికి రిజర్వేషను అన్నారు, మాకు అభ్యంతరం లేదు. అదేవిధంగా ఉద్యోగాలలో, చదువుల్లో వారికి రిజర్వేషన్ అన్నారు మాకు అభ్యంతరం లేదు ఏ కారణాలను దృష్టిలో పెట్టుకుని హరిజనులకు, గిరిజనులకు రిజర్వేషన్ అన్నారో— అదే కారణాలు కలిగి, ఆర్థిక చిక్కులకు అదేవిధంగా లోనవుతున్న, సాంఘికంగా తక్కువగా చూడబడుతున్న ఇతర కులాల వారికి కూడా యీ రిజర్వేష ఎందుకు వర్తింప జేయకూడదు. ఎందుకు పెట్టలేదంటే, రిజర్వేషన్ సరియైన మార్గం కాదు కాబట్టి, హరిజనుల నుంచి కొంతమంది క్రైస్తవ మతంలోకి వెళ్లారు. కొంతమంది హిందూమతంలో వున్నంతకాలం మనగతి ఇంతేనని హిందూమతాన్ని వదలిపెట్టి అంబేద్కర్ నాయకత్వం క్రిందగల బౌద్ధమతంలోకి వెళ్లారు. అయితే, చివరకు యీ హిందూమతంలోగల యీ కులతత్వం ఏ దశకు చేరిందంటే, యితర మతాలలో కూడా వీరి ద్వారా అది వ్యాపించింది హరిజన క్రైస్తవులు, రెడ్డి క్రైస్తవులు. బ్రాహ్మణ క్రైస్తవులు యీ విధంగా అక్కడకు వెళ్ళిన వారితో యీ కులతత్వం అక్కడ కూడా వ్యాపించింది. అందువలన ఇదే పరిస్థితిలో వున్న ఇతర మతాలలోని— హరిజనులు, గిరిజనులు వారితో పాటు హరిజన క్రైస్తవులకు, బౌద్ధులకు ఎందుకు విస్తరింపజేయగూడదు? ఆ విధంగా రాజ్యాంగ సవరణ ఎందుకు తీసుకురారు? ఇతర మతాలకు వెళ్ళిన హిందువులకు ఎందుకు యీ అవకాశం యివ్వరు? అలాగే మైనారిటీ వర్గాలను వారు కూడా అడుగుతున్నారు. ముస్లిములున్నారు. మమ్మల్ని ఈ దేశంలో రెండవ తరగతి పౌరులుగా చూస్తున్నారు, వెనుకబడిన కులాలకు యిస్తున్నట్లే మాకు కూడా రిజర్వేషన్సు ఇవ్వమని వారు కూడా అడుగుతున్నారు. చివరకు బ్రాహ్మణులు కూడా జనాభాలో మాది మూడు శాతం మాత్రమే, ఆర్థికంగా మేముకూడా చాలా

బాధలుపడుతున్నాము. మమ్మల్నికూడా వెనుకబడిన తరగతిగా గుర్తించి మాకు కూడా రిజర్వేషన్సు యివ్వమని అడుగుతున్నారు. అందువలన, యీ విధంగా యిచ్చుకుంటూ పోవడమనేది యీ సమస్యకు యిది శాశ్వత పరిష్కారం కాదు. సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మార్చనంతవరకు యీ సమస్యపోదు. వాటిని మార్చడానికి ప్రయత్నించాలి, వారిని మభ్యపెట్టి రిజర్వేషన్సు ఇస్తాము అని అంటూపోవడం వలన ఇంకొక ప్రమాదం కూడా వుంది. ఈ దేశంలో హరిజన గిరిజన కులాలను శాశ్వతం చెయ్యడానికి ఇది ఉపయోగపడుతుంది. అలాగే మనుస్మృతివుంది. దానిని తగలబెడతామని వారు అంటున్నారు. నాకు అభ్యంతరం లేదు. వర్ణాశ్రమ ధర్మం శాశ్వతంచెయ్యడానికి ఉపయోగపడుతుంది కాబట్టి దానిని తగులబెట్టాలని అంటున్నారు. అయితే, పుస్తకాలు తగలబెట్టడం వలన అ సమస్య పరిష్కారంకాదు. దాని వలన కులాలు, శూద్రులు, సంఘంలో దిగువస్థానంపోదు. యీ విధంగా చట్టం చేసినా కూడా అది పోదు. ఇప్పుడు చట్టం యీ విధంగా రిజర్వేషన్సు గడువు పెంచుకుంటూపోతూ మనుస్మృతిని శాశ్వతం చేస్తున్నారని, దీని ద్వారా ఆ ప్రమాదం వుందని నేను మనవిజేస్తున్నాను. కాగితాల పైగాక, ఆచరణలో హరిజన, గిరిజన ఇతర వెనుకబడిన తరగతుల వారికి ఆర్థిక సాంఘిక ఇతర రంగాలలో సమాన హక్కులు కలిగేందుకు
10-30 a.m. ప్రయత్నించాలి. శాశ్వత పరిష్కారానికి ప్రయత్నించాలి. ఇలా పదేళ్ళు, పదేళ్ళుగా పొడిగించుకుంటూపోతే, కులతత్వం బలపడే ప్రమాదముంది. కులం పేరుతో మతం, దేవుడిపేరుతో ఘర్షణలు ఇంకా జరుగుతూనే ఉంటాయి. ఇంటిగ్రేటెడ్‌గా దీనికి శాశ్వత పరిష్కారం కొరకు ప్రయత్నించాలి. పంచాయతీ సమితి విషయం వచ్చినప్పుడు అక్కడ హరిజనులకు అన్యాయం జరుగుతున్నది కనుక హరిజనుల ప్రతినిధులను సంప్రదించకుండానే పనులుచేస్తున్నారు కనుక పంచాయతీలలో పంచాయతీ సమితులలో వారికి వీటో అధికారం ఇస్తూ ముగ్గురితో ఒక కమిటీ పెట్టాలని అన్నాను. అది సాధ్యం కాలేదు. మేము ఎల్ల కాలం మైనార్టీగానే ఉంటాం, మాకు రిజర్వేషన్లు ఉండాలనే తప్ప అందరం కలిసి చేస్తే ముందుకు వస్తామనే పద్ధతిలో ఇంటిగ్రేషనుకు అవకాశం లేకుండా ఉంది. ఎన్నికలలో రిజర్వేషన్లు పెట్టినప్పటికి ఆర్థికంగా సమాన హక్కులు లేనంతకాలం, వైజ్ఞానికంగా సమానంగా రానంతకాలం, రాజ్యాధికారంలో సమానం చేయడం కానే కాదు. వారిని మైనార్టీగా పెట్టి ఇష్టమైన వారిని అక్కడ కూర్చోబెట్టి పెత్తనం చేయడానికి దారి తీసే విధానం తప్ప మరేమీ కాదు. ఏకసభ్య నియోజక వర్గాలలో సగం మంది వోటర్లు పాల్గొన్నప్పటికి నాలుగవ వంతు వోట్లు వచ్చిన వారు కూడా గెలుస్తారు. ఒకప్పుడు డిపాజిట్ పోయే పరిస్థితిలో ఉన్న వాడు కూడా గెలుస్తాడు. పది వోట్లు ఎక్కువగా వచ్చాయి కనుక గెలిచాను అని చెప్పుకునే పద్ధతిలో దేశ ప్రజల ఐక్యతకు దారి తీయదు. ఆర్థికంగా సమానంగా చేయడానికి కొన్ని సంవత్సరాలు పట్టినప్పటికి ఈ లోపల వారికి హక్కులు కావాలంటే ఇతరులతో కలిసి పని చేయాలంటే రిజర్వేషను పద్ధతి కాకుండా దామాషా పద్ధతి తప్ప మరొక మార్గం లేదు. హరిజన వోట్లు హరిజనులకు అనే పద్ధతి కాకుండా హరిజనులలో

బాగా పని చేసే వారికి హరిజనులే కాకుండా ఇతర కులాల వారు కూడా బలపరిచేట్లు పై కులాలలో పెత్తనం చేసే వారికి వ్యతిరేకంగా పోరాటం చేయాలంటే ప్రపోర్షనల్ రిప్రజెంటేషను దానికి దారి తీస్తుంది తప్ప దనివల్ల కాని దీనిని తాత్కాలికమైన పద్ధతిగా మేము అంగీకరించినప్పటికి సమస్య పరిష్కారానికి ఇది ఉపయోగపడదు. పెత్తనం చేస్తున్న పై కులాల వారు కాని వారిలో డబ్బున్న వారు కాని దీనిని చేస్తున్నారు. దీనిని ఎదుర్కోవాలంటే పేద వారైనా అన్ని కులాల వారు, అన్ని కులాలలోని పేదవారు కలిసి పోరాడితేనే వస్తుంది. దామాషా వోటింగు దీనికి మార్గం కాని ప్రస్తుతం ఉన్న పద్ధతి కాదు. నేటి రాజకీయాల గురించి నేను మరొక ప్రశ్న వేయక తప్పదు. ఇటువంటి మౌలికమైన మార్పులు కాంగ్రేసు ప్రభుత్వం 30 సంవత్సరాలుగా ఎందుకు చేయలేదు? జనతా పార్టీ కూడా మూడు సంవత్సరాలు అధికారంలో ఉంది. రాజ్యసభ ప్రోసి వేసినప్పటికి వారికి మూడింట రెండు వంతుల మెజార్టీ ఉంది. రాజ్యాంగ చట్టంలో మౌలికమైన మార్పు తెచ్చి ఈ రిజర్వేషన్లు 10 సంవత్సరాల తరువాత రాకుండా జనతా పార్టీ ఐనా చేయవచ్చును. కాని చేయలేదు. అనుకోకుండా పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పుడు ఆఖరు క్షణంలో జనవరి 25తో రిజర్వేషన్ల పరిమితి ముగుస్తుంది కనుక ఎన్నికల ఎత్తుగడగా త్వరగా ఎన్నికలు ముగించుకున్నారు. పార్లమెంటు ఎన్నికలైనా బు. జనవరి 25 లోపల ఏమీ మార్పు చేయకపోతే రిజర్వేషన్లు పోతాయి. అందువల్ల ఈ బిల్లు హరిజనులకు గిరిజనులకు మేలు చేయడానికి తెచ్చాం అంటున్నారు. ఈ బిల్లును ప్రతిపక్షాల వారు కూడా లోక్‌సభలోను రాజ్యసభలోను ఆమోదించారు. సెంట్రల్లీ ఎడ్మినిస్టర్డు ప్రాంతాలు కాకుండా దేశంలోని మొత్తం రాష్ట్రాలలోని శాసన సభలలో సగంసభలైనా ఈ బిల్లును ఆమోదిస్తేనే రిజర్వేషన్లుపొడిగించబడుతాయని ముఖ్య మంత్రిగారు అన్నారు. నిజమే. ఈ బిల్లును ఏ శాసన సభలో పెట్టినప్పటికి ఏ పార్టీ ఐనా అమోదిస్తుందే కాని వ్యతిరేకించదు. కాని ఇంత హడావుడి ఎందుకు ? ఇంత తర్జన భర్జన ఎందుకు ? ఆదుర్దాగా వెన్వెంటనే చేయాలి అనడం ఎందుకు ? మూడు సంవత్సరాలు అధికారంలో ఉన్న జనతా పార్టీ చేయలేదు. 30 సంవత్సరాలుగా ఉన్న కాంగ్రెసు చేయలేదు. 1977 తరువాత రాజ్యాంగ సవరణ వచ్చింది. అప్పుడు కూడా ఆలోచించలేదు. ఈ రోజున కాంగ్రెసు-ఐ అధికారంలోనికి వచ్చిన తరువాత వెన్వెంటనే పాస్ చేయాలి అంటున్నారు. నాకు అభ్యంతరంలేదు. ఇప్పటికైనాపాస్ చేస్తున్నందుకు అభినందిస్తున్నానుకాని ఈ రోజున ఉన్న ఆలోచన ఏమిటి ? బహిరంగంగానే ప్రముఖనాయకులు చెబుతున్న మాట ఏమిటి ? పార్లమెంటు ఎన్నికలలో ప్రతిపక్షాలు ఓడిపోయాయి. అందువల్ల వారికి రాజ్యాధికారం చేసే అర్హత లేదని ఆయా రాష్ట్ర శాసన సభలను రద్దు చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. శాంతి భద్రతల పరిస్థితి క్షీణించిందనో ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకున్నావనో చెప్పి ప్రెశిడెంటు శాసన సభలను రద్దు చేయవచ్చు. ఈ ఎన్నికలు ఎంత ప్రజాస్వామికంగా జరిగాయో మాకూ అనుభవం ఉంది. గవర్నరు ఉపన్యాసం పై జరిగే చర్చలలో మా అనుభవం ఏమిటో

చెబుతాము. ఈ బిల్లును వెన్వెంటనే తీసుకురావడం ఎందుకంటే 50 శాతం రాష్ట్రాలలో ప్రజల చేత ఎన్నుకోబడిన, తమ చెప్పుచేతలలో లేని ప్రభుత్వాలను రద్దు చేసి తమకు అనుకూలమైన ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవాలి. అందుకు వాటికి ఎన్నికలు పెట్టాలని చూస్తున్నారు. శాంతి భద్రతలు లేవంటారు. ప్రజలు విశ్వాసం పోగొట్టుకున్నారు అంటారు. ఎన్నికలు పెడతాం అంటారు. మొత్తం ఎన్నికలలో 57 శాతం కంటే వోట్లు పోల్ కావు. అందులో 43 మంది వోటు వేస్తే నెగ్గుతారు. అటువంటిది ప్రజల విశ్వాసం ఉన్న పార్టీయేనా ? మొత్తం వోటర్లలో 27 శాతం మాత్రమే ఇందిరాగాంధీకి వోటిచ్చారు. కాంగ్రెసు-ఐ 43 శాతం వోట్లు వస్తే పోలైన వాటిలో ప్రతిపక్షాలన్నింటికి కలిపి 47-48 శాతం వచ్చాయి. మొత్తం వోట్లలో 25 శాతం ప్రతిపక్షాలకు వచ్చాయి. మేము ప్రజల విశ్వాసం చూరగొన్నాం కనుక మీకు ప్రజల విశ్వాసం లేదు కనుక శాసన సభలు రద్దు చేస్తాం అంటే వచ్చిన వోట్ల బట్టి అటువంటిది కనబడదు. కాని ఈ రాజ్యాంగ సవరణ బిల్లు ఉద్దేశం అదే. హరిజనులను గిరిజనులను ఉద్ధరిస్తామని చెబుతూ రిజర్వేషన్లు ఉండాలని చెబుతూ ఈ బిల్లును తర్వగా పాస్ చేయించుకుని తమ చెప్పు చేతలలో లేని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి అక్కడ శాసన సభలకు ఎన్నికలు పెట్టి తరువాత రాజ్య సభలో తమకున్న మైనార్టీని మెజార్టీ చేసుకోడానికి ఆలోచనలు చేస్తున్నారు. వారికి అటువంటి ఆలోచన ఉన్నప్పుడు వారు చేయవలసిన పని ఏమిటంటే అటువంటి డొంక తిరుగుడు పద్ధతి కాకుండా రాజ్యాంగ చట్టంలోనే మార్పు తీసుకురండి పార్లమెంటుకు ఎన్నికలు జరిగినప్పుడే రాష్ట్ర శాసన సభలకు కూడా ఎన్నికలు జరగాలి. అప్పుడే పంచాయతీలకు పంచాయతీ సమితులకు ఎన్నికలు జరగాలి. ఒకే పర్యాయం ఆ విధంగా ఎన్నికలు జరిపితే ప్రజల అభీష్టం ప్రకారం ఢిల్లీలోను రాష్ట్రాలలోను మాత్రమే కాక జిల్లా పరిషత్తులలోను సమితులలోను పంచాయతీలలోను ఒకే పార్టీ ప్రభుత్వంలో ఉంటుంది.

10-40 a. m. వారే దేశాన్ని ఉద్ధరిస్తారని రాజ్యాంగ చట్టమునకు మార్పు తీసుకువస్తే మంచిది. ఆ విధంగా కాకుండా వక్రమార్గాల ద్వారా పోయే పరిస్థితి వుంటే ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకించకతప్పదు. 1977 లో జనతా పార్టీ చేసినది కదా అంటారు. చేసినమాట వాస్తవమే. ఎమెర్జన్సీ టైములో 5 సంవత్సరాల కంటె ఎక్కువ కాలానికి పొడిగించినప్పుడు వాటిని రద్దు చేయాలన్నాం. ఒరిస్సా, యు పి.లలో 5 సంవత్సరాలు పూర్తి కాకపోయినా రద్దు చేయడం జరిగిందను కోండి. అక్కడ కూడ వచ్చిన ఓట్లనుబట్టి చూస్తే వారు అధికారమును కోల్పోయారు. రాష్ట్రాలలో తీవ్రమైన గందరగోళ పరిస్థితులు ఏర్పడితే తప్ప రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయకూడదు. రాజ్యాంగ చట్టము పరిపాలన చేయకపోతే ఇండియానంతా ఏకం చేసి పరిపాలించే హక్కు కేంద్రానికి వుంది. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసినపుడు 6 వారాలలోగా ఎన్నికలు పెట్టాలని మేము చెబితే అనాడు కాంగ్రెస్-ఐ, జనతా, కాంగ్రెస్-ఎస్, ఇపుడు అర్స్-అనుకోండి. అన్నీ కలిపి మా సలహాను త్రోసిపారవేసాయి. అందరం ప్రజల దగ్గరకు పోదాం.

ప్రజలు ఓటు చేస్తారు. ఇతర పార్టీలతో పాటు మేము కూడ దెబ్బలు తింటాం. 11 రాష్ట్రాలలో ఎన్నికలు కావాలి కాబట్టి దీనిని తొందరగా ఆమోదించాలి. తీసుకువస్తున్నారు కాని మరొకటి కాదు ఇదిస్పష్టముగా చెప్పవలసి వుంటుంది. మేము బిల్లుకు వ్యతిరేకము కాదు. పాస్ చేస్తాము ప్రభుత్వం అసలు విషయాలను బట్టబయలు చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— ఇతర స్పీకర్స్ వున్నారు మీరు తొందరగా పూర్తి చేయడం మంచిది.

శ్రీ పి. సుందరయ్య:— టైము లేదని 40 రోజులు దీనినే తీసుకొనలేము.

మిస్టర్ స్పీకర్ : — దీని తరువాత గవర్నరుగారి ప్రసంగానికి అభివందనలు తెల్పే తీర్మానము వుంది. 2 నిమిషాలలో ముగించండి.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—శాంతిభద్రతలు లేని రాష్ట్రప్రభుత్వాలను రద్దు చేస్తామని సంజయ గాంధీ చెప్పారు. ఈ రాష్ట్రప్రభుత్వం వుంటుందో లేదో, వారిని మాట్లాడనీయండి.

శ్రీ పి. సుందరయ్య:— శాసన సభ రద్దు అవుతుందా, వుంటుందా అనేది కాదు సమస్య. రద్దు అయితే కానివ్వండి. వుంటే వుండనివ్వండి శాసన సభలు అనే పేరుతో నియంతృత్వము వచ్చినా యిష్టమే లేకపోయినా యిక్కడ బ్రతక వలసివస్తుంది. శాసన సభ వుంటుందా లేదా అనేది చిన్న సమస్య. దేశమంతా శాసన సభలను రద్దు చేస్తున్నా యిక్కడ ఎందుకు రద్దు చేయాలి? మెజారిటీ వున్న వారి పార్టీ రక్షించుకొంటుంది.

శ్రీ కె. వెంకట్రామయ్య (గుత్తి):— జనతాపార్టీ 1977లో ఒక్క కలం పోటుతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసింది.

శ్రీ పి సుందరయ్య:—ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతునప్పుడు అధికార పార్టీ సభ్యులు అభ్యంతరాలు చెబితే వారు మాట్లాడుతున్నపుడు మా పార్టీల సభ్యులు అభ్యంతరాలు లేవతీస్తే మేము ఏమీ కంట్రోల్ చేయలేము. 40 నిముషాలు అయింది, యింక మీరు ముగించండి అని మీరు అంటున్నారు. ఇంకొక 10 నిమిషాల టైము యివ్వాలని నేను అంటున్నాను. మీకు తోడుగా వారు లేచి మాట్లాడడం సబబుకాదు. వారు 250 మంది లేచి అల్లరి చేయడం మొదలు పెడితే మంచిది కాదు. అల్లరి చేయవలసిన అవసరం ఏమి వుంది. అక్కడ వుండడం వారికి యిష్టము లేకపోతే అవతల లాబీ వుంది. అక్కడకు పోయి యితర పనులు చూసుకొనవచ్చు. ఈ విధంగా అడ్డు వస్తే ఈ శాసన సభ వ్యవహారాలు నడవడం కష్టమవుతుంది.

మిస్టర్ స్పీకర్ : — చాలమంది సభ్యులు వున్నారు బి.ఎ.సి.లో అనుకొన్నాం కదా,

శ్రీ పి. సుందరయ్య:— ఈ రోజు అంతా దీనిని చర్చించడం మంచిది. ఒకరికి 10 మంది అదేరకంగా చెబితే కొంతవరకయినా మేము చెప్పింది వినపడుతుంది. ఈ బిల్లుకు సంబంధించిన సమస్యను పరిష్కరించకపోయినా రాష్ట్ర శాసనసభలను రద్దు చేయాలనుకొంటున్నారు. కాబట్టి మార్చి నెలలో రాజ్య సభ సభ్యుల ఎన్నికలు అయ్యేవరకు ఈ తీర్మానమును పాస్ చేయడం వాయిదా వేసుకొని, రాజ్య సభ ఎన్నికల తరువాత ఆమె ఏమి చేస్తే దాని విషయం చూద్దాములే అనేదానికి తయారైనపుడు పరిస్థితి ఏమిటి? ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను రద్దు చేస్తే దేశములో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి స్వస్తి చెప్పడమే జరుగుతుంది.

శ్రీ పి వెంకటరావు: —1977 లో ఏమి జరిగింది?

శ్రీ పి. సుందరయ్య:—1977 లో ఏమి జరిగింది, 1975 లో ఏమి జరిగిందీ అందరకూ తెలుసు 1975 లో జైల్స్‌లో పెట్టి ఏమి చేసినది తెలుసు. 1947 వరకు పోతే యింకా బాగుంటుంది. అందుచేత ఈ రిజర్వేషన్ బిల్లు అసలు సమస్యను పరిష్కారం చేయదు. మౌలికమైన మార్పు తీసుకురావాలి. ప్రస్తుతానికి హరిజనులకు, గిరిజనులకు ఏమేరకు మేలు జరిగితే ఆ మేరకు దీనిని బలపరుస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసే తప్పుడు పద్ధతులను మానుకోవాలని, లేకపోతే ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకు పోయే పరిస్థితి లేకుండా చేస్తారని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, చాల భాగము సుందరయ్య గారు చెప్పారు. 45 వ రాజ్యాంగ సవరణ యిది. మొన్నటి పార్లమెంటు ఎన్నికలలో మూడింట రెండు వంతుల అత్యధిక మెజారిటీని సంపాదించి అధికారాన్ని చేపట్టిన తరువాత ఈ రిజర్వేషన్స్ మరొక 10 సంవత్సరాలు పొడిగించాలని 30 సంవత్సరాలు 40 సంవత్సరాలు అని చేయాలని ప్రతిపాదన పెట్టారు. ఈ రాజ్యాంగ సవరణను పార్లమెంటు ఆమోదించింది. స్టేటుమెంటు ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో హోమ్ మంత్రి జైల్ సింగ్ గారు చెప్పిన ఒక వాక్యాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. "Although the Scheduled Castes and the Scheduled Tribes have made considerable progress in the last thirty years, the reasons which weighed with the Constituent Assembly in making provisions with regard to the aforesaid reservation of seats
10–30 a.m. and nomination of member, have not ceased to exist. It is therefore, proposed to continue the reserva ion" కన్సిడరబుల్ ఎక్స్‌టెంటు వరకు అన్నారు. గణనీయమైనటువంటి మోతాదులో హరిజన గిరిజన అభ్యుదయం జరిగిందని యీనాడు కేంద్రములో పరిపాలన చేస్తున్నటువంటి ఇందిరాగాంధీ ప్రభుత్వము యీ మాటలు మళ్లీ స్పష్టంగా చెబుతున్నది. హరిజన గిరిజన అభివృద్ధి 30 సంవత్సరాలలో గణనీయముగా జరిగింది గాబట్టి యింకా పది

సంవత్సరాలు పొడిగిస్తే సంపూర్ణం అవుతుంది అనే దృక్పథముతో యీ కానిస్టిట్యూషను సవరణను తీసుకువచ్చి హరిజన గిరిజన బలహీనవర్గాలకు లాంఛనప్రాయమైన రిజర్వేషను ఎర చూపిస్తున్నారు గాని వారి మౌలికమైన సమస్యలను పరిష్కారం చేసే బాధ్యతను వహించి దానికి అవసరమైన రాజ్యాంగ సవరణలను యీ ప్రభుత్వం తలపెడుతుందని వారు చెప్పిన రీజన్స్‌లో స్పష్టంగా లేదు. 30 సంవత్సరాలుగా ఏ వైఖరిలో, ఏ పంథాలలో వెళ్లారో అదే వైఖరిలో అదే పంథాలలో యీ పది సంవత్సరాలు ప్రయాణం చేసి మళ్లీ పది సంవత్సరాలు పొడిగిస్తామని తప్ప సమూలంగా యీ బలహీనవర్గాల చీకటిని తొలగిస్తామనే చిత్తశుద్ధి వున్నట్లు కన్పించడంలేదు. ఈ బిల్లును మేము సంపూర్ణంగా ఆమోదిస్తాము. అమలు పర్చాలి. కాని హరిజన గిరిజన క్రిస్టియన్ మతాలకు రిజర్వేషను పెట్టి వారి సమస్యలు పరిష్కారం చేస్తామనే సిద్ధాంతాన్ని అవలంభించి యీ పరిపాలకులు 62 కోట్ల అశేష ప్రజానీకాన్ని మోసం చేయడానికి వక్రి మార్గాలు పట్టించడానికి స్వార్థపర ధనార్జనులకు, పెట్టుబడిదారులకు, భూస్వామ్యవర్గాల వారికి పెత్తందార్లకు అధికారాలు కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు గాని చిత్తశుద్ధి లేదు అని నిర్ద్వంద్వంగా మనవి చేస్తున్నాను. పరిష్కార మార్గం వుంది. 10 సంవత్సరాలు అంటున్నారు. ప్రతిపక్షాల తరఫున చెప్పడానికి నాకు అధికారం లేదు గాని నా పార్టీ తరఫున ఛాలెంజి చేస్తున్నాను. పది సంవత్సరాలు మాకు అధికారం యివ్వండి. మీకు అధికారం తప్ప ప్రజా సమస్యలు అక్కర లేవు. అధికారాన్ని అధికారము కొరకే వాడుకొంటున్నారు. స్వార్థపరులను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని అధి రాన్ని సద్వినియోగం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వుపయోగిస్తున్నారా అని ప్రశ్నిస్తున్నాను ఇంకొక రాజ్యాంగ సవరణ తీసుకురండి. భూసంస్కరణ చట్టాలు తెచ్చామన్నారు ఇప్పుడు మాట్లాడగలుగుతున్నారా? నోరు వస్తుందా? 20 లక్షలు పంపిణి చేస్తామని 20 వేలు, లక్ష పంపిణి చేయకుండా కోర్టులలో వున్నాయి. మాకు చేత కాదు వీలు లేదని మాట్లాడితే ఏమిటి లాభం? అధికారములో మీరు యింకా 50 ఏండ్లు వుండండి. కాని మీరు ప్రజల మౌలిక సమస్యలను పరిష్కారం చేయనందుకు మిమ్ములను చరిత్ర మన్నించదు, రానున్న తరాలు మన్నించవు, మీరు చేస్తున్న కార్యక్రమాలను వారు బేరీజు వేస్తారు. ఇంకొక రాజ్యాంగ సవరణ తీసుకురాకూడదా? భూసంస్కరణ చట్టాలు, హరిజన గిరిజనులకు యిండ్లస్థలాలు యిచ్చే చట్టాలు, వ్యవసాయ కార్మికులకు, చేనేత పారిశ్రామికులకు యితర పారిశ్రామికులకు యివ్వడానికి కనీస వేతనాల చట్టాలను రాజ్యాంగబద్ధంగా కోర్టులలో ప్రశ్నించడానికి లేని విధంగా అమలుపరచడానికి వీలుండే పద్ధతిలో కొన్ని మానాలలో మంచి ఫలితాలు వస్తాయనే దానినిగురించి ఆ దిశలో ఎందుకు ఆలోచించకూడదు? మనం చేస్తున్న చట్టాలు ఆచరణలోకి రావాలి. హరిజనుల పేరు పెట్టుకొని, ఆర్థికంగా వెనుకబడినవారి పేరు పెట్టుకొని కోర్టులలో నీరు కారిపోయే చట్టాలను తీసుకువస్తామనే పద్ధతిలో పోతే ప్రజల అభిమానాన్ని ప్రజల విశ్వాసాన్ని మీరు దుర్వినియోగం చేసినట్లు అవుతుంది తప్ప న్యాయం

చేసినట్లు కాదు. ఆర్థిక మౌలికమైనటువంటి మార్పుల మీద ఆధారపడి వుంది. యీ సమాజం అని కాక కలేల్కర్ కమీషను చెప్పింది. ఈ కుల మతాలకు రిజర్వేషన్లు పెట్టడం వల్ల దేశ సమస్యలు పరిష్కారం కావు అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు వస్తేనే తప్ప యీ సంఘం మారదు. ఈ వర్ణ సమాజం మారదు. హిందూ ధర్మం ద్వారా కులమత తత్వం సిద్ధాంతం వున్నప్పుడు ఎందుకు మౌలికంగా ఆర్థిక పునాదులను మార్చడానికి ప్రయత్నం చేయడం లేదు. అది తెలియకనా? తెలుసు. అనేక శాస్త్రవేత్తలు వున్నారు. సాంఘిక, సామాజిక శాస్త్రవేత్తలు అనేకులు సలహాలు యిచ్చారు. మొదటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నాయి. మధ్యలో జనతా ప్రభుత్వం వచ్చింది, పోయింది, అందులో నుండి యిందులోకి వచ్చారు, యిందులో నుండి మళ్లి అందులోకి పోయారు. మీరు అంతా ఒకే సిద్ధాంతానికి కట్టుబడ్డారు. సాంఘికంగా ఆర్థికంగా మార్పులు తీసుకువస్తామని చట్టాలను నామమాత్రంగా చేసి ఆచరణలో అమలు జరచకుంటే సాంఘికంగా సాంస్కృతికంగా నాగరికతలో మార్పులు వస్తాయనుకుంటే అది నిజమైనటువంటి ట్రీట్‌మెంట్ కాదు. మళ్లీ యింకొక పది 20 సంవత్సరాలు కావాలంటారు. కాంగ్రెస్‌లో వున్న కొంత మందికి నా మీద ఆగ్రహం వస్తున్నది. చాలా వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. కోట్ల మంది ప్రజలు హృదయపూర్వకంగా ఏ సిద్ధాంతాన్ని, ఆదర్శాన్ని, ఆకాంక్షను మనస్సులో పెట్టుకొని మిమ్ములను అధికారంలోకి పంపించారో వారివైపు చూడండి, వారి ఆకాంక్షలను గుర్తించండి. గుర్తించి అనేక సాంఘిక ఆర్థిక సంస్కరణలకు సంబంధించిన చట్టాలను రాజ్యాంగబద్ధంగా కోర్టులలో ప్రశ్నించకుండా ఆచరణలో జాప్యం కాకుండా తొందరగా ప్రయోజనాలు దేశానికి అందే విధంగా అమలు జరచడానికి వీలుండే విధంగా తీసుకురావడానికి ప్రయత్నం చేయండి. ఆ ప్రయత్నాలలో మేము సహకరిస్తాం. కాని ఆ ప్రయోజనాన్ని లాంఛనప్రాయంగా పెట్టి ఆచరణలో తిరిగి భూస్వామ్య, పెట్టుబడిదారీ దోపిడివర్గాలకు సంపూర్ణ స్వేచ్ఛ యిచ్చే సందర్భాలు వున్నప్పుడు అసమానతలను అట్లాగే సాగించే పద్ధతిలో అది ఎన్నడు అంతం కాని పద్ధతిలో మీరు చేస్తున్నారు. మీరు అధికారాన్ని కేవలం అధికారం కొరకు తప్ప ప్రజా సేవకు ప్రజాసమస్యల పరిష్కారానికి వుపయోగించడం లేదు. కాదని నిరూపించండి, చేసి చూపించండి, ఆ నాడు నోరు విప్పము, ధన్యవాదాలు తెలుపుతాము మీకు మూడింట రెండు వంతుల మెజారిటీ పార్లమెంటులో వచ్చింది. దానిని సద్వినియోగం చేయండి బలహీనవర్గాల మేలుకు కారణమైనటువంటి వ్యవస్థాపూర్వకమైన మార్పులు తీసుకువచ్చి రాజ్యాంగబద్ధంగా కోర్టులోకి పోకుండా అమలు జరిచే పద్ధతిలో అతివాద శక్తులతో ప్రజా కమిటీల ద్వారా అమలు జరిపి వచ్చే పది సంవత్సరాలలో మళ్ళీ తిరిగి పొడిగించకుండా మౌలికమైనటువంటి మార్పులు తీసుకువస్తామనే ఆత్మవిశ్వాసముతో పని చేయండి. ఇందులో జైలుసింగ్ గారు చెప్పినట్లు గణనీయమైన మార్పులు ఎక్కడ వచ్చినవి? కొంత మంది హరిజనులలో బ్యూరోక్రెట్స్‌గా తయారు అయినారు. హరిజన గిరిజనులలో కొంత మంది ఎం ఎల్ ఎలు, సమితి అధ్యక్షులు అయినారు. కొంత మందే పెద్ద పెద్ద మేడలు

మిద్దెలు కట్టారు, కొంత మంది నాయకులు అయ్యారు, భూస్వాములు, పెట్టుబడి దారులు అయ్యారు, మమ్మలను రానివ్వడం లేదని మిగతా హరిజనులు అంటున్నారు. ఒక హరిజనుడు యింకొక హరిజన నాయకుడి వద్దకు వెళ్లి కూపన్ కావాలంటే, ఏమిరా, నీవు కూడా చాయ్ తాగుతావా, నీకు చక్కెర కావాలా అన్నాడు. ఈ పద్ధతిలో హరిజనులకు. దళిత వర్గాలకు, బలహీనవర్గాలకు అభివృద్ధి సాగిపోతున్నది. అందుకని నిజమైన ఆర్థిక సమానత్వం తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి. కాబట్టి ఈ పరిస్థితులలో మీరు అటువంటి చర్యలు తీసుకుంటే తప్ప దేశం బాగుపడదు. అటువంటి మౌలికమైన చర్యకోసం ఆర్థిక పునాదులు మారిస్తే తప్ప ఈ బలహీనత పోదని మనవిచేస్తూ ఈ రాజ్యాంగ సవరణను బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—అధ్యక్షా, హరిజనులకు, గిరిజనులకు ప్రత్యేక అవకాశాలు ఉండాలన్న సూత్రం మీద ఈ దేశంలో ఎవరూ భిన్నాభిప్రాయం ప్రకటించలేరు. ఇప్పుడున్న రాజకీయ, ప్రజాస్వామ్య పద్ధతులలో, వయోజన ఓటింగు పద్ధతులలో మనసులో ఎంత అసంతృప్తి ఉన్నా, ఆతృత ఉన్నా మేము 11–00 a.m.
హరిజనోద్ధారకులం అని చెప్పడం జరుగుతున్నది. దీనిని ఎవరూ వ్యతిరేకించరని తమకందరికి తెలుసు. ఈ ఆబ్జెక్ట్సులో వ్రాసిన సంగతి పరిశీలిస్తే తెలుస్తుంది, "Although the Scheduled Castes and Scheduled Tribes have made considerable progress." అని అన్నారు. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు ఏమైనా చెప్పారేమోనని తెలుసుకుందామని సుందరయ్యగారిని అడిగాము. ఆ మాటలేమీ రాలేదని వారు చెప్పారు. దీనివల్ల రాజకీయంగా హరిజనులకు రక్షకులుగా ఉన్నామన్న విషయం తెలుస్తున్నది. జనవరి 6వ తేదీన పోలింగు డేట్‌గా నిర్ణయించడానికి కారణం ఒకటి ఉంది. రాజ్యాంగ చట్టంలో హరిజనులకు గిరిజనులకు ప్రత్యేక వసతులు ఫిబ్రవరి 25వ తేదీతో గడువు పూర్తి అవుతున్నది కనుక, వీటిని పొడిగించడమనేది లోక్‌సభ ద్వారా జరగాలి కనుక, ఆర్డినెన్సు ద్వారా జరిగినా లోక్‌సభ చట్టం చేయాలి కనుక, దానికి వీలుగా జనవరి 6వ తేదీన ఎలక్షన్సు జరుపుటకు నిర్ణయించిన సంగతి మనకు తెలుసు. దీనికి సమాధానం ఏమిటో చెప్పరు. "The reasons which weighed with the Constituent Assembly in making provisions with regard to the aforesaid reservations of seats and nominations of members have not ceased to exist." అని ఒప్పుకుంటున్నారు. స్వాతంత్రం వచ్చి 23 సంవత్సరాలు అయినా వారు అభివృద్ధి కాలేదని మేము అంగీకరిస్తున్నామని ఈ గడువు పొడిగించడం జరిగింది. కేంద్రంలో తాత్కాలికంగా జనతా పార్టీ 2½ సంవత్సరాలు పరిపాలన చేసింది. ఈ మొత్తం 33 సంవత్సరాలు పరిపాలనలో 3 సంవత్సరాలు తీసివేస్తే 30 సంవత్సరాలు కాంగ్రెస్‌వారు పరిపాలించారు. ఈ 30 సంవత్సరాలలో సాంఘిక, ఆర్థికాభ్యున్నతికి, హరిజనులు సమాజంలో సమానత్వం సాధించడానికి ఏమి చేసారు ? అది విఫలం అయింది. ఈ 30 సంవత్సరాలలో మేము ఏమీ సాధించలేక పోయాము. ఇంకొక 10 సంవత్సరాలు గడువు ఇమ్మని ఇప్పుడు

అడుగుతున్నారు. ఈ గడువులో అయినా చేస్తామని ఒక్క మాట కూడా చెప్ప లేదు. ఇది అంతా రాజకీయ ఎత్తుగడ. సాంఘిక సమానత్వం గురించి మాట్లాడుతున్నారని శ్రీ రాజేశ్వరరావుగారు అంటున్నారు. అది ఆచరణలో లేదని శ్రీ రాజేశ్వర రావుగారు కూడా గుర్తించి ఉంటారని నా నమ్మకం. ఈనాడు కడుతున్న కాలనీలు చూడండి. హరిజనులకు కాలనీలు వేరు, మాదిగలకు కాలనీలు వేరు. వారికి ఊరి బైట వేరు వేరుగా కడుతున్నారు. సమాజంలో వారు సాంఘికంగా సాధించడానికి అవకాశం ఉండకూడదనే ఉద్దేశంతో ఆ విధంగా చేస్తున్నారు. లేకపోతే ఊరి బైట వేరువేరుగా ఎందుకు కడుతున్నారు అనేది మనం ఆలోచించాలి. ఇది వారు చిత్తశుద్ధితో చేస్తున్న పనా? హరిజన సోదరులు కొంతమంది శాసన సభ్యులుగాను, పార్లమెంటు సభ్యులుగాను ఉండవచ్చు. కొంత మంది గ్రాడ్యుయేట్సు, ఐ. ఎ. ఎస్. అధికారులు సెక్రటేరియట్‌లో ఉండవచ్చు కాని నేను హరిజన నాయకులకు ఒక విషయం మనవిచేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చి ఈనాటికి 33 సంవత్సరాలు అయింది. అయినా ఈనాటికి హరిజనులలో కాని, మాదిగలలో కాని నూటికి 80 మంది ఎక్కడో మారుమూల గుడిసెలలో, ఆర్థాకలితో మలమల మాడిపోతూ నవనాగరికతకు దూరంగా ఉన్న సంగతి అర్థం చేసుకోవాలి. ఈ రాజకీయ రక్షణలు కొంతమంది వ్యక్తులకు ఉపయోగ పడతాయి తప్ప అందరికీ ఉపయోగపడవు. కాబట్టి హరిజనులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు, బలహీన వర్గాల వారందరూ సమిష్టిగా ఒక తాటి మీద నిలబడే సమయం వచ్చినప్పుడు వారు అభివృద్ధి కావడానికి అవకాశం ఉంటుంది. ఈ రిజర్వేషన్సు అనేవి రాజకీయ దోపిడికి పనికి వస్తున్నాయి తప్ప అభివృద్ధి సాధించడం లేదు. వారు అభివృద్ధి సాధించడం లేదని చెబితే శ్రీ జనార్దన రెడ్డిగారు చిరునవ్వుతో అంగీకరించక తప్పదు. ఇప్పుడు ఈ రిజర్వేషను పొడిగింపు అనేది ఎవరికి అభ్యంతరం లేదు. ఎప్పటికైనా మీ అంతట మీరే ఈ రక్షణలు ఆపుచేయాలని చెప్పే పరిస్థితి వస్తుందా? దేశంలో హరిజన, గిరిజన, తదితరులలో చదువు ఉండి రాజకీయపరిజ్ఞానం ఉన్నవారు చాలామంది ఉన్నారు. అయినా వారికి విడదీసి కాలనీలు ఎందుకు కడుతున్నారు? ఈ సెగ్రిగేషన్ అనేది రాజకీయంగా కుట్ర జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. ఇది జరుగకూడదని మనవిచేస్తున్నాను. ఈ రాజ్యాంగాన్ని నిర్వచించిన వారిలో అంబేద్కర్ గారు ఒకరు. ఆర్టికల్ 334లో షల్ అనే పదము వాడడంవల్ల చేయక తప్పదు కనుక చేస్తున్నారు. ఇప్పుడు మనోఃవాక్కాయ కర్మ ప్రకారం వారి అభివృద్ధిని కోరడం లేదని కనిపిస్తున్నది. ఆర్టికల్ 340 చూడండి.

"The President may appoint a Commission for every socially and educationally backward class." అని అన్నారు. కమీషను వేసారు. కమీషను రిపోర్టు వచ్చింది. 1954లో ఆ రిపోర్టు వచ్చింది. ఇప్పటికి 26 సంవత్సరాలు అయింది. కాని అది ఇంతవరకు లోక్‌సభ వెలుగు చూడకుండా చిత్తు కాగితాల బుట్టలో తొక్కివేసారు. ఆ ఆర్టికల్‌లో మె అనే పదం ఉండడంవల్ల

ఇటువంటి ఘోరం చేస్తున్నారు. బ్యాక్‌వర్డు క్లాసెస్ జాబితాలు చట్టబద్ధంగా ఉండాలా, అక్కరలేదా అనే విషయంలో మొట్టమొదట రాజ్యాంగ సవరణ జరిగింది.

ఇది 1954లోనే జరిగింది. ఆ నాడు మద్రాసు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి రాజగోపాలాచారి, ఆ నాడు స్వతంత్రం రాకముందు జస్టిస్ పార్టీ పరిపాలనలో ఉన్నప్పుడు ఆర్టికల్ 46 ప్రకారం అప్పుడు ఉన్న బ్యాక్‌వర్డు క్లాసెస్ జాబితా చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పుడు దానిమీద వారు హోం మంత్రితోను వారితోను చర్చించి మద్రాసులో వెనుక బడిన జాబితా చట్టబద్ధం చేయాలని లేకపోతే అక్కడి కాంగ్రెస్ ఉనికికే ప్రమాదమని అప్పీలు చేయడానికి తనకు పర్మిషన్ ఇవ్వమని అడిగి అప్పీలు చేసి బ్యాక్‌వర్డు క్లాసెస్ జాబితాను చట్టబద్ధము చేయించారు. దాని మీదటనే ఆర్టికల్ 4వ క్లాజు ప్రవేశ పెట్టబడింది. ఆ క్లాజు ఈ విధంగా ఉంది:—"Nothing in this Article shall prevent the State from making any provision for the reservation of appointments or posts in favour of any backward class citizens, which, in the opinion of the tate, is not adequately represented in the services under the State." ఈ విధంగా ఆ క్లాజు ప్రవేశపెట్టి బ్యాక్‌వర్డు క్లాసెస్ జాబితాను పునరుద్ధరించడం జరిగింది. దానిలో అంత స్పష్టంగా వ్రాసినప్పటికి 34 సంవత్సరాలు అయినా సర్వీసెస్‌లో బ్యాక్‌వర్డు క్లాసెస్ రిజర్వేషనులు ప్రవేశ పెట్టలేక పోయాము, ఇప్పటికైనా ఆ సదుపాయం చేద్దామని లోక్‌దళ్ ప్రభుత్వం తలబెడితే ఇది విధానానికి సంబంధించింది కాబట్టి తాత్కాలిక గవర్నమెంటు చేయడానికి వీలులేదు అన్నారు. ఇప్పటికైనా ఈ హరిజనులు గిరిజనుల ప్రత్యేక వసతులు ఇంకొక 10 ఏళ్ల పాటు పొడిగించడానికి ప్రభుత్వం చట్టము చేశారు. కాని ఇది ఏదో రాజకీయంగా కొంత లోబరచుకోడానికే ఉపయోగ పడుతుందిగాని వారి సాంఘిక ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి చేసిన ప్రయత్నం కాదని స్పష్టమవుతుంది. ఇది ఏదో కొంత శాసన సభలోను మంత్రి వర్గాలలోను ప్రాతినిధ్యానికి మాత్రం పనికివస్తుందేతప్ప వారికి చేస్తున్నామని ప్రచారం చేసుకోడానికే పనికి వస్తుందిగాని వారి సాంఘిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి పనికి రావటం లేదు అన్నది నగ్నసత్యం. 11-10 a.m

The President may, by order, appoint a Commission consisting of such persons as he thinks fit to investigate the conditions of socially and educationally backward classes within the territory of India and the difficulties under which they labour and to make recommendations as to the steps that should be taken by the Union or any State to remove such difficulties and to improve their conditions and as to the grants that should be made for the purpose by the Union or any State and the conditions subject to which such grants should be made, and the order appointing such commission shall define the procedure to be followed by the commission.

(Smt. M. N. Vijayalaxmi in the Chair).

ఇప్పటికైన దీనిలో ఒక్క మే అనే శబ్దము ఉపయోగించడంలో అది ఇష్టమైతే చేస్తాము లేకపోతే లేదు అన్నట్లు వుంది. ప్రభుత్వం నిజంగా చిత్త శుద్ధితో వారి అభివృద్ధిని కోరుతున్నట్లయితే 1951లో కాకా కలేల్కర్ కమిషన్ ఇచ్చిన సిఫారసులను అమలు పర్చండి. ఆ రిపోర్టు వచ్చి ఇప్పటికి 25 సంవత్సరాలు అయింది. ఇప్పుడు మళ్ళీ కొత్త కమిషన్ వేస్తాము అన్నారు, ఆ కొత్త కమిషన్ రిపోర్టు ఎప్పటికి ఇస్తుందో తెలియదు. ఇప్పుడు మళ్ళీ హోం మంత్రిగారు మైనారిటీ కమిషన్ వేస్తాము అన్నారు. మరి ఇప్పుడు ఈ కొత్త కమిషన్ గురించి చెప్పారేగాని బ్యాక్‌వర్డు క్లాసును గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ఇప్పుడు బీహారులో జరుగుతున్న పరిస్థితుల గురించి పత్రికలలో చదువుతున్నాము, అటువంటి పరిస్థితులు ఎవరూ కోరుకోము. కుల మత తత్వాలు ఈనాడు విపరీతంగా ఉన్నాయి ఆ ఆందోళన పరిస్థితులు కేంద్రం కనువిప్పుగా గుర్తించుకోవలసి ఉంటుంది. దేశంలో వెనుకబడిన వర్గాల పరిస్థితి సన్నగిల్లితే శాంతి భద్రతల పరిస్థితి కూడా సన్నగిల్లిపోతుంది ప్రభుత్వం తమ పరిస్థితి సన్నగిల్లకుండా ఉండేందుకే ఈచట్టాన్ని ఉపయోగించుకుంటోంది ఈ చట్టాన్ని తీసుకురావడం కొరకే ఎలక్షన్ను తొందరగా జరుపుకోవలసి వచ్చింది. అంత మాత్రం చేత సరిపోదు. ఆర్థికంగా వెనుకబడిన వారు అనేక మంది ఉన్నారు. అగ్ర కులాలలో కూడా బలహీనులు ఉన్నారు. కాని సాంఘికంగా వెనుకబడిన తరగతులకు ఈ ప్రభుత్వం అడ్డు కల్పిస్తున్నదని మనవిచేస్తున్నాను, దానికి ఒక ఉదాహరణ చెప్పాలి అంటే బ్యాక్‌వర్డు క్లాస్‌కి కేటాయించిన డబ్బులో కొంత భాగం వీకర్ సెక్షన్స్‌కి తదితరులకు ఖర్చు పెట్టడం జరుగుతోంది. అది బ్యాక్‌వర్డు క్లాసెస్‌కి ద్రోహం చేయటం తప్ప మరొకటి కాదు. ఈనాడు ఇటువంటి వెన్నుపోటు చేయడం జరుగుతుంది. గత ఏడాది హాస్టల్సు విషయంలో జరిగిన ఆందోళనకు కారణం ఇదే. గవర్నమెంటు మేనేజి చేసిన హాస్టల్సులోనే తిండికిగాని, ఉండానికిగాని అక్కడ లేవటరీ సదుపాయములుగాని, వసతులు సరిగా లేకపోవడం అవి ఎంతో అనాగరికంగా ఉండడం అటువంటి పరిస్థితులు ఉన్నాయి. అందుచేత ఈ సాంఘికంగా వెనుకబడిన తరగతులకొరకు 340వ సూత్రములో చెప్పిన విధంగా ఆర్టికల్ 15-4 గాని 16-4 గాని చెప్పినట్లు వెంటనే చర్యలు తీసుకొని మీకు నిజంగా బలహీన వర్గాల సముద్ధరణకు మీకు ఉన్న చిత్తశుద్ధిని ఋజువు చేసుకోవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఘట్టం శ్రీరామమూర్తి :— అధ్యక్షా, ఈ సవరణను సమర్థిస్తూ కొద్దిపాటి మాటలు మనవిచేస్తాను. ఆర్థికంగా, సాంఘికంగా, విద్యావిషయకంగా ఇంకా అనేక ఇతర విషయాలుగా వెనుకబడిన వర్గాలను తరగతులను ప్రోత్సహించేందుకు వారి హక్కులను అవకాశాలను బలపరిచేందుకు, అభివృద్ధి పరిచేందుకు సహజంగా కొన్ని చర్యలు తీసుకోవాలని రాజ్యాంగమే నిర్దేశిస్తోంది. దానినే ఇప్పుడు పొడగిస్తున్నాము, మంచిదే. ముప్పయ్యేళ్ళ పాటు ఇది జరిగింది. ఇంకా ఎంత కాలం జరగాలి ? ఇంకో పదేళ్ళ పాటు జరుగుతుంది ప్రస్తుతానికి అంటే ఈపది సంవత్సరాలలో మొత్తం వెనుక బడినతనం పోతుందా ? పోవాలని ఒక నిర్ణయం తీసుకున్నామా ? ఒక శపథం

తీసుకున్నామా? ఇది ఒక టార్గెట్‌గా పెట్టుకున్నామా? ఆ రకంగా తీసుకోవచ్చా దీనిని ? అలా తీసుకోవడానికి వీలులేదు ఇప్పుడు పదేళ్ళు పొడిగించాము, తరువాత ఏమి ? ఏ వెనుకబడినతనమైతే పనికి రాదన్నామో, పోవాలని కోరామో, దానిని ఇంత కాలంలో తీసివేస్తామని నాటినుంచి నేటివరకు చెప్పగల స్థితిలో ఎవరూ లేరు. బాగుంది ఇది. పదేళ్ల టైము ఇస్తే, ఈ పది సంవత్సరాలు మించి పొడిగించవలసిన అవసరం లేనట్లుగానే భావించి, అది గరిష్ట పరిమితిగా తీసుకొని, ఇది ఒక సవాలుగా భావించి, మొత్తం సమస్యను పరిష్కరించి, వెనుకబడినతనం తొలగిస్తాము అనిచెప్పి ఒక పూచీ ఇస్తారా ? ఏమీ లేదు. కాబట్టి రిజర్వేషన్సు దేనికి ? ఉద్యోగాలకు, కొన్ని పదవులకు, శాసనసభలోను, పార్లమెంటులోను సభ్యత్వాలకు, వాళ్లను కొట్టినప్పుడు, తిట్టినప్పుడు అసౌకర్యాలు కలిగినప్పుడు ఈ రిజర్వేషన్సు వాళ్లను ఎలాగా కాపాడవు. ఇతర చట్టాలు కావాలి, ఇతర రక్షణలు కల్పించాలి. హక్కులు కాపాడాలి, ఇది కేవలం ఉద్యోగాలకు మాత్రమే పరిమితం. ఈ ఉద్యోగాలు కూడా హరిజనులకు, గిరిజనులకు ప్రస్తుతం ఉద్దేశించాము. సంతోషం. ఇది అవసరం. చాలావరకు అభివృద్ధి జరిగింది. గడచిన ముప్పయి సంవత్సరాలలో గణనీయమైన అభివృద్ధి సాధించాము అని ఇందులో ఉన్న వాక్యాలు అవి. నిజమే. కాబట్టి ఈ అభివృద్ధి ఫలితంగా వెనుకబడిన తరగతులలో ముందుకు వచ్చిన మనుషులకు, పైకి వచ్చిన వారికి వెనుకబడిన తరగతుల తాలూకు ప్రయోజనాలు ఎందుకు రావాలి ? ఎలాగు కొంత అభివృద్ధి జరిగింది, కొంత మంది పైకి వెళ్లారు కాబట్టి వారికి ఈ హక్కులు తొలగిద్దామా ? ఎవరికి అభివృద్ధి లేదో, వెనకబడి ఉన్నారో వాళ్లకు మాత్రమే దీనిని పరిమితం చేద్దామా? అలా చేయడానికి ఒప్పుకోరు. ఎందుకంటే వీళ్లు వెనుకబడి ఉన్నంత కాలం ఆమీద ఉన్న మనుషులు వీరి వెనుకబడినతనాన్ని చూపిస్తూ ఉంటారు. వీళ్లకు అభివృద్ధి కావాలి కాబట్టి మీరు ఈ హక్కులు ఇవ్వాలి అంటే ఆ వచ్చిన ఫలితాలు ఆ మీద ఉన్న వ్యక్తులు పొందుతూ ఉంటారు. అందుచేత దాదాపు కొంతమంది వెనుకబడినతనం మీద, వెస్టెడ్ ఇంట్రెస్ట్సు, అందులో మీద ఉన్నవారు కూడా డెవలప్ కావలసి ఉంటుంది. కనీసం ఒక ప్రాసెస్ ఏమన్నా ఇనిషియేట్ చేయగలుగుతామా ఎవరైతే ఈ హరిజనులు, గిరిజనులు లేక మొత్తం ఇందులో వచ్చిన అన్ని కులాలలో ముందుకు వచ్చిన మనుషులను మనం ఏరి కేటాయించి, ఆరకంగా కొంత మందిని అభివృద్ధి పరచి మనలోకి కలుపుకుందాము అని చెప్పి నిర్ధారణ చేసి, మిగిలిన సమస్య ఇది అని చూపించి, ఆ సమస్యను ఇంత కాలంలో మేము పరిష్కరిస్తాము అని చేద్దామా ? కానీ ఆ రకంగా చెప్పడానికి ఎవరూ ఒప్పుకోరు. దానికి ఎవరూ పూనుకోరు. ఇందులో బాగుపడ్డ మనిషి కూడా దీనితో ప్రయోజనం పొందాలి అంటారు. ఇంకా మరీ అధ్వాన్నంగా, దరిద్రంగా ఉన్నవాళ్లు ఉన్నప్పుడు మనం వారికి ప్రాధాన్యత ఇవ్వవలసి ఉంటుంది. ఈ రకంగా పొడిగించుకుంటూ పోతున్నంత కాలం ఇది పొడిగించక తప్పదు. పొడిగించి తీరాలి. ఈ సమస్యను కొంచెం వివరించి, దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేయనంత కాలం 11-20 a. m.

అనుకున్న అభివృద్ధి సాధ్యం కాదు. ఉదాహరణకు హరిజన, గిరిజన కుటుంబాలు ఉన్నాయి. మేము ఇన్ని గేదెలు పంచాము, ఇన్ని ఆవులు పంచాము, ఇన్ని ఇళ్లకు బల్బులు పెట్టాము అని చెప్పేవి అన్ని ఉపన్యాసాలు. పదవిలో ఎవరు ఉన్నా అందరూ చెప్పేవే. నేను ఒకసారి చిన్న ప్రయత్నం చేద్దామనుకున్నాను. కానీ చేయలేకపోయాను. కొద్దో గొప్పో ప్రయత్నించాము. అది పూర్తి కాలేదు. ఒక సమితి గానీ, తాలూకా గానీ, లేక జిల్లా కానీ తీసుకున్నాము. ఎన్ని హరిజన కుటుంబాలు ఉన్నాయి. ఎంతమందికి వాళ్లకు కావలసిన కనీస సౌకర్యాలు మనం కల్పించాము. వాళ్ళను అభివృద్ది చెందినవాళ్లుగా తీసుకొని ఎంతమందికి చేయలేకపోయాము ఆ లెక్కలు తేలనియ్యండి. ఎన్ని కుటుంబాలకు ఏ రకమైన సౌకర్యం చెందలేదు, ఏ రకమైన సహాయం అందలేదు అన్నది పరిశీలించి చేస్తే బాగుంటుంది. అప్పుడు ఏమైనా వాళ్ల గురించి మాట్లాడవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి నేటివరకు కేవలం హరిజనుల అభివృద్ధి గురించి మాట్లాడవచ్చు, వాళ్లు మాత్రం ఎప్పుడు వెనకబడే ఉంటే, ముందుకు రాకపోతే ఏమి ప్రయోజనం ? అందుకని ఈ తరగతుల వారి గురించి సాంప్రదాయకంగా ఇచ్చిన లెక్కలు, అంచనాలు పనికిరావు. అందువల్ల కుంటుంబాలవారీగా ఒక జిల్లాలోని, ఒక తాలూకాలోని ఎన్ని కుంటుంబాలు ఫలితాలు పొందాయి, ఎన్నిటికి సౌకర్యాలు అందాయి, ఎన్ని కుటుంబాలు అభివృద్ధి చెందినవారి స్థాయికి చేరుకున్నారు అని సర్వేచేసి, ఎసెస్ చేసి, ఏరకమైన అభివృద్ధి చెందని కుంటుబాలను ఎంచుకొని వాళ్లకు ప్రయోజనాలు చేకూరేటట్లుగా దృష్టిని కేంద్రీకరించాలి అలా చేస్తే వారికి కొంతైనా మేలు జరుగుతుంది. కేవలం ఇలా పొడిగించుకుంటూ పోవడంవల్ల సమస్య పరిష్కారం కాదు. కాలయాపన జరుగుతుంది. ఈ సవరణవల్ల అట్టే ప్రయోజనం లేదు. ఇది కేవలం కొంత మందికి సంతృప్తి కలిగించడానికి సంబంధించినది మాత్రమే. ఏ పది సంవత్సరాల టైము అయితే ఇచ్చామో ఈ పది సంవత్సరాలలో ఈ తరగతుల వెనుకబడిన తనాన్ని, అన్ని రంగాలలో లేకుండా చేయడానికి పూనుకున్నాము అనే నిర్ధారణతో కృషి చేయవలసి ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. వెంకట్రామయ్య:— అధ్యక్షా, ఈ 45వ సవరణ గురించి ఇంత వరకు ఘాటైన ఉపన్యాసాలు జరిగాయి. ఇది రాజకీయ కుట్ర అని ఉద్దేశ పూర్వకంగా చేసిందని అనే ధోరణిలో ఉపన్యాసాలు జరిగాయి. వారికి నిజంగా హరిజనుల పైన అభిమానం ఉందా అంటే లేదు. మొన్న కౌన్సిల్‌కు బంగారు లక్ష్మణ్ గారిని నిలబెట్టి, ఆ హరిజనుణ్ణి ఓడించారు మాకు చెబుతున్నారు హరిజనుల పైన అభిమానం లేదని. గౌతు లచ్చన్నగారు చెప్పారు హరిజనులకు అన్యాయం చేస్తున్నారని, ఆయన తన చేతులతోనే చేశారు ఆ అన్యాయం ఇప్పుడు ఈ ఉపన్యాసాలు ఎందుకు ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— నేను అందుకు అభ్యంతరం చెబుతున్నాను. గౌతు లచ్చన్నగారు చేశారు అంటూ అబద్ధాలు చెప్పడానికే ఆయన ఇక్కడ శాసనసభలో మెంబరు అయ్యారా ?

శ్రీ కె. వెంకట్రామయ్య:—ఇందులో అబద్ధం ఏమీలేదు.

శ్రీ గౌతులచ్చన్న:— వెంకటరామయ్యగారు న్యాయవాది, మేము చెప్పినటువంటి మాటకు సరయన వ్యాఖ్యానము చేయడం మంచిది కాని ఈ ఎక్స్టెన్సన్ ఎందుకని నేను అడిగినట్లుగా ఆయన భాష్యం చేయడం, రేపు రికార్డు తీసి చూస్తే....... 11-30 a.m

శ్రీ కె.వెంకటరామయ్య:— న్యాయవాది న్యాయంగానే మాట్లాడతాడు జరిగిన విషయం గురించి మీకు గుర్తుకు తెస్తున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—అన్యాయాన్ని న్యాయంగా మాట్లాడ గల్గిన న్యాయవాదని నేను అనుకోలేదు గాని, న్యాయవాది పరీక్ష ప్యాసయిన వారు. వారు ఏమి చెప్పారు అనే మాట సరిగ్గా చెప్పాలి గాని ఇప్పటికిప్పుడే, నిన్న చెప్పింది కాదు, ఇప్పుడు కావాలంటే టేప్ రికార్డు తీస్తారా? అధ్యక్షా, ఎందుకు ఎక్స్టెన్షన్ అనిఇది వద్దని నేను అడిగినట్లుగా......

శ్రీ కె. వెంకటరామయ్య:—ఎక్స్టెన్సన్ వద్దనే విషయం నేను చెప్పలేదు. హరిజనులపైన, గిరిజనులపైన కాంగ్రెసు ప్రభుత్వం ఏమాత్రం న్యాయం చూపించడం లేదు, అన్యాయం జరుగుతోందని ఎప్పుడయితే మీరు నిందారోపణ చేస్తున్నారో మీరు క్షమి చేశారు, మీ చేతిలో ఉన్నటువంటి అధికారం, జనతా వారికి 57 ఓట్లు ఉన్నప్పుడు బంగారు లక్ష్మణ్గారిని, హరిజనుణ్ణి నిలబెట్టి ఓడింపచారే. అదేనా మీరు చెప్పేటటువంటి న్యాయం, ధర్మం అని ఈ సభాముఖంగా అడుగుతున్నాను.

శ్రీ గౌతు లచ్చన్న:—ఎవరయినా ఎక్కడయినా ఓడిపోతే ప్రతిపక్షాలు ఓడించినట్లు, మీరు గెలిపించినట్లు......

శ్రీ కె. వెంకటరామయ్య:—ఇప్పుడు మొన్న జరిగినటువంటి ఎన్నికలలో కూడ.... ...

శ్రీ యన్. యస్. యన్. రెడ్డి(విశాఖపట్నం II):—గోకా రామస్వామి గారి సంగతి చెప్పండి.

శ్రీ కె. వెంకటరామయ్య:—మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి, జవాబు ఇస్తాము...అప్పుడే జవాబు కూడా ఇచ్చేసాము

ఇందులో 10 ఏళ్ళు పొడిగించినందువల్ల న్యాయం జరిగిందని. అన్యాయం జరుగుతుందని చెప్పే ఉపన్యాసాలలో ఆధారం లేదని నా అభిప్రాయం. ఈ నాడు హరిజనులు ఎటువంటి పరిస్థితులలో, సంఘములో వారు తలెత్తుకొని తిరుగుతున్నారు అనే ధోరణిలో మనము ఆలోచన చేసినట్లయితే స్పెక్టాక్యులర్ ప్రోగ్రెస్ జరిగిందని చెప్పడానికి ఏమాత్రం సందేహం లేదు. కాని సంపూర్ణమైనటువంటి సహకారము ఇవ్వవలసిన బాధ్యత మన భారత దేశములో ఉండే ప్రతి పౌరుడి పైన ఉన్నది. హరిజనులు గాని, గిరిజనులు గాని, వెనుకబడిన

తరగతుల వారిని గాని పైకి తీసుకొని వచ్చి సమాన స్థాయిలోకి వారు సంఘములో తలెత్తుకు తిరిగే అవకాశం కల్పించవలసిన బాధ్యత ప్రతి పౌరుని పైన ఉంది. ఈనాడు జైల్ సింగు గారు చెప్పిన స్టేట్ మెంటులో ఉన్నటువంటి 'ఆబ్జెక్ట్సు అండ్ రీజన్స్' లో వారు బాగా ఇమిడించారు: "Although the Scheduled Castes and the Scheduled Tribes havemade considerable progress in the last thirty years, the reasons which weighed with the Constituent Assembly in making provisions withregard to the aforesaid reservation ofseats and nomination of members have not ceased to exist.',

It is a continuons process.

"It is, therefore, proposed to continue the reservation for the Scheduled Castes and the Scheduled Tribes and the representation of Anglo-Indians by nomination for a further period of ten years." ఈనాడు సంఘములో హరిజనులుగాని, గిరిజనులుగాని ఏవిధంగా చూపబడుతున్నారో అనే దానికి కొన్ని తార్కాణాలు చెప్పదలచుకొన్నాను. పూర్వం పాశ్చాత్యులు పరిపాలన చేసే సమయంలో హరిజనులు సంఘములోకి వచ్చినప్పుడు, ఆఫీసులలోకి వచ్చినప్పుడు చెప్పులు చేతిలో పట్టుకొని, తలవంచుకొని ఆఫీసర్సు ఎదుట వణుకుతూ నిలబడే వారు. ఈనాడు వారి పద్ధతి మారింది. మనతో సమానంగా కూర్చుంటున్నారు, మన జతలో దేవాలయాలకు వెడుతున్నారు. ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సంఘములో పెరిగేదానికి అవకాశాలు కల్పిస్తున్నాము. మీకు బాగా తెలుసు, మన రాష్ట్రములో డాక్టరు చెన్నారెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో అవకాశాలు కల్పించి ఏ విధంగా వారికి సమాజంలో విశ్వాసం కల్గించి హరిజనులు, గిరిజనులు బాగుపడే దానికి ఎన్ని చర్యలు తీసుకున్నదీ మనము మరచిపోగలమా! కాని ఏమీ జరగలేదని, అంతా జీరో అని మొండి వాదన చేసినంతమాత్రాన ఏమీ లాభం లేదు.

(అధ్యక్ష స్థానములో శ్రీ ఎ. ఈశ్వరరెడ్డిగారు ఉన్నారు)

ఇటువంటి కాన్‌స్టిట్యూషన్ అమెండుమెంటు ఎందుకు చేస్తున్నాము? ప్రోగ్రెస్ జరగలేదా ప్రోగ్రెస్ కొంతయినా జరిగిందా లేదా అని యోచన చేసినట్లయితే తప్పకుండా ప్రోగ్రెస్ జరిగింది, 10 ఏళ్లే కాదు, పైలైతే వారు బాగుపడేవరకు మన స్థాయికి వారు పెరిగే వరకు పొడిగింపు తప్పకుండా చేయవలసిందని చెపుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ బి. సమ్మయ్య:— అధ్యక్షా, 45వ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థిస్తూ ఈ సభ దృష్టికి కొన్ని ముఖ్యమైన విషయాలు తీసుకురాదలచుకొన్నాను. ఈనాడు 45వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టి మరొకసారి యావత్తు భారతదేశములో ఉన్నటువంటి బలహీన వర్గాలకు, హరిజన, గిరిజన, జాతులకు ఆశాజ్యోతి అని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీగారు నిరూపించుకున్న సందర్భంగా వారికి ఈ హరిజన, గిరిజన, బలహీన వర్గాల పక్షాన కృతజ్ఞతలు

అందజేస్తున్నాను. ఈ రాజ్యాంగ సవరణ బిల్లును, రిజర్వేషన్సును మరొక 10 సంవత్సరాల వరకు పొడిగించినందుకు చాలామంది సీనియర్ నాయకులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారు వెలిబుచ్చిన భావాలు ఈ రిజర్వేషన్సు పొడిగించకూడదు, తగదు అనేటటువంటి అభిప్రాయ భావాన్ని వెలిబుచ్చారే తప్ప దేశములో వచ్చినటువంటి, ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులను అర్థము చేసుకొని, ఈ వచ్చినటువంటి మార్పులను దృష్టిలో ఉంచుకొని అయినా ఏకగ్రీవంగా సమర్థిస్తారు అని ఆశించే దానికి విరుద్ధముగా వారి నుండి ఈ భావాలు వినవలసివచ్చింది. దానికి నేను చాలా చింతిస్తున్నాను. ఈనాడు దేశములో ఉన్నటువంటి పరిస్థితులు మనకు తెలియనివి కావు ఈ రిజర్వేషన్సు పెడితేనే, ఈనాడు సరయిన విధంగా అమలుజరగకనో, లేకపోతే అమలుజరగకుండా అడ్డు తగిలే శక్తులు ఉన్నప్పుడు అసలు రిజర్వేషన్సు అనేవి పూర్తిగా లేకపోవడం జరిగితే దేశంలో అరాచకం తప్ప ఇంక ఈ దేశానికి మరోగతి ఉండదు. ఈనాడు ఈ దేశంయొక్క మనుగడ ఇనుమడిస్తున్నది అంటే ఈ రిజర్వేషన్సు పొడిగించడం వల్లనే ఏమయినా ఇనుమడింపు అనడంలో సందేహం లేదు ఇందాక అనేక మంది పెద్దలు ఇళ్లస్థలాల గురించి చెప్పారు. గౌతు లచ్చన్నగారు కూడా చెప్పారు ఈనాడు ఇళ్లస్థలాలు హరిజనులకు ఊరి బైట ఎక్కడో చెరువు కట్టల ప్రక్కన ఎక్కడో ఇస్తున్నారు అనే విమర్శ కూడా చేశారు. కాని నేను ఒక్కటి మనవి చేయదలచుకొన్నాను. ఆ విధంగా ఇవ్వకుండా సమాజములో మనము ఏమయినా ముందుకు వచ్చి వారికి ఎక్కడయినా ఊరి మధ్యలో కల్పించడానికి సోహాదం చేసినామా అని ఆలోచిస్తే ప్రభుత్వం ఇళ్లస్థలాలు ఊరి మధ్యలో ఇవ్వాలనే ప్రయత్నంలో కోర్టులకు వెళ్లి స్టే ఆర్డర్సు తెచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. మరి సమాజములో ఆర్థిక, సాంఘిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈనాడు ఈ రిజర్వేషన్సు ఇవ్వబోతున్నారే తప్ప కేవలం ఏదో మెహర్బానీ మీదనో లేకపోతే దయాదాక్షిణ్యాల మీదనే ఇవ్వడం అనేటటువంటిది కాదు హరిజనులు, గిరిజనులు కూడా సమాజంలో భాగస్తులు, మరి వారు కూడా హిందూ సమాజములో వారే. వారు కూడా హిందువులే అనేటటువంటి భావము చెప్పి ఈనాడు ఈ రిజర్వేషన్సు ఇవ్వబోతున్నారే తప్ప వేరేగా కాదు. కాని సమాజం లోపల వారిని సమాన స్థాయిలో చూసి ఉంటే, వారిని కూడా మానవులుగా చూసి ఉంటే వారు ఈ బాధలకు గురయ్యే వారు కాదు. కాని సమాజములో మార్పుల గురించి కేవలం చట్టాల ద్వారానే కాదు. ఈనాడు చట్టాలు ఎన్నో ఉన్నాయి. మనకు సివిల్ రైట్ ప్రొటెక్షన్ ఆక్ట్సు ఎన్నో తీసుకువచ్చారు. అస్పృశ్యతానివారణ చట్టాలు ఎన్నో తీసుకు వచ్చారు కాని అవి సరిగా అమలుపరచబడుతున్నవా అంటే, ఈనాడు సమాజములో సాంఘిక కార్యకర్తలు, రాజకీయ కార్యకర్తలు సహకరించక పోవడమే దానికి కారణం. అంతే కాని ఈ నాడు మనము ఏవో చట్టాలు చేసినంత మాత్రాన అమలుజరగడం అనేటటువంటిది కష్టం. రాజకీయ నాయకులు, సాంఘిక కార్యకర్తల సహకారం తప్పనిసరిగా అవసరం. ఈనాడు చట్టాలు ఫెయిల్ అవుతున్నాయి, అమలుజరగడం లేదు అంటే మనము

11-40 a. m. చాలా దీర్ఘంగా ఆలోచించవలసిన అవసరం ఉంది. సంఘములో వారికి సమాన స్థాయి ఉంటే, ఈనాడు సమాజములో వారు కూడా నాగరికులుగా బ్రతకగల్గితే వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండి ఉండేవి కాదు కాని గ్రామాలలో చూస్తే ఈ నాడు రిజర్వేషన్స్ ఉన్నప్పటికీ, ఇన్ని అస్పృశ్యతా చట్టాలు ఉన్నప్పటికీ గ్రామాలలో వాళ్లు పశువులకంటే హీనంగా చూడబడే పరిస్థితులు, సంఘటనలు ఈ ప్రతిపక్ష నాయకులకు తెలియనివి కావు. వాళ్లకు తెలుసు. కాని ఈనాడు సమాజంలో ఈ రిజర్వేషన్స్ ఏమీ అడ్డు రావడంలేదు. ఇంకొక విషయం తమ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ నాడు దేశ లో కేవలం హరిజనులు, గిరిజనుల అభివృద్ధే చూడాలనేది కాదు. బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వారిని కూడా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ బాధ్యత ఉంది. దానిని ఎవరూ అడ్డుకోలేరు. ఎవరూ వ్యతిరేకించలేరు. కాని ఈ రిజర్వేషన్స్‌వల్ల మిగతా వర్గాలవారికి ఆటంకం కలుగుతుందనేది సరైన భావం కాదు. కాని సమాజంలో వాళ్లు అట్టడుగున ఉన్నటువంటి వర్గాలు కనుక, తరతరాలనుండి వెట్టిచాకిరితో, రకరకాల ఇబ్బందులతో, ఆర్థికంగా బాధపడిన వాళ్లు అయినందున వాళ్లకు కేవలం ఈ నాడు ఇచ్చే రిజర్వేషన్స్ లేశమాత్రమే తప్ప ఈ రిజర్వేషన్స్‌ద్వారా వారు మొత్తం ఈ సమాజంలో సమాన స్థాయికి వస్తారనేది కాదు. ఈ 30 సంవత్సరాల కాలంనుంచి కూడా ఈ రిజర్వేషన్స్ ద్వారా కొంతవరకు అభివృద్ధి జరిగింది ఇంకా జరగడానికి మరో పది సంవత్సరాలపాటు ఈ రిజర్వేషన్స్ పొడిగించడమనేది సబబైంది సరైనటువంటిది. దీనిని చాలామంది నాయకులు కూడ ఛాలెంజ్ చేస్తూ మాట్లాడారు. ఈనాడు రిజర్వేషన్స్ పొడగించవలసిన అవసరం వుందని కేంద్ర ప్రభుత్వం గ్రహించి, పది సంవత్సరాల పాటు పొడిగించింది. కాని ఈ పది సంవత్సరాల కాలం తరువాత ఇంక పొడగించకూడదని ప్రభుత్వం హామీ ఇవ్వాలనే సూచన ఏదైతే వుందో, ఇంకా పది సంవత్సరాలు పూర్తి అయ్యేనాటికి ఆనాటి దేశ పరిస్థితులను గమనించి, ఆనాడు ఆ వర్గాలకు ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పొడగిస్తారో, పొడగించరో అది అప్పటి సంగతి కాని ఇప్పుడే ముందుగా హామీ ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి లేదని కూడా నేను ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. ఈనాడు సుందరయ్య లాంటి పెద్దలు కూడా హరిజనుల మీద అదో విధంగా మాట్లాడారు. వారు ఈ హరిజనులకు రిజర్వేషన్స్ ఇవ్వడం వల్లనే వాళ్లను నీచంగా చూస్తున్నారనీ, సమాన స్థాయికి రాలేకపోతున్నారనే విషయం సరైంది కాదు. ఈనాడు రిజర్వేషన్స్ ఇవ్వడం సమాజంలోని ఇతర వర్గాల వారితో వారిని కూడా సమాన స్థాయికి తీసుకురావాలనేది ప్రభుత్వ ప్రయత్నం తప్ప ఈ రిజర్వేషన్స్ ఇచ్చి వాళ్లను నీచంగా చూడాలనేది కాదు. కాని వారు చెప్పిన విషయాలు చూస్తే ఈ హరిజనులు మతం మార్పిడులు చేస్తున్నారు, బౌద్ధ మతానికి పోతున్నారు, క్రైస్తవ మతానికి పోతున్నారు, వీళ్లకు రిజర్వేషన్స్ ఎందుకు ఇవ్వాలనే అభిప్రాయం వారు వెలిబుచ్చారు. ఈ హరిజనులు, గిరిజనులు కూడా హిందూ

మతంలో భాగస్థులే కాని వాళ్లను మనం హిందువులుగా చూస్తున్నామా అనేది కూడా ఒకసారి మనం ప్రశ్నించుకోవలసిన అవసరం వుంది. హిందూ మతంలో వాళ్లూ భాగస్వాములైతే కూడా ఈనాడు దేవాలయాలకు కూడా రానివ్వకుండా, అర్చనలను వారు ఆచరించకుండా వారు చేస్తున్నారు.

( బెల్ )

Sri S. Jaipal Reddy:—He was putting Sundarayya garu in a wrong box. He did not oppose. Some Members from the Congress-I have only ears and no heads. Then we must intervene to clarify. Sundarayya garu never opposed reservation but he merely said it does not help harijans substantially. On the contrary socioeconomic reforms must be introduced in a rational manner so that their living conditions can be improved.

శ్రీ బి. సత్యనారాయణ:—సుందరయ్యగారు మాట్లాడారు. ఈ మత మార్పిడి హరిజనులు చేస్తున్నారు, క్రైస్తవులుగా బౌద్ధులుగా మారుతున్నారని డాక్టర్ అంబేద్కర్ గారి విషయం కూడా వారు ప్రస్తావనకు తేవడం జరిగింది. తమరు విన్నారో లేదో కాని వారు ఆ సూచన చేసారు. కాబట్టి ఈనాడు వాళ్లు మత మార్పిడి చేసినంత మాత్రాన ఆర్థికంగా వారు సమాజంలో సమాన స్థాయికి వచ్చారని అనడానికి వీలులేదు. వాళ్లకు ఉండే ఇబ్బందులను గురించి, వాళ్లలో ముందే ఆర్థిక స్థాయిని పెంచిననాడే, సమాజంలో వాళ్లకు కూడా సమాన స్థాయి ఇచ్చిననాడే వాళ్లు సమాజంలో సరిగా బ్రతకగలరు. వాళ్లు మేము కూడా హిందువులమన్న సంతృప్తితో బ్రతకగలరు తప్ప వాళ్లది మతం మారిందనో, ఇంకో నేరం మీదో వాళ్లను మనం అనుకోడానికి వీలులేదు. అందులో వాళ్లు వేరే మతానికి మారడానికి గల కారణాలను మనం ఆలోచిస్తే వాళ్లకు హిందూ మతంలో సరైన స్థానంలేపోవడం వల్లనే వాళ్లు పోతున్నారని మనం నిర్ధారణ చేయక తప్పదు. కాని వాళ్లు ఆ మతాలలోకి పోకుండా మనం ఎంతవరకు ప్రయత్నించేసాం. వాళ్లను అడ్డుకోనడానికి, వాళ్ళను ఈ మతంలో ఉంచుకోనడానికి మనం ఎంతవరకు ప్రయత్నించేసాం?

శ్రీ పి. సుందరయ్య :—పాయింట్ ఆఫ్ ఆర్డర్. అధ్యక్షా! ఈ రిజర్వేషన్స్‌ను నేను వ్యతిరేకించడంలేదు. హరిజనులు, గిరిజనులకే కాదు, ఈ రోజు హరిజనులనుంచి ఇతర మతాలకు వెళ్లిన వారికి కూడా ఈ రిజర్వేషన్స్ వర్తింపజేయాలన్నానే తప్ప వేరేకాదు. ఈ రిజర్వేషన్స్ వల్ల మీ సమస్య పరిష్కారం కాదు అన్నాను. అయినా కొంత కాలంవరకు చేయాలి. దాని పరిష్కారానికి మార్గం చూపించాలి అన్నాను. సరే, ప్రతిపక్షాలు చెప్పేది ఒకటైతే వ్యాఖ్యానం చేసేది మరొకటి. వాళ్ళకు అలవాటు అయిపోయింది. అది వాస్తవం కాదని మనవి చేస్తున్నాను.

Chairman :—You have explained. Now Mr. Sammayya can proced.

శ్రీ బి. సమ్మయ్య:—ఏది ఏమైనా రిజర్వేషన్స్ పాటించాలనే భావం వుంటే ఈ రాజకీయ పక్షాలన్నీకూడా దానికి తగినట్టుగా ఆలోచనచేసి ఈనాడు చట్టాల ద్వారానే కాకుండా ఈ సమాజంలో మార్పు తీసుకురావడానికి ఏ విధమైన కార్యక్రమాలను అమలు జరిపి ఈ సమాజంలో వున్నటువంటి పరిస్థితిని చక్కబరచగలమన్నది ఆలోచించవలసిన అవసరం వుంది. ఎందుకంటే ఈనాడు మనం చట్టాలు తీసివేసి, వాటిని వ్యతిరేకించి, చట్టాలు తీసివేస్తే సమాన స్థాయి వస్తుందని ఆశించిన వాళ్ళు, వాళ్ళ కార్యక్రమాన్ని కూడా చెప్పవలసిన అవసరం ఉంది. కేవలం చట్టాలు వస్తే మనకేదో భయమవుతుంది, లేకపోతే మనదేదో పోతుందనే భావం సరైంది కాదు. ఈనాడు దేశంలో ఉన్నటువంటి పరిస్థితులను మనం అవగాహన చేసుకొని ముందుకుపోవాలే తప్ప, ఈ రిజర్వేషన్స్ ద్వారా దేశంలోని 62 కోట్ల జనానికి నష్టం జరుగుతుందని ఎవరైతే భావం వెలిబుచ్చారో అది సరైంది కాదు. ఈనాడు దేశంలో బలహీన వర్గాలను అశ్రద్ధ చేస్తే దేశంలో ఏ విధమైన అలజడి చెలరేగుతుందో వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. ఈనాడు రాజకీయాలలో ఆంధ్రప్రదేశ్‌లో తీసుకువచ్చినటువంటి మార్పులు కేవలం పార్లమెంట్ సభ్యులు, అసెంబ్లీ సభ్యులకనే కాకుండా గ్రామ పంచాయితీ లెవల్‌లో, బ్లాక్ లెవల్లో ఈ రిజర్వేషన్స్ తీసుకురావడం అనేది ఈ ప్రభుత్వం తీసుకున్నటువంటి గణనీయమైన చర్య. దీనినికూడా వ్యతిరేకించారు. మరి ఒక్కసారిగా పార్లమెంట్ సభ్యులకు, అసెంబ్లీ సభ్యులకు వున్నప్పుడు గ్రామ లెవల్‌లో ఉండేటటువంటి రాజకీయ వ్యవస్థలో కూడా వారికి స్థానం ఎందుకు కల్పించకూడదన్నది ఈనాడు మన ముందున్న ప్రశ్న. దానిని కూడా మనం వ్యతిరేకించడం మన లోపల ఏ విధమైన విరుద్ధభావం, ఈ హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మనం ఏ విధంగా తోడ్పడతున్నామనేది స్పష్టంగా అర్థమవుతుంది. ఉద్యోగ విషయాల్లోగాని, విద్యా విషయంలోగాని ఈనాడు ఒక విషయం నేను ఖచ్చితంగా చెప్పగలను. ఈ రిజర్వేషన్స్ లేకపోతే హరిజనులకు ఉద్యోగం దొరకడం చాలా కష్టమే. ఈనాడు మనం చూస్తున్నాం. అంతకు ముందు ఈ రిజర్వేషన్స్ ఇంప్లిమెంటేషన్ లేక ముందు ఒక్క హరిజనుణ్ణయినా అపాయింట్ చేసిన సంఘటనలు ఉన్నాయా? ఆనాడు హరిజనులుకూడా చదువుకొని ఉన్నారు కదా! 1972 నుంచి షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ కమిటీద్వారా రెవ్యూ చేసినప్పుడు, ఆ కమిటీరాకముందు చేసిన అపాయింట్‌మెంట్స్ ఏమైనా సరిగా చేసారా? వాళ్ళకు సమాజంలో ఎంతవరకు అవకాశం ఇచ్చారు? ఈ చట్టం ఉండికూడా అమలు జరగని పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి చట్టాలను అమలుచేయించడంలోకూడా రాజకీయ నాయకులు, సాంఘిక కార్యకర్తలు తోడ్పడితే అది జరుగుతుంది తప్ప వేరుగా కాదు. విద్యా విషయంలోకూడా ఆనాడు, 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్స్ రాకముందు చాలామంది నిరక్షరాస్యులు గ్రామాలలో ఉన్న సందర్భాలు ఉన్నాయి. కాని ఈ రిజర్వేషన్స్ వల్ల, ప్రభుత్వం కల్పించిన హాస్టల్ సౌకర్యాలు, స్కాలర్‌షిప్‌వల్లా

గ్రామాలలోకూడా కొంతమంది ముందుకు వచ్చి చదువుకొనే అవకాశం కలిగింది వాళ్లకు కూడా సమాజంలో తాముకూడా మనుషులమే అని చెప్పుకొనే అవకాశం కలిగింది. కాని కొంతమంది పెత్తందార్లకు ఇది గిట్టక గ్రామాలలో ఈ హరిజనులు చదువుకొంటే మాకు అడ్డు వస్తారనే భావంతో ఈ నాడు కొంతమంది వ్యతిరేకించక తప్పడంలేదు. కాని ఈ ప్రభుత్వం చేపట్టినటువంటి రిజర్వేషన్ కార్యక్రమం ఎవరు ఆపినా ఆగేది కాదు. ఇది ప్రజాభిప్రాయం. ప్రజలకు ఉన్నటువంటి అవసరాలను దృష్టిలో, పెట్టుకొని, ఈ దేశంలో ప్రజలకు ఉన్నటువంటి వాళ్లకు ఉన్నటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ రిజర్వేషన్స్ పొడగించడం జరిగిందే కాని, ఏ రాజకీయ స్వార్ధ బుద్ధితోనూ పొడిగించినటువంటిది కాదు. దీనికి ఏవో రాజకీయ రంగులు పులిమి రాజకీయంగా అధికారాన్ని చేపట్టడానికి చేసినటువంటిది కాదు. ఇప్పటికైనా ప్రతి పక్షాలు దేశంలో వచ్చిన 1150 a.m. మార్పులను. ఈ నాడు నాలిగింట మూడు వంతులు మెజారిటి పార్లమెంట్‌లో తెచ్చినటువంటి ప్రజల యొక్క నాడిని గమనించి ఈ దేశంలో బలహీనవర్గాలను, హరిజనులను, గిరిజనులను అశ్రద్ధ చేస్తే మనం మనలేమనే ఆదర్శప్రాయమైన ఆచరణను ప్రతి పక్షాలు కూడా గ్రహించి యిటువంటి బిల్లులను వ్యతిరేకించకుండా ఉండాలని, ఈ బిల్లును హృదయపూర్వకంగా సమర్థిస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య:—అధ్యక్షా, వారు ప్రతిపక్షాల మీద యాస్‌పర్షన్స్ కాస్ట్ చేశారు. వాస్తవంగా ఏ ప్రతి పక్ష సభ్యుడు ఈ రిజర్వేషన్ వద్దు అనే వారు ఉన్నారు? ఆయనకు అర్థం కాలేదు. మేము, ప్రతిపక్షాలము ఈ రిజర్వేషన్స్ ఆహ్వానిస్తున్నాము. కాని ఈ రిజర్వేషన్స్ యిలానే కొనసాగాలా లేకపోతే ఎకనమిక్‌గా సోషల్‌గా, ఎడ్యుకేషనల్‌గా వారి ప్రతిపత్తి పెంచాలా లేదా? రిజర్వేషన్స్ పెంచినంత మాత్రాన సరిపోదు. దీనిని మనమందరము కలిసి ఆమోదిద్దాము. దీనికి తోడుగా ఎకనమిక్ కండిషన్స్, ఎడ్యుకేషనల్ కండిషన్స్ పెంచుదాము అని మేము చెపుతున్నాము కాని వేరు కాదు. ఆయన చెప్పినటువంటి స్పీచ్‌లో యింటర్‌ఫియర్ కాకూడదని ఉన్నాము. ఆయనకు ప్రతి పక్షాల యొక్క ఆవేదన అర్థం కానట్లుగా వున్నది. మేము దీనిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము. మీరు పెంచుకొని పోతున్నారు. దానివల్ల ప్రయోజనం లేదు. వారి సోషియో, ఎకమిక్ కండిషన్స్ బాగు చేయండి ఆవిధంగా దానికి పరిపుష్టిని చేకూరుద్దాము అని చెపుతున్నాము. కండిషన్స్ మారుద్దాము.

Chairman :– You are making a mole–hill to a mountain. Please conclude.

శ్రీ పూల సుబ్బయ్య:— ఈ రాజ్యాంగంలో సవరణ తీసుకువద్దాము. ప్రాపర్టీని లేకుండా చేద్దాము. నో ప్రాపర్టీ రైట్. మొనాపలిస్టు పైన రిస్ట్రిక్షన్స్ పెట్టండ. లాండ్ రిఫారమ్స్ పెట్టండి. ఎడ్యుకేషనల్ సిస్టమ్‌లో మార్పులు

తీసుకరండి. వీటన్నిటికి తయారు కాకుండా అపోజిషన్ పైన యాస్పర్షన్స్ చేయడం కేవలం అన్యాయం మాకు ఎలాంటి అభిప్రాయ బేధము లేదు. మేము ఆహ్వానిస్తున్నామని ఆ మిత్రుని గమనించమని చెపుతున్నాను.

శ్రీ సి.హెచ్. కాశయ్య (కొత్తగూడెం):—అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణ గురించి బేధాభిప్రాయం లేదు. అన్ని రాజకీయ పార్టీలు అఖిలభారత స్థాయిలో ఆమోదించబడింది. కాబట్టి ఈ రాజ్యాంగ సవరణ తీసుకురావడంలో ఏదో ఒక పార్టీ తాను సాధించినట్టుగా ఈ గౌరవాన్ని తీసుకోవడానికి అవకాశం వున్నదని అనుకోవడం లేదు. ఈ విషయంలో ఏ పార్టీలకు, ఎవరికి బేధాభిప్రాయం లేదు. అందరము మనస్ఫూర్తిగా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నాము. 30 సంవత్సరాలుగా గడచినప్పటికి ఈ నాడు ఏ పరిస్థితులలో ఉన్నాము అనే దానిలో వేరు వేరు అభిప్రాయాలు ఉండవచ్చునని మనవి చేస్తున్నాను. ఈ రిజర్వేషన్స్ 30 సంవత్సరాలుగా ఉన్నప్పటికికూడ హైదరాబాదులో ఉండే పబ్లిక్ స్కూల్‌లో హరిజనులు, గిరిజనులకు కేటాయించబడిన సీట్ హైదరాబాద్‌లో ఉండే, ఉన్నత స్థాయిలో ఉండే, ఇటీవల అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లవానికి దొరుకుతున్నాయి గాని మా ఊరిలో వ్యవసాయ కూలిగా ఉండే పేద హరిజనుల యొక్క గిరిజనుల యొక్క కుమారుడికి హైదరాబాద్‌లో పబ్లిక్ స్కూల్లో స్థానం లభించడం లేదు. ఇది ఆచరణలో ఉన్న విషయం. అదే విధంగా ఈ నాడు ఉద్యోగాల విషయంలో తీసుకుంటే 30 సంవత్సరాలుగా రిజర్వేషన్స్ మన కాగితాలలో ఉన్నప్పటికి ఏ కార్యాలయాలకు వెళ్లి చూడండి. న్యాయంగా ఆ యా కేటగిరిలలో గిరిజనులకు యివ్వవలసినటువంటివి యివ్వబడ్డాయా? నూటికి 90 స్థానాలలో వారికి యివ్వబడ లేదు, అని చాల ధైర్యంగా సాహసంగా చెప్తున్నాను. ఇటీవల 4, 6 సంవత్సరాలలో కొన్ని అసెంబ్లి కమిటీలు వేసిన తరువాత ఆంధ్ర దేశంలో, వారు విచారణ చేసి పరిశీలన చేసిన తరువాత మొత్తం మీద కొంచెం పరిస్థితి మెరుగు అయింది. రిక్రూట్ చేసే అధికారులలో కొంచెం జాగ్రత్త, మెలకువ వచ్చినది గాని ఆచరణలో పెట్టించబడలేదు. ఇటీవల గిరిజన ప్రాంతం అనే ఉద్దేశ్యంతో భద్రాచలం పేపరు బోర్డు అనే పెద్ద ఫ్యాక్టరీని రు. 78 కోట్లతో ఐ.టి.సి. కంపెని వారు ఏర్పాటు చేస్తే అందులో రిక్రూట్‌మెంట్ జరిగిన తీరు గురించి నేను ముఖ్యమంత్రిగారికి విజ్ఞాపన పత్రం యివ్వడం జరిగింది. వారు క్రింది అధికారులను ఆదేశించడం జరిగింది. జిల్లా స్థాయికి తీసుకురావడం జరిగింది. ప్రజా ఆందోళన సాగించడం జరిగింది. ఇంత జరిగినప్పటికి కూడ ఆ ఫ్యాక్టరిలో జరిగే రిక్రూట్‌మెంట్‌లో హరిజనులకు కేటాయించిన 14 పర్సెంట్ గిరిజనులకు కేటాయించిన 5 పర్సెంట్ ఫిజికల్లీ హాండికాప్డ్‌కు కేటాయించిన 3 పర్సెంట్ గాని ఎక్స్ మిలిటరి వారికి కేటాయించిన శాతాలు గాని అమలు చేయలేకపోయారు. ఆచరణలో పాలకులు చిత్తశుద్ధితో దీనిమీద కృషిచేయడంలేదు. తగినంత శ్రద్ధ పట్టుదల చూపడం లేదు. ఆచరణలో యిది సక్రమంగా అమలు కావడానికి కావలసిన యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడం లేదు. కాబట్టి దీని విషయంలో ముఖ్యంగా ఆచరణలో ఎక్కువ శ్రద్ధ

తీసుకోవలసిన [illegible] వస్తుంది దీనివల్ల హరిజనులలో, గిరిజనులలో చాలా తీవ్రమైన [illegible] పాలక వర్గాలమీద, మిగతా వర్గాలమీద ప్రజా [illegible] మనవిచేస్తున్నాను. కొత్తగూడెం పట్టణంలో నా నియోజకవర్గంలో [illegible] మంది కంటె ఎక్కువ మంది 10వ తరగతి పాసై [illegible] లేసడా ఉన్నారు దాదాపు 30 నుంచి 50 దాకా హరిజనులు గ్రాడ్యుయేట్స్ అయి ఉద్యోగం లేకుండా ఉన్నారు. గిరిజనులు [illegible] పాస్ అయి డిప్లొమాలు పాస్ అయి ఈనాడు ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. కార్పొరేషన్స్ తీసుకుంటే మన రాష్ట్రంలో దాదాపు 48,50 కార్పొరేషన్స్ వున్నాయి వచ్చిన ప్రతి ముఖ్యమంత్రి అదనంగా 10 కార్పొరేషన్స్ ఏర్పాటు చేసిపోతున్నారు. ఈ కార్పొరేషన్స్‌లో జరుగుతున్న రిక్రూట్‌మెంట్ [illegible] శీల చేయండి. డైరెక్టు రిక్రూట్‌మెంట్ అనే పేరుతో పేపర్‌లో ఎడ్వర్‌టయిజ్‌మెంట్‌లనే పేరుతో ఎంప్లాయిమెంటుకు రిఫర్ చేయకుండా [illegible] రిక్రూట్‌మెంట్‌లో వారికి కావలసినవారిని భర్తీ చేసుకొనే ఏర్పాటుకోసం మాత్రమే రిటెన్ టెస్ట్ అనే దగాకోరు విధానాన్ని ప్రవేశపెట్టి తమకు కావలసిన వి. ఐ. పి. ల యొక్క కుటుంబాల నుంచి వచ్చిన వారి పిల్లలను మాత్రమే రిక్రూట్ చేసుకోవడం జరుగుతున్నది. ప్రైవేటు కంపెనీల విషయంలో—ఏకులం [illegible] ప్రైవేటు ఫ్యాక్టరి ఏర్పాటు చేస్తే అక్కడ ఆ కుల వారికే అందులో ఉద్యోగాలు. అక్కడ హరిజనులకు దొరకదు. గిరిజనులకు దొరకదు వెనుకబడిన జాతుల వారికి దొరకదు, ఇంకో [illegible] వారికి దొరకదు. ఏ కులం వాడు ఫ్యాక్టరి పెడితే ఆ కులం వారే ఆస్థానాలలో [illegible] తమయొక్క [illegible] తమ [illegible] లక్షల రూపాయల పెట్టుబడికి కార్పొరేషన్ ద్వారా, బ్యాంకుల ద్వారా జాయింట్ వెంచర్ అనో యింకొకటి అనో ఉపాయం చేసి 10 లక్షల రూపాయలు సంపాదించి [illegible] పెట్టుబడి పెట్టిన ధన వంతుడి కుమారుడినే 10 సార్లు మెట్రిక్యులేషన్ ఫెయిల్ అయినప్పటికి, అతనినే మేనేజింగ్ డైరక్టర్, జనరల్ మేనేజర్ గానో పెట్టుకొని ఈ తరగం [illegible] డబ్బు ఉన్నవారు చేస్తున్నారు ఈ [illegible] గాన్ని నిలుపుదల చేయవలసిన అవసరం వున్నది. హరిజనులు, గిరిజనుల ప్రజా ప్రతినిధులం అయిన మనం పెద్ద ఎత్తున మనకు తెలియకుండా జరుగుతున్న ఈ [illegible]గాని, మోసాన్ని అరికట్టవలసిన అవసరం వున్నది అప్పటివరకు ఈ సమస్యను సంపూర్ణంగా పరిష్కారం చేయలేమని మనవిచేస్తున్నాము. ఫస్టుక్లాస్‌లో పాసయిన గ్రాడ్యుయేట్స్ హరిజనులు, గిరిజనులు, యితర కులస్థులు ఉద్యోగాలు లేకుండా బజారులలో తిరుగుతుంటే బ్యాంక్ పెట్టుబడులతో, జాయింట్ వెంచర్ అనే పెట్టుబడితో తనయొక్క పలుకుబడిని ఉపయోగించుకొని మెట్రిక్యులేషన్ ఫెయిల్ అయిన తన కుమారుడిని మేనేజింగ్ డైరక్టర్‌గా చేసి నెలకు 5 వేలు జీతంతో, 10 వేలు పై ఖర్చులతో కులాసాగా అతను పెత్తనం చేసే వ్యవస్థ ఈనాడు మన సమాజంలో వున్నదని మనవి చేస్తున్నాను. మొత్తం మీద ఈ రిజర్వేషన్స్ వచ్చిన తరువాత కొంత పరిస్థితి మెరుగు అయింది. ఇవ్వాళ గ్రామాలకు వెడితే కనీసం

ఆ గ్రామంలో ఉన్న ఒక హరిజనుడు అయినా ఉద్యోగంలో ఉన్నట్లు మనకు కనిపిస్తున్నాడు. కనీసం 10వ తరగతి పాస్ అయిన యువకులు కనిపిస్తున్నారు. ఆ మేరకు కొంత సంతోషంగా వున్నది గ్రామాలలో. అంతటితో చాలదు. ఈ రిజర్వేషన్స్ యొక్క అవకాశములు పల్లెటూళ్లలో ఉండే సామాన్యమైన హరిజన కుటుంబాల కంటే పట్టణాలలో ఉండే ముందుకు వచ్చిన ధనవంతమైన కుటుంబాలకు చెందినవారే ఎక్కువ మంది పొందుతూ ఉన్నారు. అందుచేత ఆ విషయంలో మనం కొంచెం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. దయచేసి హరిజన ప్రతి
12. noon. నిధులు కూడ ఆ విషయాన్ని ఆలోచించడం అవసరం. పబ్లిక్ స్కూలులో అయిదు సీట్లు హరిజనులకు అని అంటే ఆ అయిదు సీట్లు హైదరాబాదులో గల గెజిటెడ్ ఆఫీసర్ల పిల్లలకో, లీడర్ల పిల్లలకో, ఆర్థిక స్థోమతు గలిగిన హరిజన కుటుంబాలకు చెందిన వారి పిల్లలకో యివ్వాలా ? లేక పల్లెటూళ్లలో అదిలాబాదు, ఖమ్మం, శ్రీకాకుళం మొదలయిన మారుమూల ప్రాంతాలలో గల పల్లెటూళ్లలో గల పేద హరిజన కుటుంబాలలోని పిల్లలకు ఇవ్వాలా ? అనేది మనం చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన దశ వచ్చింది. ఈ తారతమ్యాన్ని మనం అర్థం చేసుకోవలసిన అవసరం చాలా వున్నదని మనవి చేస్తున్నాను. ఈ నాడు, యీ పంచాయతీరాజ్ వ్యవస్థలో యీ రిజర్వేషన్ అన్నది తీసుకువచ్చారు ; ఇది తప్పకుండా ప్రగతిశీలమైన మార్పు. అందుకు ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని మనసారా అభినందిస్తున్నాను. అయితే ప్రతి పక్షానికి చెందిన పెద్దలు చెబుతున్నది ఏమిటంటే సాంఘిక, ఆర్థిక అసమానతలు ఉన్నంతకాలం, విపరీతంగా కొంతమంది ఆస్తులు పెంచుకోవడానికి అవకాశాలు ఉన్నంతకాలం, అర్బన్, రూరల్ ప్రోపర్టీల పై సరియైన, రాడికల్ సీలింగ్స్ తీసుకు రానంతకాలం మనం ఎంత చేసినా తక్కువే అవుతుంది. ఎంతకాలం ఇలా పొడిగించుకుంటూపోయినా, నిజంగా పేదరికంలో మగ్గుతున్న హరిజన, గిరిజన కుటుంబాలకు న్యాయం జరగదు. దీనిని గట్టిగా అమలుజరపడానికి సరియైన, కట్టుదిట్టమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం ద్వారానే కొంతవరకయినా దీనిని ఆచరణలో సాధించడానికి అవకాశమేర్పడుతుంది. అందుకు ప్రయత్నించాలని చెబుతూ, యీ సవరణను నేను బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (چار مینار) — جناب اسپیکر صاحب - ایوان میں پسماندہ طبقات کو مزید ۱۰ برس تحفظات دینے اور انکو سیاسی طور پر اجاگر کرنے کے تعلق سے جو قرارداد بغرض توثیق پیش کی گئی ہے میں اس سلسلہ میں اتنا ہی کہنا چاہتا ہوں کہ ۳۰ برس گذر جانے کے باوجود بھی انکے لئے ریزرویشن دینے کیلئے دستور میں جو ترمیم کیگئی ہے میں اسکا مخالف نہیں ہوں ۔ لیکن سوال یہ ہیکہ کسطرح کانگریس نے ان لوگوں کو ذہنی طور پر پسماندہ کرکے رکھا ہے۔ اتنے برس گزرجانے کے بعد آج بھی ان کو تحفوظات دینے کی ضرورت پیش آرہی ہے۔ کہتے ہیں حیدرآباد میں ایک راجہ تھا جو اپنے

ملازمین کو ملائی میں افیون ملا کر کھلاتا تھا تا کہ وہ اسکی ملازمت سے بھاگنے نہ پائے چنانچہ کانگریس بھی تحفوظات کی افیون پسماندہ طبقات کو کھلاتی ہے تا کہ وہ ہمیشہ اسکے ساتھ رہیں ۔ کیا آپ بتاسکتے ہیں کہ ہندوستان کی کسی بھی ریاست کا چیف منسٹر کوئی ہریجن ہے ۔ جب آپ انکی حالت کو سدھارنا چاہتے ہیں تو کیوں نہیں اقتدار انکے ہاتھوں میں سونپ دیتے ۔ تا کہ وہ برسراقتدار آ کر اپنے مسائل آپ حل کر سکیں ۔ جب پسماندگی کی بنیاد پر آپ ریزرویشن دینا چاہتے ہیں تو میرا بھی یہ مطالبہ ہے کہ مسلمانوں کو بھی ریزرویشن دیئے جائیں ۔ آپ جانتے ہیں کہ آندھرا پردیش میں ٦٠ - ٧٠ لاکھ مسلمان ہیں لیکن اسمبلی میں کتنے مسلمان ایم ۔ ایل ۔ ایز ہیں ۔ اس طرح ملازمتوں میں مسلمانوں کی تعداد کیا ہے ۔ یہاں پر تقریباً ٦٧ ڈسٹرکٹ ججس ہیں لیکن آپ غور فرمائے کہ ان میں سے ایک بھی مسلمان ڈسٹرکٹ جج نہیں ہے ۔ اس سے آپ اندازہ کر سکتے ہیں کہ یہاں پر سیکولرازم کا کیا حال ہے ۔ پسماندہ طبقہ سے تعلق رکھنے والے ایک آدمی کو زمین پٹہ پر دی جاتی ہے لیکن اس کے بازو ایک غریب مسلمان رہتا ایکن اسکو زمین پٹہ پر نہیں دی جاتی ۔ آخر سمجھ میں نہیں آتا کہ سوشلزم کا یہ عجیب و غریب معشوقانہ انداز کیوں اختیار کیا جارہا ہے ۔ جب پسماندگی بنیاد پر ایک غریب جھونپڑی والے کو زمین دیتے ہیں تو اس کے بازو رہنے والے دوسرے غریب آدمی کو بھی زمین دیجئے بلا لحاظ اسکے کہ وہ کس فرقہ سے تعلق رکھتا ہے اس کو بھی وہی سہولت ملنی چاہئے ۔ لیکن ایسا نہیں ہورہا ہے اور ایک عجیب و غریب قسم کی پالسی اختیار کی جارہی ہے جسکی وجہہ سے ایک طبقہ کی تباہی و بربادی ہوتی چلی جارہی ہے ۔ میرا مطالبہ یہ ہے کہ ووٹنگ سسٹم بھی بدلا جائے تو زیادہ بہتر ہوگا ۔ آندھرا پردیش میں تناسب آبادی کے لحاظ سے ایک بھی ہریجن چیف منسٹر نہیں بن سکا ۔ انکی آبادی ہندوستان میں تقریباً ٤٦ کروڑ ہے ۔ ریڈیز چیف منسٹر بن سکتے ہیں لیکن بیچارے ہریجن چیف منسٹر نہیں بن سکتے ۔ میں یہ کہونگا کہ جب آپ ہریجن سے محبت اور ہمدردی کا دعوی کرتے ہیں تو ان کو بھی چیف منسٹر بننے کا موقع دیں تو ہم سمجھینگے کہ واقعی آپ کے دل میں ان کے لئے ہمدردی ہے ورنہ افیون کھلا کھلا کر ان کو اپنے ساتھ لگا رکھنے سے کوئی فائدہ نہیں ہے ۔ جب تک ان کے لئے ٹھوس بنیاد پر کوئی کام نہ کیا جائے کوئی فائدہ نہیں ہوگا ۔ ہریجنوں کی آبادی ہندوستان میں ١٢ کروڑ سے زیادہ ہے ۔ اگر واقعی ان سے آپ کو ہمدردی ہے تو ان کو کام کرنے کا موقع دیا جائے تو زیادہ بہتر ہوگا

شری گیان پرکاشم -- انہیں بھی چیف منسٹر بننے کا موقع دیا گیا ہے ۔

شری سلطان صلاح الدین اویسی — جی ہاں میں تعداد بتا سکتا ہوں ۔ میں

بھی اسمبلی ... ایک دفعہ بے چارے سنجیوا صاحب کو چیف منسٹر بنایا گیا ... دوسرے چیف منسٹر بنے ہیں کیا آپ بتا سکتے ہیں اس لئے میں ... کہ ... ایک دفعہ ان کو چیف منسٹر بننے کا موقع دیں تاکہ وہ اپنے مسائل آپ حل کر سکیں۔ لیکن اس طرح کا کوئی ٹھوس اقدام آپ نے نہیں کیا۔

శ్రీ బి. మచ్చీంద్రరావు (సికింద్రాబాద్ కంటోన్మెంట్):— ఈ 45 వ సవరణ బిల్లును సమర్థిస్తూ తమద్వారా కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను. తరతరాలుగా అట్టడుగున పడివున్న హరిజనులకు యీ సవరణ ద్వారా లాభం చేకూరుతుందా ? అంటే అనుమానమే కలుగుతున్నది. హిందువులు తమపై జరిపిన దౌర్జన్యాలకు, పెట్టిన కష్టాలను, అత్యాచారాలకు సహించలేక హరిజనులు ఇతర మతాలలోకి క్రైస్తవ, ముస్లిం మతాలలోకి వెళ్ళిపోయారు. అదే విధంగా యీనాడు మహారాష్ట్రలో నియోబుద్ధిజమ్‌లోకి ఇది ఎందుకు వెళ్ళారంటే డాక్టర్ అంబేడ్కర్ గారు చెప్పారు ఇది ఎవరి దయాధర్మ భిక్షం కాదు ... ఎవరు కానివ్వండి జనతా కానివ్వండి, కాంగ్రెసు కానివ్వండి, ఇది ఎవరి దయాధర్మ భిక్షం కాదు. ఇది మా హక్కు, ప్రజలందరితో సమానంగా మేము కూడ పని చేస్తున్నాం. ప్రాజెక్టులు కట్టడంగాని, బావులు త్రవ్వడంగాని, భవన నిర్మాణం లోగాని ఎక్కువ సంఖ్యలో మా లేబర్ వుంది. ఇందులో మా కృషి ఎక్కువగా ఉంది. అందువలన, హిందువులలోను, ఇతరులతోను అందరితోను సమానంగా ఉండే హక్కు మాకు వుంది ఇది ఎవరో దయతో పెడుతున్న భిక్షం అనుకోడానికి వీల్లేదు. ఇవాళ కాంగ్రెసు వుండవచ్చు ... ప్రభుత్వంలో ఎవరు వున్నప్పటికి యిది ఒక హక్కుగా మాకు ఉంటుంది. ఈ సవరణను గట్టిగా, సక్రమంగా అమలుజరపాలని నేను కోరుతున్నాను. యావద్భారత దేశంలోను హరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నట్లు పెరుమాళ్

12-10 p.m. నివేదికలో చెప్పారు. వాటిని అరికట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ఈ సవరణను వారు సమర్థిస్తున్నందుకు సంతోషం. ఆర్థిక విప్లవం రావలసి ఉంది. ఆర్థిక అసమానత్వం పోవాలి విద్యాభివృద్ధి చెందాలి. ఇది సాధించడానికి వీలుగా రిజర్వేషన్లు పది సంవత్సరాలే కాదు, ఇంకా పొడిగించవలసి ఉందని కోరుతున్నాను. బీహారులో కాని యు.పి.లో కాని ఎక్కడ చూచినప్పటికి హరిజనులకు అన్యాయాలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటని అరికట్టాలి. ఒక్క రిజర్వేషన్ల వల్లనే హరిజనులకు మేలు జరుగదు. హిందువుల హృదయాలలో మార్పు రావాలి. అటువంటి మార్పు రానంత కాలం వట్టి రిజర్వేషన్ల వల్లనే ఏదో మేలు కలుగుతుందని అనుకోడానికి లేదు. అటువంటి మార్పు రావాలని నేను కోరుతున్నాను. ఇప్పుడే మిత్రులు కాశయ్యగారు చెప్పినట్లు, హరిజనులకు రిజర్వేషన్లు ఉన్నప్పటికి అనేక చోట్ల అమలు కావడం లేదు. ఇండ్ల స్థలాల విషయంలో స్కాలర్‌షిప్స్ విషయంలో హరిజనులు అనేక ఇబ్బందులకు గురి

అవుతున్నాను. ... వధు ... ఇవ్వడం లేదు. మాక్కూ హక్కు ఉంది. మేమూ ... మే ... మేము మెలగా లంటే మీ ... యాలలో మాకు ... సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన ... గిరిజనులకు ఆర్థిక సమానత్వం వచ్చే వరకు విద్యాలయాలలో ... రిజర్వేషన్లు తప్పకుండా అవసరం. ఇందులో పార్టీ విభే ... కొంతమందికి అసూయ ఉండ వచ్చును. ... సక్రమంగా అమలు కావడంలేదని ... లో పార్టీ విభేదాలు లేకుండా హరిజన మిత్రులంద ... ఒక్క మాటగా నిలబడాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ ... (... -I): అధ్యక్షా, గత 30 సంవత్సరాలలో ... దూరం. స్వతంత్రం రాకముందు కూడా రాజకీయ ఉద్యమం తో పాటు ... సాంఘిక విప్లవాన్ని కూడా తీసుకువచ్చారు. గత 32 సంవత్సరాలలో The attitude in the society has greatly changed. దీనిని ... కాదనలేరు. రిజర్వేషన్లు లేకపోతే అక్కడ పై చేయలేని ... ఈ నాడు హరిజనులు అక్కడ పై చేసారు. చేస్తున్నారు. అందువల్ల ఏమీ జరగ లేదనడం నిజం కాదు. ఈ రిజర్వేషన్లను అంబేద్కర్ మహాశయుడు రాజ్యాంగంలో పెట్టినప్పుడు దీనిని ఒక లక్ష్యంగా పెట్టలేదు, ఒక సాధనం క్రిందే పెట్టారు ... is only a means and not an end' వారు ... సంవత్సరాల మాత్రమే ... ఉండాలి అన్నారు. అంటే ఇది సంవత్సరాలలో ... హరిజనులు ... రావాలని, వస్తారని ఆశతో పెట్టారు. ఐతే జరుగుతున్నదేమంటే -- ఈ దేశంలో అన్ని పార్టీలు ఎపుడో ఒకప్పుడు, ఎక్కడో ఒక చోట అధికారంలోనికి వచ్చాయి. ఏ పార్టీ ఐనప్పటికి వారికి కావలసిన హరిజనుల వోట్లు తప్ప వారు ముందుకు రావడం కాదు. వారికి రిజర్వేషన్లు అవసరం లేని పరిస్థితి వస్తే వారికి వోట్లు సంపాదించే సాధనం పోతుందనే దురదృష్టకరమైన యాటిట్యూడ్ వల్ల ఈ నాటికి హరిజన సోదరులు ఈ స్థితిలో ఉన్నారని చెబుతున్నాను. ఇది చాలా డేంజరస్. ఒక పార్టీ కాదు, ఏ పార్టీ ఐన ఇదే దోరణి. వది సంవత్సరాలు మాకు అధికారం ఇవ్వండి, ఎట్లా చేస్తామో చూడండి అన్నారు రాజేశ్వరరావు గారు. కేరళలో వారు ఎంత కాలం పరిపాలన చేసారండి? నంబూద్రిపాద్ గారు కూడా చేసారు. పశ్చిమ బెంగాలులో చేస్తున్నారు. వారు చేసిన ఉద్ధరణ ఏమిటి అని అడుగుతున్నాను. We Indians as a nation are imbecile irrespective of the party to which we belong.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:-- ఆన్ ఎ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ వారు దయచేసి కేరళకు వెళ్ళి, ఎన్ని లక్షల ఎకరాలు పంపిణీ చేసారో, ఎంతమంది హరిజనులకు దొరికిందో చూడమనండి. అటువంటిది భారత దేశంలో ఏ రాష్ట్రంలోనైనా చూపిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు:—అదెంత, సముద్రములో కాకిరెట్ట అని చెబుతున్నాను. వారికి తెలుసు, వారికి కూడా అంతరాంతరాల్లో తెలుసు. మన దేశంలో హారిజన సోదరుల స్థితి ఎట్లా ఉందో, వారికి చేయవలసినంత చేయగలిగి కూడా చేయడం లేదని అందరికి తెలుసు. పది సంవత్సరాలలో జపానులో 99 శాతం అక్షరాస్యత తీసుకువచ్చినప్పుడు 34 సంవత్సరాలలో హారిజన సోదరులలో ఎంతమందిని చదివించామని అడుగుతున్నాను. బ్రతకాలంటే ముఖ్యమైనది చదువు. ఇంతకాలంగా వారందరిని అక్షరాస్యులుగా ఎందుకు చేయలేకపోయారు? వారి కాళ్ళ మీద నిలబడేట్లు ఎందుకు చేయలేదు? ఆ నాడే మిగతా వారితో సమానంగా కోర విప్పుకుని తిరుగుతారు. శుభ్రమైన ఇల్లు ఉంటే స్టాండర్డు ఆఫ్ లివింగ్ పెరుగుతుంది. మనం ఎందుకు ప్రొవైడ్ చేయలేకపోతున్నాం? రిజర్వేషన్లు ఇచ్చి ఉద్ధరిస్తున్నాం అనడం తప్ప ఏ ఒక్క పార్టీకైనా ధైర్యం ఉన్నదా రిజర్వేషన్లు తీసివేస్తాం అని చెప్పడానికి? లేదు. మనకు వోట్లు కావాలి. మా పార్టీ ఐనా ఏ రాడికల్ పార్టీ ఐనా అదే పరిస్థితి. We are not sincere. మన హృదయాలలో ఉన్నది చెప్పలేం, మనం నమ్మింది మనం ఆచరించలేము.

శ్రీ కె. గోవిందరావు :— వారి హృదయంలో ఉన్నది చెప్పాలని కోరుతున్నాను, మరేమీ భయం లేదు.

శ్రీ ఎస్. ఆళ్వారు దాసు :—తమకు మనవి చేసేదేమిటంటే ఇది చాలా డేంజరస్. ఇదే యాటిట్యూడ్ పెర్పెచ్యుయేట్ ఐతే, కంటిన్యూ ఐతే, హారిజనులను క్రిందనే ఉంచి మిగతావారు అధికారంలో ఉండేందుకు ఒక కాన్స్పిరసీ అన్ని పార్టీలు కలిసి చేస్తున్నాయని ఇది అన్యాయమని మనవి చేస్తున్నాను. వారు మనతో సమానం ఐతే మన చేతులలోనుంచి అధికారం జారి పోతుందనే బెంగవల్ల అధికారం మన చేతులలో ఉండాలంటే ఈ రిజర్వేషన్లు అనే కారెట్ను చూపిస్తే సరిపోతుంది, వారు అట్టడుగున ఉంటారనే మనస్తత్వం. ఇది చాలా డేంజరస్.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

రిజర్వేషన్లు ఇవ్వడంలో అట్టడుగున ఉన్న వారికే కాకుండా ఒక స్థాయికి వచ్చిన వారికి ఇవ్వడంలో న్యాయం ఏమిటి? కలెక్టరు గారి అబ్బాయి ఓ జాతికి చెందిన వాడైనా ఏ కులానికి చెందిన వాడైనా ముందుకు వస్తాడు. కలెక్టరు హారిజనుడు వుంటే అవకాశము ఆయన కొడుకుకు వస్తుంది తప్ప పేద హారిజనుడి బిడ్డకు అవకాశము రాదు. వారికి, వీరికి పోటీ పెట్టడం న్యాయం కాదు. ఒక స్థాయికి చేరుకొన్నవారికి రిజర్వేషన్స్ లేకుండా వుంటే తక్కిన హారిజనులకు అవకాశం వస్తుంది. తక్కినవారు కూడా ముందుకు రావడానికి అవకాశం వుంటుంది. వారికి 10 సంవత్సరాలపాటు రాజ్యాన్ని అప్పగించాలన్నారు రాజేశ్వరరావుగారు. లక్ష్యములో వారికి మాకు ఏమీ తేడా

లేదు. అందరం కోరుకొనేది సమ సమాజ స్థాపనే. అనుసరించే మార్గాలలో తేడా వుంది, వ్యక్తి స్వాతంత్ర్యము కావాలని, ప్రజాస్వామ్యము కావాలని అంటున్నాము. 10 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వాన్ని వారి చేతులలో పెడితే మరల ప్రజాస్వామ్యము ఈ దేశములో వుంటుందా? ఎన్నికలు వుంటాయా? ఒకే పార్టీ నియంతృత్వము రాదా? దాని ఫలితము అదే తప్ప హరిజనోద్ధరణ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (కమలాపూర్) :—అధ్యక్షా, అళ్వార్ దాస్ గారు మాట్లాడినది విన్న తరువాత నాకు ఒకటి అన్పిస్తున్నది. దేశములో 8 కోట్ల మంది యిళ్లు లేని వారు వున్నారు. అల్వార్ దాస్ గారికి కూడా ఇల్లు లేదట. వీరిని కూడా రిజర్వేషన్ లిస్టులో చేర్చవచ్చు. దానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. మనము ఎక్కడకు పోతున్నాం? మన గమ్యము ఏమిటి? 30 సంవత్సరాల పాలన తరువాత పరిస్థితి అంతా అయోమయంగా వుంది. చాల శోచనీయంగా వుంది. కాంగ్రెసు (ఐ) పెద్దలు 30 సంవత్సరాలు రాజ్యము చేసి కూడా ఎవరో చేయలేదు అనడం విడ్డూరంగా వుంది. వారు ఏమీ చేయలేదని మేము అంటే ఎందుకు వారు అభ్యంతరంగా తీసుకొంటారు? 15 సంవత్సరాలకు పూర్వము 30 శాతము బిలో ది పావర్టీ లైన్ వుంటే ఇప్పుడు 52 శాతము చేశారు. గిరిజనులలో 8 తెగలు వున్నారు. లంబాడీలు, ఎరుకలు, యానాది, సుగాలీలు అంటూ వున్నారు. వీరిని హరిజన, గిరిజనులలో చేర్చాము. దానివల్ల రిజర్వేషన్స్ జాబితా పెరిగింది. మనము కూడా కొంత కాలమయ్యేసరికి ఆ జాబితాలో చేరుతామేమో అనే భయం వుంది. కొండకుమ్మరి, ముదిరాజ్, గాసీ కమ్యూనిటీలని హరిజన, గిరిజనులలో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. మనము ఎటు పోతున్నాం? మన గమ్యము ఏమిటి? ఈ రాజ్యాంగ సవరణ అంటూ మొసలి కన్నీరు దేనికి? రెడ్డి, కమ్మవారు కూడా ఆ జాబితాలో చేరుతారు కొంతకాలానికి, మొత్తము అంతకు సవరణ రావలసి వస్తుంది. కాంగ్రెస్ పార్టీవారికి సిన్సియారిటి కాని, సీరియస్ నెస్ కాని లేదు. ఓట్ల కోసము చేస్తున్నాం. 30 సంవత్సరాలు అయిపోయినవి, ఇంకొక 10 సంవత్సరాలు వచ్చేది ఏమిటి ? ప్రణాళికా సంఘము రిపోర్టు ప్రకారం దేశములో ఉత్పత్తి అయ్యే ఉత్పత్తిలో నూటికి 80 మంది వున్న అట్టడుగు ప్రజలు 19 శాతం ఉత్పత్తిని ఉపయోగిస్తున్నారు. మిగతాది పైన వున్న 20 శాతం మంది ఉపయోగించుకొంటున్నారు. ఇది తారుమారు కావాలి. ఇందిరాగాంధీ కాని, ఆమె నాయన కాని చేసిన కార్యక్రమము ఏమిటి ? 1950 లో బిర్లా ఆస్థి 50 కోట్లు వుంటే ఇపుడు 1100 కోట్లు అయింది. ఇట్లా తాతా, బిర్లాల ఆస్తులను పెంచుకొంటూ ప్రభుత్వ యాజమాన్యాన్ని పూర్తిగా ఖతం చేస్తే ప్రభుత్వం రిజర్వేషన్స్ పొడిగించి అవకాశం ఎవరికి యిస్తారు? వచ్చే పరిశ్రమలు అన్ని తాతా బిర్లాలవే. 50 కోట్లు ఆస్థి వున్న బిర్లాను 1100 కోట్లు కలవానిగా చేస్తే ఇందిరా గాంధీగారు ఎవరిని బాగు చేసేది ? లాండ్ సీలింగ్ ఏమీ సహాయపడదు ? 12-20 a.m.

గ్రామాలలో వున్నవారి భూముల పైన సిలింగ్ పెడితే దేశము బాగుపడదు. అర్బన్ ప్రాపర్టీ మీద, ఇన్‌కమ్ మీద సీలింగ్ పెడితే వారి సిన్సియారిటీని అంగీకరిస్తాం. 50 శాతము ఓట్లు వారికి వచ్చినట్లు చెబుతాము. [illegible] వేంచుతూ, వారిచ్చే డబ్బుతో ఎన్నికలలో గెలుస్తూ [illegible] గిమ్మిక్స్ [illegible] గిమ్మిక్స్ మాకు అర్థమైనా [illegible] బిర్లాలకు మనను అర్థము [illegible] వారి లిస్టులో మన పేర్లు లేవు. మనము అయినా సిన్సియర్‌గా అమలు చేస్తామా? అంటే చేయడం లేదు. 14 శాతం రిజర్వేషన్స్ ఏ జిల్లాలో అమలు అయింది? ఎక్కడా కాలేదు. సిటీలో వుండే వారి పిల్లలకు చేస్తున్నారు. గ్రామాలలో వుండే హరిజనులకు ఏమి సదుపాయాలను కల్పిస్తున్నారు? అర్బన్, రూరల్ బయాస్ [illegible] గ్రామాలలోని హరిజనులు [illegible] వుంటారు.

శ్రీ జ్ఞానప్రకాశం (దర్శి):—అధ్యక్షా, రిజర్వేషన్ బిల్లును నేను సమర్థిస్తున్నాను. [illegible] మీద [illegible] హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికి రిజర్వేషన్స్ [illegible] ఈ వర్గాల వారికి న్యాయం జరగాలనే ఉద్దేశ్యముతో డా. అంబేద్కర్ [illegible] దేశములో అనేక [illegible] ఈ సెటప్ లో రిజర్వేషన్స్ లేకుండా వెనుకబడిన [illegible] వారికిదే మార్గమని ఒక యార్డ్‌స్టిక్ పెట్టి వారిని [illegible] దేశము [illegible]

[illegible]p.m. వచ్చి [illegible] సదుపాయము లిబర్టీస్ [illegible] అధ్యక్షా, [illegible] అంధ్రప్రదేశ్ [illegible] [illegible]

ఇందిరా గాంధి రిజర్వేషన్సు పెడుతు దని పది సంవత్సరాలకు రాటిఫై చేస్తుందనే విశ్వాసముతో భారతదేశము లో ఇందిరమ్మను గెలిపించారు. అంతేకాదు, రాటిఫికేషను గురించి ప్రభుత్వాలు అయినా అడ్డు తలిగితే అప్రభుత్వాలను దించడానికి ప్రయత్నం చేస్తుంది ఒవైసీగారు చెప్పినట్లు బలహీనవర్గాలకు మైనారిటీవర్గాలు అయిన క్రిష్టియన్సు ముస్లిమ్సుకు కూడ సహాయం జరగాలి. ప్రపంచములో 80 కోట్లువు చే భారతదేశములో 2కోట్లు ఆంధ్రదేశములో 12లక్షలు వున్నారు. వారిప్రాతినిధ్యము వెనుకబడివు ది. ఇక్కడ క్రిష్టియన్సునుఫార్వర్డు అంటున్నారు. అక్కడవూర్లలో మాలమాదిలు అంటున్నారు. వారిపరిస్థితి లను మెరుగుపర్చాలి టీచింగ్ సైడ్ న, హాస్పిటల్స్ లో దేశానికి సేవ చేయాడానికి క్రిష్టియన్సు వుంటారు క్రిష్టియన్సు మతం పుచ్చుకున్నవారె హరిజనులుగానే వున్నారు. వారిలో 90 పర్సంటు [illegible] బాల నుండివచ్చారు. ఆకుటుంబాలవారు సేవచేయడానికై మతం పుచ్చుకొన్నందుకు ఫార్వర్డు అయిపోయారని ఎడ్యుకేషనులో స్కాలర్ షిప్స్ లివింగ్ స్టాండర్డులో బెటర్ మెంటులేకు డ పోయినవి. వారికి రిజర్వేషను కల్పించాలని కోరుతూ యీఅవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలువుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి దనసూర్యవతి(నిడుమోలు):— అధ్యక్షా, ఏసందర్భంగా అయితే [illegible] బిలును ప్రవేశ పెట్టారో హృదయపూర్వక అభినందనలతో బలపరుస్తున్నాను [illegible]

వారుగానే వున్నారు [illegible] రిజర్వేషను [illegible] ని

అరిజర్వేషన్సు [illegible]

[illegible]

[illegible] రించే పని చేయడంలేదు. ఇంకా [illegible] విన్నవించుకుం కోంటున్నాను. ముఖ్యంగా నా నియోజక [illegible] దిలవరిగూడెం గ్రామాల్లో మాగాలు 20 సంవత్స [illegible] కొరకు పిటిషన్సు పెట్టుకుంటే రైతులు అష్టపడి హైకోర్టు వ ండి స్టే తెచ్చుకొన్నారు. ప్రభుత్వం కూడ స్టే యిచ్చింది. ఏ [illegible] ప్రజానీకానికి [illegible] రిజర్వేషన్సు పెడుతున్నామని చెబు తుదో అప్రభుత్వమే స్టే [illegible] 20 సంవత్సరాల [illegible]

కోర్టుల్లో వుంటూ బాధపడు [illegible]

[illegible] చేస్తున్నందుకు [illegible]

[illegible]

[redacted]

అన్ని విధాల సహకరించి వారిని అభివృద్ధి చేయాలని మనవి చేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నరసాపూర్):—అధ్యక్షా, ఈనాడు ఏ రిజర్వేషన్ను గురించి అయితే అమెండుమెంటు తెచ్చారో దానిని మేము హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. రిజర్వేషను అనే పదం యొక్క ప్రాధాన్యత ఏమిటో మనం గమనించాలి రిజర్వేషను ఎందుకు చేయవలసి వస్తున్నది ఎందుకంటే ఆర్థిక అసమానతలు వుండి సాంఘికంగా బాధలు పడుతున్నవారిని ఆ బాధల నుండి విముక్తి చేయడానికే యీ రిజర్వేషను అనేది పెట్టబడి ది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 30 సంవత్సరాలుగా రిజర్వేషన్ను చేస్తూ పోతున్నాము, ఇంకా వంద సంవత్సరాలు యిప్పుడున్న పద్ధతిలోనే రిజర్వేషన్ను కొనసాగిస్తే కూడ వుపయోగం వుండదు అట్టడుగున వున్న హరిజన గిరిజన పేద ప్రజలు పైకి రావడానికి ఏ శక్తులు అయితే అడ్డం వస్తున్నాయో వాటిని నిర్మూలించేంత వరకు యీ వర్గాలు ముందుకు పోవు యీ దేశము సస్యశ్యామలం కాదు. ఈ శక్తులే భూసంస్కరణ విధానాన్ని వివరీతంగా అడ్డగిస్తున్నవి. పెట్టుబడిదారీ విధానము హరిజన గిరిజన బలహీనవర్గాలను దోపిడి చేస్తున్నది దాని పర్యవసానమే రిజర్వేషన్ను వుపయోగించకుండా పోతున్నవి ఏ శక్తులైతే అడ్డు పడుతున్నవో వాటిని నిర్మూలించడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు ఉదాహరణకు చెబుతాను. రాజ్యాంగంలో రిజర్వేషన్ను వున్నవి. చట్టాల్లో రిజర్వేషన్ను యిస్తున్నాము. సమితి యాక్టులో రిజర్వేషన్ను పెట్టాము. కాని ఆ రిజర్వేషన్ను అడ్డు తగిలే శక్తులను, వర్గాలను ఎట్లా నిర్మూలించాలి అనేది ప్రభుత్వం ఆలోచించడం లేదు సమితి యాక్టులో 14 పర్సెంటు రిజర్వేషను పెట్టాం. అంతోటి కాక యీనాడు గ్రామాల్లో అది ఎట్లా అమలు జరుగుతున్నది? ఏ సీటు అయినా హరిజనులకు రిజర్వు చేస్తే అగ్రకులాల వారు భూస్వామ్య శక్తులు ఆ సీటుకు సంబంధించిన గ్రామాలు రిజర్వ్‌డ్ సీటు క్రింద రాకూడదని కోర్టుకు వెళుతున్నారు. చాలా విచారకరమైనటువంటి విషయం. కాంగ్రెస్ (ఐ) గా చలామణి అయ్యే భూస్వామ్య శక్తులు భూవగింట, గండ్లకోట అనే నాలుగైదు గ్రామాలు రిజర్వ్‌డ్ సీటు క్రింద వుండకూడదని కోర్టుకు వెళ్లారు. హరిజనుల తరపున మేము ఫైట్ చేస్తున్నాము. దానితో వారి ఆ ప్లాను విఫలం అయిపోయింది ఇంకొక ప్లాను వేశారు. తాలూకా సమితి విభజన సందర్భములో ఆ గ్రామాలను యింకొక తాలూకాలో కలుపమని ఆ శక్తులు పని చేస్తున్నాయి. ఎవరి మీద నింద వేయడం కాదు. ఈనాడు రాజకీయ పార్టీలు అన్ని, కాంగ్రెస్ గాని కమ్యూనిస్టు పార్టీ గాని, మార్క్సిస్టు పార్టీ గాని యితర పార్టీలు గాని ఏ ఆశయం, ధ్యేయం కొరకు అయితే రిజర్వేషన్ను పెట్టామో ఏ అట్టడుగున వున్న వారికొరకైతే పెట్టామో వారికి లాభం చేకూరునట్లు అందరు సమిష్టిగాపని చేయాలి అప్పుడే ఆ ధ్యేయం నెరవేరుతుంది.

[illegible] p. m. కాబట్టి ఈనాడు ప్రధానంగా ఒకటి మూల కారణం ఉంది. పెట్టుబడిదారీ

విధానం ఉన్నంతవరకు, భూస్వామ్య విధానం ఉన్నంతవరకు హరిజనులకు, గిరిజనులకు ముక్తి లేదని మనవి చేస్తున్నాను. మీరు ఏ దేశ చరిత్ర అయినా చూడండి. ఈనాడు అమెరికాలో చూడండి. నీగ్రోల పరిస్థితి ఏమిటి? అక్కడ కూడా అదేవిధంగా ఉంది. 30 సంవత్సరాల నుంచి దేశాన్ని పరిపాలిస్తున్నారు. అయినా హరిజన, గిరిజన, బలహీన వర్గాల పరిస్థితి అదేవిధంగా ఉంది. మనం వారికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నాము. కాని వేరువేరుగా ఇస్తున్నాము. ఆ విధంగా చేయకూడదు. దీనికి మనం ఒక ముమ్మెంటు నడిపించాలి. హరిజనులకు ఇళ్ల స్థలాలు ఇస్తే వారి ప్రక్కన అగ్ర కులాల వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. వారి ప్రక్కన ముస్లిములకు ఇవ్వాలి. అలాగ ఇస్తే గ్రామాలలో కులతత్వ విధానం సమసి పోతుంది. ఈనాడు మనం ఒక అమెండుమెంటు పాస్ చేస్తే సరి పోదు. దీనికి ఒక విప్లవాత్మకమైన ఉద్యమం నడిపించాలి. దీనికి అందరూ ముందుకు రావాలి. మానసికంగా కొంత ముందుకు రావాలి. దీనికి కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు ఆస్థి హక్కు నిర్మూలించడానికి గురించి కాని హరిజనుల గురించి, గిరిజనుల గురించి, ముస్లిముల గురించి, బలహీన వర్గాల గురించి ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా కమ్యూనిస్టు పార్టీ ముందుండి, అగ్ర గామిగా ఉండి పోరాటం చేయడానికి సిద్ధంగా ఉందని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్య నాయుడు:—అధ్యక్షా, ఈనాడు ఈ రాజ్యాంగ సవరణ ఏదైతే ఉందో—10 సంవత్సరాలపాటు ఇతర రిజర్వేషను పొడిగించే ఈ తీర్మానాన్ని జనతా పార్టీ హృదయపూర్వకంగా బలపరుస్తున్నది. ఇంతకు ముందు మిత్రులు అనేకమంది అనేక మాటలు చెప్పారు. కొంతమంది మహానుభావులు జనతా పార్టీపైన కొన్ని ఆరోపణలు వేసి వెళ్ళిపోయారు. జనతాపార్టీ టికెట్ కోసం అప్లయి చేసి జనతా పార్టీ టికెట్ దొరకక వేరే పార్టీలో చేరిన మహానాయకులు రెండు విసుర్లు విసిరి కనిపించకుండా ఇక్కడినుండి వెళ్లి పోయారు. వారందరికి చరిత్రే సమాధానం చెబుతుంది వారి అంతరాత్మే మనసులో గోచరిస్తుందనే నమ్మకం నాకు ఉంది. అందువల్ల వారి గురించి నేను సమయం వృధా చేసుకోను. అసలు ఈ రిజర్వేషన్సు కొనసాగించే విషయంలో ఎవరికి భేదాభిప్రాయం లేదు. ఈ రిజర్వేషన్సు కొనసాగించాలని, 10 సంవత్సరాలు పొడిగించాలని మేము కూడా కోరుకుంటున్నాము. మేము ఆ విధంగా ముందుకు వచ్చాము. ఆ విధంగా పార్లమెంటులోను, ఇక్కడ మేము సమర్థిస్తున్నాము. ఇది 10 సంవత్సరాలు కాదు, 20 సంవత్సరాలు కాదు 30 సంవత్సరాలు కాదు—ఈ విధంగా పొడిగించుకొని పోయినంతమాత్రాన సమస్యలు పరిష్కారంకావనే విషయం మన అనుభవం ఏదైతే ఉందో అది చాటి చెబుతున్నదని మనం గుర్తించాలి. గత 30 సంవత్సరాలుగా మనం రిజర్వేషనులు పాటించి నప్పటికి సమాజంలో ఉన్న ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో వారికి

సమానమైన అవకాశాలు కల్పించే నాయకులయొక్క దృక్పథాలలో, అగ్రగామిగా ఉన్న వ్యక్తులయొక్క దృక్పథంలో మార్పు రానిదే, ఆ విధంగా మిగతా వర్గాలను కూడా పైకి తీసుకొని వెళ్లాలనే భావం ఉన్నత వర్గాలలో కలుగనిదే ఈ పరిస్థితులలో మార్పు రాదని మనకందరికి తెలుసు ఆంధ్ర రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఎంతవరకు చేసిందని నేను అడుగుతున్నాను ? మీరు మిగతా వారం దరిని విమర్శించే బదులు ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోండి. హరిజనుల, గిరిజనుల ఓట్లు సంపాదించడం కోసం ప్రతి ఒక్క రాజకీయ పార్టీ పోటీపడుతున్నది. ఈ సందర్భంలో శ్రీ ఆళ్వార్ దాస్‌గారు చెప్పినది వాస్తవం. అది రాజకీయ పార్టీలయొక్క బలహీనత కావచ్చు లేక అది వారియొక్క లక్షణం కావచ్చు. దానిని గురించి నేను విమర్శించడం లేదు. కాని అధికారంలో ఉన్న వారు 30 స వత్సరాల తరువాత ఈ రిజర్వేషన్స్‌ను ఈ విధంగా పొడిగించవలసిన పరిస్థితిని తీసుకొని రావడానికి కారకులైన మీరు ఇంకొకరిని వేలు ఎత్తి చూపించడం అనేది సమంజసంగా ఉందా అని ఆలోచించాలని కోరుతున్నాను. షెడ్యూల్డు కాస్టు కమిషను వారు ఇటీవల ఒక రిపోర్టు ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 30 సంవత్సరాల తరువాత దేశంలో జరిగినటువంటి ఎట్రాసిటీస్‌లో ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక శాతం జరిగినవని చెప్పారు. The higest percentage of atrocities are committed in Andhra Pradesh. The Government is ruled by Dr. M. Channa Reddy. The Government is ruled by Mrs. Indira Gandhi....అదేకాయి మనాల ఈరన్న ఉదంతం ఉంది. సాటి శాసనసభ్యుడిని దేవాలయానికి వెళ్లనివ్వని ఉదంతం ఇక్కడ జరిగింది. ఎందుకు మనం రిజర్వేషన్స్ పెడుతున్నాము? ఒక హరిజనుడు శాసనసభ్యుడైతే సమస్యలు పరిష్కారం అవుతాయా? ఒక కీ పొజిషనుకు హరిజనుడు వస్తే కొంత మార్పు తీసుకొని రావడానికి ప్రయత్నం చేస్తాడు, దానివల్ల కొంత మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఈ రిజర్వేషన్స్ ఎక్స్టెండు చేస్తున్నాము. ఇక్కడున్న ముఖ్యమంత్రిగారు హరిజన మంత్రులను తొలగించారు. అయినా మాట్లాడేవారు లేరు. ఇంకా కొద్ది మంది హరిజన మంత్రులు ఉన్నారు కదా అంటున్నారు. ఉన్నవారికి ఏమి పోర్టు ఫోలియోలు ఇచ్చారు? ఏదైన ముఖ్యమైన పోర్టుఫోలియో వారికి ఇచ్చారా? వారికి పోర్టుఫోలియోలు మార్చడంవల్ల నాకు వచ్చే లాభం గురించి కాదు. The very thinking of the State Government is on wrong ways. They are talking about the poor and they are favouring the rich. హరిజనుల పేరుతో, గిరిజనుల పేరుతో, పేదవర్గాల పేరుతో వారి ఓట్లు సంపాదించుకొని వారి భజన చేస్తూ తమ చేతిలో ఉన్న అధికారాన్ని సరిగా మిగతా వర్గాలకు ఇచ్చే సందర్భంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూపిస్తున్నదా, లేదా అని ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను. నిన్న కాక మొన్న ఒక విషయం పత్రికలలో వచ్చింది. హైదరాబాద్ నగరంలో టీచర్సు ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్ ఇనాగురేషను ఫంక్షను జరుగుతూ ఉంటే ఒక వికలాంగుడైనహరిజనవ్యక్తి వేదికమీదకు వెళ్లి హరిజనులయొక్క, గిరిజనుల యొక్క

సమస్యలను చెప్పుకోవాలంటే వీలుపడలేదు. సాక్ష్యాత్తు రాష్ట్ర మంత్రి వేదిక మీద ఉండగా, స్టేట్ గవర్నమెంటు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు డైరక్టరు వేదిక మీద ఉండగా అతను మెడపట్టి నెట్టి వేసిన ఉదంతం ఆంధ్ర రాష్ట్రంలో జరిగిందా, బైట జరిగిందా అనే విషయం ఆలోచించుకోవాలని అధికార పార్టీ సభ్యులను కోరుతున్నాను. శంకరన్‌గారు హరిజనుల కోసం, గిరిజనుల కోసం, పేద వర్గాలకోసం చేసిన సేవ గురించి మనం రాష్ట్రంలో ఏ మూలకు వెళ్ళినా చెబుతారు. చివరకు కందుకూరు తాలూకాలోని గ్రామాలకు వెళ్ళి మీకు ఎవరు సహాయం చేసారని హరిజనులను, గిరిజనులను, పేదవర్గాలను అడిగితే శంకరన్‌గారి పేరు చెబుతారు. వారిని ఏమి చేసారు? ఏ ఆరోపణలమీద వారిని బైటకు పంపించారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తూ ఉంటే ఏ విధంగా మేలు జరుగుతుందని మేము ఆశించాలి. వారు చెబుతున్న మేలు మేము చూస్తూ ఊరుకుండాలా? హరిజనులు మోసపోయారు. వారిని మోసం చేస్తున్నారు కూడా. వెనుకబడిన కులాల విషయంలో, హరిజనుల విషయంలో మాకు మేము సాటి అని మీరు ఎలుగెత్తి చెబుతున్నారు. ఇప్పుడు సర్వీసు కమీషన్ సభ్యుల యొక్క నియామకం సందర్భంగా చైర్మన్ యొక్క నియామకం సందర్భంగా వెనుకబడిన వర్గాల వ్యక్తి శ్రీ వీర స్వామిగారిని కాదని ప్రక్కనున్న అగ్రకులాల వ్యక్తిని పైకి తీసుకొని వచ్చింది ఈ రాష్ట్ర ప్రభుత్వం అవునా, కాదా ఆలోచించాలని అధికార పక్ష సభ్యులకు మనవి చేస్తున్నాను. జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 200 కోట్లు రు.లు వయోజన విద్యకు పెట్టి గ్రామాలలో చదువు రాని పేద వర్గాలకు, హరిజనులకు పాఠశాలలు పెట్టించి చదువు నేర్పించి వారిని సమాజంలో గౌరవంగా తలఎత్తుకునే స్థితికి తీసుకొని రావాలని ప్రయత్నం చేసింది, బీహారు; మధ్య ప్రదేశ్ ప్రభుత్వాలు హరిజనులు ఎవరైనా మెడికల్ కాలేజీలో మెడిసన్ పాస్ అయితే వెంటనే వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రయత్నాలు చేసాయి. శ్రీ సి హెచ్ కాశయ్యగారు ఇందాక చెప్పారు. పబ్లిక్ స్కూలులో రిజర్వేషను లేదు అంటే గతిలేదు. శాసనసభ్యుడు దేవాలయంలో ప్రవేశం జరుగలేదంటే గతిలేదు. ప్రభుత్వానికి అసలు ఎంతవరకు దీని మీద శ్రద్ధ ఉందో గమనించండి, ఆంధ్ర రాష్ట్రంలో హైకోర్టులో ఇప్పటివరకు హరిజనులకు ఇచ్చినటువంటి భూముల పైన ఎన్ని స్టే పిటిషనులు పెండింగులో ఉన్నాయో గమనించండి. నేను ప్రభుత్వాన్ని నిందించడం లేదు. పార్టీలు కోర్టుకు పోయాయి. గవర్నమెంటు ప్లీడర్సు ఇప్పటివరకు ఎన్ని కేసుల గురించి కోర్టులలో వివరణలు దాఖలు చేసి తొందరగా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసారు. దీనిమీద ప్రభుత్వం ఏమైన చర్య తీసుకున్నదా? Is any Minister thinking on those lines. Is the Law minister thinking on those lines సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు కాని లా డిపార్టుమెంటు కాని ఆ విధమైన ఆలోచన చేస్తున్నదా అని అడుగుతున్నాను. వందల కొలది హరిజనులకు, గిరిజనులకు ఇచ్చిన భూములు లిటిగేషనులో పడి ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వాటి విషయంలో ప్రభుత్వ అడ్వకేటును కదలించి వాటిని క్లియర్ చేయించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవి చేస్తున్నాను.

వారికి సెపరేట్‌గా ఇళ్ల స్థలాలు కేటాయించి వారిని మిగతా సమాజంలో కలువ కుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పని గట్టుకొని చేస్తున్నదని మనవి చేస్తు న్నాను. ఆంధ్ర రాష్ట్ర లో రిజర్వేషన్సు గురించి డిస్ట్రిక్టు మీటింగులలో జరుగు తున్న వ్యవహారం చూడండి. అసెంబ్లీలో ప్రజల ప్రశ్నకు ఇచ్చిన సమాధానాలు చూడండి. అనేకచోట్ల రిజర్వేషన్సు పాటించడం లేదు. వీటిమీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటున్నది? హరిజనుల పట్ల, హరిజనుల సంక్షేమం పట్ల చెన్నారెడ్డిగారి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? మేము రిజర్వేషన్సు 10 సంవత్సరాలు ఎక్స్‌టెండ్ చేసాము అని చేతులు దులుపుకోకుండా వారి రాజకీయ ఆర్థిక సమానత్వం కోసం కృషి చేస్తూ వారిని సమానంగా గౌరవిస్తూ చెప్పే మాటలు చేతంతో చేసి చూపవలసిన బాధ్యత, ధర్మం ఈ ప్రభుత్వం మీద ఎక్కువ ఉందనే విషయం విస్మరించ వద్దని అధికార పక్షం వారికి, ప్రభుత్వానికి, ముఖ్య మంత్రిగారికి హెచ్చరిక చేస్తున్నాను. సమాజంలో పరివర్తన రానిదే, సమాజంతో ఉన్న అన్ని వర్గాలలో మానసిక, ఆర్థిక పరివర్తన రానిదే ఈ వర్గాల అభివృద్ధి సాధ్యం కాదు అధికారంలో ఉన్నవారు, ప్రభుత్వంలో ఉన్నవారు ఈ విధంగా పోర్టుఫోలియో లేక పక్షపాతం చూపిస్తే గ్రామాలలోని ప్రజలు ఎలాగ చూస్తారో అర్థం కావడం లేదు ప్రభుత్వ హెడ్ దృక్పథం ఏ విధంగా ఉన్నదో చూడండి. యథా రాజా తథా ప్రజా, అదే విధంగా క్రింద కూడా జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ మాటలు చెప్పడం మాని నిజంగా హరిజనులకు, గిరిజనులకు, పేద వర్గాలకు సంక్షేమం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే వీటిని ప్రత్యక్షంగా అమలు పరిచే మెషినరి తయారు చేయండి. హరిజనుల, గిరిజనుల ఇళ్ల స్థలాలపై హైకోర్టులో ఉన్న స్టే పిటిషనులను వెకేట్ చేయించడం కోసం మెషినరీ డెవలప్ చేసి దాని ద్వారా వెకేట్ చేయండి రిజర్వేషను సూత్రాలను అమలు పరచని ఉద్యోగుల మీద తగు చర్యలు తీసుకొని సమాజంలో ఉన్న మిగతా వర్గాలతో ఈ వర్గాలను కలుపుకొనిపోయే పరిస్థితిని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

12-50 p.m. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, ఈ తీర్మానం పైన చాలమంది పెద్దలు చాల సుదీర్ఘమైన ఉపన్యాసాలు చేసినారు. ప్రత్యేకంగా దీనికి సంబంధం లేకున్నా పరోక్షంగా వారు హరిజనులను, గిరిజనులను ఏ విధంగా ప్రోత్సహించాలో చెప్పినారు అని నేను భావిస్తున్నాను. ఈ తీర్మానాన్ని సభవారు ఆమోదించాలని కోరుతు న్నాను

Mr. Speaker . The question is :

That this Ho e ratifies the amendment to the Constitution of India falling within the purview of the proviso to clause 2 of article 368 thereof, proposed to be made by the Constitution, Forty-fifth Amendment Bill, 1 80, as passed by the two Houses of Parliament.

The motion was adopted.

## MOTION ON ADDRESS BY THE GOVERNOR.

**Sri G. Ramachandra Raju (Undi)** — Sir, I move:

"That the Members of the Andhra Predesh Legislative Assembly assembled in this session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to both the Houses of the Legislature on 8th February, 1980.

Mr. Speaker: - Motion moved.

శ్రీ జి. రామచంద్రరాజు:— అధ్యక్షా, 8-2-1980వ సంవత్సరం ఉభయ శాసన సభలనుద్దేశించి వారు చేసిన ప్రసంగానికి గవర్నరుగారిని అభినందిస్తూ ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాను. గవర్నరుగారు తమ ప్రభుత్వం జరిగిపోయిన సంవత్సరంలో ముఖ్యంగా చేసిన పనులు తరువాత చేయబోయే పనులు కొన్ని వివరాలతోను కొన్ని వివరాలు లేకుండాను మన ముందు ప్రసంగించినందుకు నేను వారిని మరొకసారి అభినందిస్తున్నాను. వారు మనకు ముఖ్యంగా చెప్పిన విషయం శాంతి భద్రతల గురించి. అది చాల ముఖ్యమైన విషయం. చిన్న విషయం కాదు. తరతరాలుగా ఈ దేశంలో కులాల పేరిట, మతాల పేరిట సమాజాన్ని నాశనం చేసేటటువంటి దుష్టశక్తులు విజృంభిస్తూనే ఉన్నాయి. గవర్నరుగారు వారి ప్రసంగంలో ఇటీవల హైదరాబాదులోని పాత బస్తీలో జరిగిన సంఘటనలను గురించి ప్రస్తావించారు. అక్కడ జరిగిన అల్లర్లకు కారణం ఎవరో తెలుసు, మానవుడు చేయడానికి వీలు లేనేటువంటి ఎన్నో దుష్టచర్యలు అక్కడ జరిగాయి. దాని వెనుక బాధ్యత గల మనుషులే, దేశంలో నీతులు చెప్పే మనుషులు కూడా అక్కడ ఆ దుశ్చర్యలలో పాల్గొన్న సంగతి అందరికి తెలుసు అది వారు వారి మనస్సుని ప్రశ్నించుకోవలసిన విషయము. అయితే ఆ సందర్భంలో ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యసాహసాలతో వారి ప్రాణాలకు కూడా తెగించి విజ్ఞతను వుపయోగించి వారు స్వయంగా వెళ్ళి ఎవరెవరు ఏమేమిచేస్తున్నారో కళ్ళారా చూసి తగుచర్యలు తీసుకొని తిరిగి ఆ ప్రాంతంలో శాంతిని కలుగజేశారు. అది మనం కాదు అన్న నిజమని చెప్పే చరిత్ర మనకు ఉంది. అందువల్లనే హిందూ ముస్లిమ్ ఐక్యతకు అవిరళ కృషి జరిపినందుకు ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారికి ఎవార్డు ప్రధానం కూడా జరిగింది. అన్ని పార్టీలలోనూ శాంతిని కోరే వారు ఉన్నారు. కాని కొందరు తగులబెట్టించేవారికి మత కలహాలను, అల్లర్లను రెచ్చగొట్టేవారికి మాత్రం ఈ గౌరవం దక్కకూడదు. శాంతి భద్రతలను నిలబెట్టడానికి సహాయపడిన వారందరికి ఈ గౌరవం దక్కవచ్చును. శాంతి భద్రతలు అంటే కొట్లాటలు దోపిడీలు జరగకుండా ఉండడమే కాదు. శాంతిభద్రతలు అంటే పరిపాలనలో తమ పరిపాలన క్రింద ఉన్న ప్రతి వ్యక్తికి సామాన్యపౌరుడికి కూడా ఆహారం దొరకడం అనేది కూడా శాంతిభద్రతలలోనికే వస్తుంది. దురదృష్టవశాత్తు, కులాల పేరిట మతాల పేరిట కల్లోలాలు జరగడం చూస్తున్నాము. అటువంటివి జరిగినప్పుడు మన ముఖ్యమంత్రిగారు శాంతిని కలుగజేసినందుకు వారిని ఈ సభాపూర్వకంగా అభినందిస్తున్నాను.

గాలి, వాన, అనావృష్టిని గురించి కూడా గవర్నరుగారు ప్రసంగించారు. ఈ ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగిన నష్టాలలో ప్రజలు చాల బాధలు పడ్డారు.

ముందు కేంద్రప్రభుత్వం వారు సహాయం ఇస్తామన్నారుగాని ఇవ్వలేకపోయారు. అప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు రైతులకు సహాయం చేశారు. అన్ని పార్టీల వారు కలిసి కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడి చేశాము. అయితే వారు త్వరగా చేయలేక పోయారు. అయితే ఈ లోగా ఇక్కడ గవర్నమెంటువారు ఒక కార్పొరేషను పెట్టి రైతుకి రక్షణ ఇచ్చారు. రైతుకి ధాన్యానికి సరి అయిన ధర దొరికింది. ఇది రాష్ట్రప్రభుత్వము చేసినటువంటి మంచి పనులలో ఒక పని. అయితే మళ్ళీ రెండవ పంట వచ్చేటప్పటికి దుర్భిక్షం ప్రారంభం అయింది. వర్షాలు లేక అనేక చోట్ల పైర్లు ఎండిపోయాయి. అప్పుడు కేంద్ర ప్రభుత్వం వారు ఫుడ్ ఫర్ వర్కు అని స్కీము ఇచ్చారు, మన పంచాయతీ రాజ్ మంత్రిగారు ఎంతో శ్రద్ధతో ఈ పనులు అన్ని చేయించారు. ఈ ఫుడ్ ఫర్ వర్కు స్కీములు ఉత్తర ప్రదేశ్‌లో కూడా చేపట్టారు కాని మొత్తం మీద మన రాష్ట్రంలోనే ఇవి విజయవంతగా జరిగాయని మనవిచేస్తున్నాను. ఇక్కడ మన రాష్ట్ర ఉద్యోగులు కూడా ఈ విషయంలో శ్రద్ధగా కృషి చేశారు. దానికి కారణం కూడా రాష్ట్రప్రభుత్వోద్యోగుల ఇబ్బందులను కూడా ప్రభుత్వం కనిపెట్టి వారి జీతాల స్కేల్సును సవరించడం ఒకటి. ఇట్లా ఎంతో సమర్థవంతంగా ఈ ప్రభుత్వం ఇన్ని పనులు చేసింది చాలామందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగింది. ఇళ్లు కట్టించి ఇవ్వడం కూడా జరిగింది, కొత్త చోట చక్కగా ఇళ్లు కడితే అవి ముసుగువాడలుగా ఉన్నాయి అని కొంతమంది అన్నారు. అది పొరపాటు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వెనుక ఎప్పుడైనా జరిగాయా. ఏ ప్రభుత్వంలో అయినా జరిగాయా అని అడుగుతున్నాను ఈ రోజున ఎంతోమంది ఇళ్ళ స్థలాలు ఇస్తే, ఇళ్లు
1-00 p.m. కట్టించి ఇస్తే జనం చెన్నారెడ్డిగారు సహాయానికి వారిని చూసి వారికాళ్ల మీద పడుతున్నారు. పేద వారు వారికి నమస్కారం పెడుతున్నారు. తిరిగి దాని పునర్నిర్మాణానికి ఇంకా కొన్ని కోట్ల రూపాయలు కేటాయించి చేయాలని నేను ఈ సభా ముఖంగా చెన్నారెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సుందరయ్యగారు చెప్పారు పేదవాడికి ఏదోకొంత చెయ్యాలని, దానిని ఇవాళ మా ప్రభుత్వం చేస్తున్నది ఇంకా ఎక్కువ చేయవలసిందిగా కోరుతున్నాను. మధ్యకాలంలో రెండు సంవత్సరాలు కేంద్రంలో ఉండిన పరిస్థితులవల్ల కొంత చేయలేకపోయాము. చెన్నారెడ్డిగారు కొత్తగూడెం ఉపన్యాసంలో చెప్పినట్లు బ్యాంకులవారు వెనకడుగు వేయడం వల్ల పేదవారికి ఇళ్ల స్థలాల విషయంలో కొంత ఇబ్బంది జరిగింది. బ్యాంకులు అప్పుడు మా స్వాధీనంలో లేవు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నాయి. కాబట్టి వత్తిడి చేసినా మా ప్రభుత్వం పేదవారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడంలో బ్యాంకులను వినియోగించుకోలేకపోయాము ఇట్లు క్రింది ప్రజల గోడు పట్టించుకోవడం అటు మాకు వ్యతిరేకమైన ప్రభుత్వం కేంద్రంలోను వీటి మధ్య ఈ ప్రయాణం జరిగింది. ఈ ప్రభుత్వం ఎంతో క్లిష్ట దశలో ఎంతో సేవ చేసింది. ఆ కీర్తి ఇండియా మొత్తంలో ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే దక్కుతుంది. అది ఎవరూ కాదనడానికి వీలులేని సత్యం. అటువంటి ఇళ్ల స్థలాల విషయంలో ఈ ప్రభుత్వం కోట్లకొలది డబ్బు తీసుకువచ్చి ఎంతో చేసింది. మరో గొప్ప విషయం. చారిత్రాత్మకమైన విషయం, ఆర్థిక మహావిప్లవకరమైన

విషయం, రైతుల పాలిట కల్పవృక్షం అనతగ్గ విషయం చెన్నారెడ్డిగారు చేశారు. అది ల్యాండు రెవిన్యూ రద్దుచేయడం అనే మౌలికమైనటువంటి విషయం. దానిని చేయబోతున్నారు. మా ముఖ్యమంత్రి ఎన్నో సభలలో ఆ విషయం చెప్పారు. దానికి రూపకల్పన జరుగుతున్నది. 1980 సంవత్సరములో ముఖ్యమంత్రిగారు రైతులకు దీనిని ఒక కానుకగా సమర్పిస్తున్నారు. నలిగిపోయిన రైతు సంఘానికి ఇది ఒక కల్పవృక్షం. రైతు తన వాడకానికి ఉంచుకున్న దానికి పన్ను కట్టే అవసరం ఉండదు, మార్కెటుకు వచ్చిన ధాన్యం మీదే పన్ను ఉంటుంది. లంచ గొండితనం, గ్రామ పెత్తందార్ల ఆధిపత్యం ఉండబోదు. భూమిశిస్తు రద్దయిన తర్వాత. గొప్పవారి పొలాలు పండినా కరణాలు పండలేదని వ్రాయడం, పేద వాడికి పండకపోయినా పండిందని వ్రాయడం ఇలా లంచగొండితనానికి స్థానం ఏర్పడి ఉంది ఇప్పుడు. ఆ పరిస్థితి తొలగిపోతుంది. మేము చేయబోతున్న ఈ సంస్కరణ భూస్వామ్య వ్యవస్థపట్ల ఏర్పడిన కలుషితమైన పరిస్థితికి ఒక గొడ్డలి పెట్టు. దీనికి ఒక ప్రత్యేకత ఉంది. అది భూసంస్కరణలకంటే అన్నిటికంటే కూడా చిన్న రైతులకు మేలు జరుగుతుంది. ఎక్కువ ఉన్నవారికి మాత్రమే పన్ను ఉంటుంది. మా ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు ఇచ్చి రైతులకు పాస్ బుక్స్ ఇచ్చేందుకు ఒక పద్ధతిని నిర్ధారించింది. 60 లక్షల పుస్తకాలు సప్లయి చేశారు. ఈ విషయంలో అందరూ సహకరించాలని కోరుతున్నాను. ప్రతి శాసనసభ్యుడికి ఇది సరిగ్గా చేస్తున్నారా లేదా అని అడిగే హక్కు ఉంది. దానిని సద్వినియోగం చేసుకోవాలని మనవిచేస్తున్నాను. రెవిన్యూ మంత్రిగారు 60 లక్షల పుస్తకాలు, ఇదివరకు లేనివి ఆర్డినెన్సు ఇచ్చిమరీ పంపకం చేయించారు. దానికి కావలసిన అధికారాలను తాసిల్దార్లకు సమకూర్చారు. ఇదివరకటి ఏ ప్రభుత్వమూ చేయ లేని పనిని ఈ ప్రభుత్వం చేసింది. దీనివల్ల రైతులలో బ్రహ్మాండమైన ఉత్సాహం వచ్చింది. రైతులకున్న అనేక ఇబ్బందులు దీనిమూలంగా తగ్గుతాయి. అభివృద్ధి కార్యక్రమాలు కూడా త్వరితగతిని అమలు జరగడానికి వీలు ఏర్పడుతుంది. పొలాల మీద రుణాలు, పరపతి సౌకర్యాలు పొందటం సులభతరం అవుతుంది. ఇప్పుడు పడుతున్న ఇక్కట్లన్నీ ఇకముందు తొలగిపోతాయి. ఈ పాస్ బుక్స్ వల్ల రైతులకు తమ భూహక్కులు తెలిసి ఉంటాయి. అటువంటి పాస్ బుక్స్‌ను చురుకుగా, త్వరితగతిని పంపిణీ చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. ఈ విషయంలో మనమందరం ఏకకంఠంతో ప్రభుత్వాన్ని శ్లాఘించాలి. ఈ పాస్ బుక్స్ పంపిణీ జరుగుతున్నందుకు, ల్యాండు రెవిన్యూ రద్దు చేయాలనే ఆలోచన చేస్తున్నందుకు, మార్కెటుకు వచ్చిన ధాన్యానికే పన్ను వసూలు చేయాలనే బ్రహ్మాండమైన సూచన చేసినందుకు గవర్నరుగారిని మీ అందరి తరపున అభినందిస్తున్నాను ఇక పంచాయితీలు ఉన్నాయి. ఈ పంచాయితీలు, సమితిలు, తాలూకాలు మనం పెట్టింది కాదు. జయప్రకాశ్‌గారు చెప్పారు చిన్న పంచాయితులు, చిన్న తాలూకాలు, చిన్న రాష్ట్రాలు ఉండాలని, కానీ ఆయన శిష్యులైన జనతాపార్టీ వారే ఆ విషయంలో ఏమీ చేయలేదు. అటువంటిది ఆ పని చెన్నారెడ్డిగారు చేస్తున్నందుకు వారిని అభినందిస్తున్నాను. పూర్వం ఎప్పుడో పెట్టిన తాలూకా లలో ఇప్పుడు జనాభా ఎంతగానో పెరిగిపోయింది. ఆ తాలూకాలు ఎంతో

పెద్దదిగా ఉండటంతో ప్రజలకు ఎంతో దూరం వెళ్లి తమ పనులు చేసుకోడానికి ఎంతో కష్టపడవలసి వస్తున్నది. చిన్న తాలూకా ఉండటంవల్ల ప్రజలు తాలూకాకు వెళ్లి తమ పనులు చూసుకుని తిరిగి సాయంత్రానికి ఇంటికి రాగలుగుతాడు. ఇప్పుడు తాసిల్దారు 100 గ్రామాలు చూడాలంటే ఎంతో కష్టంగా ఉంది. తాసిల్దారు దర్శనం దొరకడం కూడా ప్రజలకు దుర్లభంగా ఉంది. ఇప్పుడు చిన్న తాలూకాలు అవుతే ఆయనను కలుసుకోవడానికి, తమ సమస్యలు చర్చించడానికి, తమ పనులు చేసుకోడానికి, లాభం పొందడానికి ప్రజలకు అవకాశం దొరుకుతుంది. మన నాయకులు జయప్రకాశ్‌గారు చెప్పిన దానిని మొత్తం భారతదేశంలో మన ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ఒక్కరే అమలుచేస్తున్నారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు స్వయంగా పరిశీలన చేసి, శాసనసభ్యుల అభిప్రాయాలను చేసుకొని జాగ్రత్తగా ఈ చిన్న సమితులు, తాలూకాలను ఏర్పాటు చేస్తున్నారు. అందువల్ల ప్రజలకు పరిపాలన త్వరగా ఇవ్వడానికి, పేదవారికి పనులు తొందరగా జరగడానికి, అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా అమలు జరగడానికి దోహదపడుతుంది. సమితులు ఉన్నాయి, ఎన్నో మీటింగులలో మనము చెప్పాము. ఇంతకు ముందు ఉన్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా ఎలక్షన్సు పెట్టడం లేదని విమర్శించారు. ఈవేళ సాహసంగా ఎలక్షన్సు పెడతామని చెప్పిన మా ముఖ్యమంత్రిగారు ఉన్నారా లేదా, ఈ ప్రభుత్వం ఉందా లేదా అనే విషయాలు మీరు మీ వక్షస్థలం మీద చేయి వేసుకొని ఆలోచించండి. ముఖ్యమంత్రిగారు నిముష నిముషానికి ప్రకటనలు చేసి, కాగితాలు తెప్పించి, అప్పీల్సు లేకుండా చేసి, మీ అందరితోటి ఆలోచించి త్వరితగతిని ఎలక్షన్సు పెట్టాలనే ఆతృతతో ఉన్నారు. అంటే ఈ గవర్నమెంటును మనము, ముఖ్యంగా ప్రతిపక్షాల వారు ఎక్కువగా అభినందించాలి. ఈ విషయంలో సమితులకు కూడా ఎలక్షన్సు పెట్టడానికి నిర్ణయించినందున వారిని ఇంకొక పర్యాయం అభినందిస్తున్నాను.

1-10 p.m. నిత్యావసర వస్తువులు ఉన్నాయి. మేము ఏమి చేస్తాము చెప్పండి. ఇది సెంట్రల్ ఛానల్. ఈ ఛానల్‌లో పెద్ద ఎత్తున మురుగు నీరు వస్తూనే ఉంది. అందుచేత కొన్ని రోజులు ఈ మురికినీటిని ఫిల్టరు చేయాలి. కేంద్ర ప్రభుత్వంలో తీసుకొన్న కొన్ని నిర్ణయాలవల్ల మొత్తం ఇండియా అంతా ఎఫెక్టు అయింది. మనము కూడా ఇండియా నుంచి వేరు కాలేము కదా! కేంద్ర ప్రభుత్వ అడుగు జాడల్లో వారి యొక్క పాలసీల ప్రకారంగా జరిగింది. అయితే ఇప్పుడు ఆగింది. ఫిల్టరు చేయాలి–వెయిట్ అండ్ సీ మీరు మురికి చేసిన దానిని ఫిల్టరు చేయనివ్వండి. తరువాత ఫిల్టరు చేసిన వాటర్ జైపాల్‌రెడ్డిగారికి ఇస్తాము అది ఎంతవరకు వెళ్ళిందంటే పూర్తిగా పాడైపోయింది. మిషన్ పాడైపోయింది. బ్రెయిన్ పాడైపోయింది. డాక్టర్లు ఇంజక్షన్సు చేసి వెంటనే సరిచేయడం చాలా కష్టము. మేము ఈవేళే చేస్తామని చెప్పడం లేదు. మీరు ఓపిక పట్టాలి. మా యంత్రాంగము, మా ప్రభుత్వము వీలైనంత త్వరలోనే ఇంకా చిన్న చిన్న సర్దుబాట్లు చేసి పెద్ద వారికి. చిన్న వారికి అందరికీ కూడా అందుబాటులో ఉండేటట్లుగా ధరలను అదుపులో పెట్టి ప్రయత్నము చేస్తుంది మా ప్రభుత్వం కొద్దిగా ప్రయత్నము

చేస్తున్నది. మీ అందరి తరఫున చెన్నారెడ్డిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మొన్న నేను సంతకి వెడుతుంటే ఒకామె కిలో మూడు రూపాయలు ఉండే ఉల్లిపాయలు రూపాయి అయిపోయాయి అంది. సంతోషం. మీరు కాదని విమర్శించినా నిజం నిజమే, చరిత్ర చరిత్రే. కొన్నిటి ధరలు తగ్గిపోయాయి. కొన్ని తగ్గుతున్నాయి మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అయితే ఇప్పుడు ప్రజాస్వామికం అంటే నేను నెగ్గితే ప్రజాస్వామ్యం అని, వెంకయ్యనాయుడు గారు నెగ్గకపోతే ప్రజాస్వామికం అనేటటువంటి బలహీనతలు మనలో ఉండకూడదు. ఇప్పుడు ఇండియాలో ఇంకా కొంత మంది చాలా విషయాలు లేవన్నారు. 20-సూత్రాల ఆర్థిక కార్యక్రమం ఉంది. గవర్నరు గారి ప్రసంగములో అన్ని పాయింట్సు ఇచ్చారు. కొంత మంది ఇది ఏదో కరపత్రం అన్నారు. అసలు విషయాలు ఏమీ లేవన్నారు. చాలా విచారం, చాలా సంతోషం ఈ 20-సూత్రాల ఆర్థిక కార్యక్రమంతో ఎన్నికలు, ప్రణాళికలు-అన్ని చూపి చారు. ఈ 20-సూత్రాల ఆర్థిక ప్రతిపాదనల మీద పని చేయబోతున్నామని చెప్పారు. మేము, సిపిఐ సోదరులు జై 20 సూత్రాల కార్యక్రమమని ఊరేగాము. మేము అంతా కలిసి పనిచేశాము. ఇది సక్సెస్ అయిందని ఏలూరులో మీటింగు పెడితే పూర్తిగా సక్సెస్ కాలేదని చెప్పిన వారిలో నేను ఒకడిని. పూర్తిగా సక్సెస్ అయిందని తీర్మానం చేశారు. అందుచేత ఈ 20-ఆర్థిక సూత్రాలు మీ ముందు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి తిరిగి పునర్నిర్మాణము చేయగలమనే ధైర్యం ఇవేళ మా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. ఈ 20-సూత్రాలను హేళన చేసినందువల్లనే ఈ వేళ మీరు ప్రజలకు దూరమై పోయారు అదే విధంగా ఇప్పుడు జరిగిన ఈ ప్రజాస్వామిక ఎన్నికలలో, ప్రజాస్వామిక విజయంగా ప్రజలు ఇచ్చిన తీర్పు కారణంగా మేము, ఓటర్సును ప్రతిపక్షాలను అభినందిస్తున్నాము. ఈ సందర్భంలో మీరు కూడా ఆకు చించుకొని అవతల పారేసి మా ఆకు దగ్గరకు వచ్చారు కదా. అందుచేత విజయం ఇందిరా గాంధీదే ఇందిరా గాంధీ సిద్ధాంతాల మీద, నిర్ణయాల మీద, ఆర్థిక కార్యక్రమాల మీద నడవాలనే దృక్పథంతో ఉన్న ఈ ప్రభుత్వాన్ని ఒకసారి అభినందిస్తున్నాను. చరిత్ర చరిత్రే. మనము ఎన్నో విమర్శలు చేశాము. చాలా మంది చెప్పారు. మహా విప్లవాల గురించి, ఆర్థిక విప్లవాల గురించి. మేము ఎప్పుడో చదివాము, అనుసరించాము కూడా, అయితే దురదృష్టవశాత్తు మా సోదర సభ్యులు మాట్లాడితే మీ కాంగ్రెసు మీ కాంగ్రెసు అంటున్నారు. మేము, మీరు-మీరు అరసువారు కలిసే ఈ 30 సంవత్సరాలలో ఈ దేశం ఈ దుస్థితికి, ఈ పరిస్థితికి జాతీయంగా, అంతర్జాతీయంగా దిగింది. మమ్ములను నిందిస్తే మేమీ పట్టు ఊరుకోము. మీలో కూడా- అచ్చన్నగారు కాంగ్రెసు గవర్నమెంటులో మంత్రి, పదేళ్ళు కాంగ్రెసు-యం. యల్. ఏ, జైపాల్ రెడ్డి గారు కూడా ఉన్నారు. మమ్ములను అనడానికి మీకు హక్కు లేదు. మనమందరము ఒక్కటి. సుందరయ్యగారు నేను ఒకప్పుడు జైల్లో ఉన్నాము. మీరు కాంగ్రెసులో ఉండి పదవులు సంపాదించి డబ్బులు సంపాదించి ఈ వేళ మమ్ములను అనే హక్కు లేదు. ఒక సామెత ఉంది 'your Children, my Children' మా కాంగ్రెసులో వారు మీ కాంగ్రెసులో కలిశారు, మీ

కాంగ్రెసులో వారు మాలో కలిశారు. అందుచేత విమర్శ చేయవద్దు. ఇక ముందు సమస్యల మీద, వాటి పరిష్కారం మీద, ఆర్థిక విప్లవం మీద, సాంఘిక విప్లవం మీద, పనులమీద–వీటి మీద చూద్దాము మొండి తనము. మీరూ రండి ముందుకు, మేమూ వస్తాము. అందుచేత ఈ గవర్నమెంటును బలపరచి గవర్నరుగారు చేసినటువంటి ఈ ప్రసంగాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తూ మరొకసారి మీ దగ్గర శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (పెందుర్తి) :— అధ్యక్షా, శ్రీ గవర్నరుగారి ప్రసంగం మీద గౌరవసభ్యులు, మిత్రులు శ్రీ రామచంద్రరాజు గారు ప్రవేశ పెట్టినటువంటి అభినందన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. శ్రీ గవర్నరుగారి ప్రసంగములో ఈ రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్నటువంటి, చేసినటువంటి, చేయబోతున్నటువంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించడం జరిగింది. ప్రతిపక్షములో ఉన్నటువంటి గౌరవసభ్యులు కొన్ని వాస్తవాలను అంగీకరిస్తు ఉన్నప్పటికి మా ప్రభుత్వాన్ని అభినందించడం ఇష్టము లేక కేవలం ప్రభుత్వంలో ఉన్నటువంటి లోపాలను ఎత్తి చూపడం అనే విషయం అనుస్యూతంగా, సాంప్రదాయసిద్ధముగా ఆచరిస్తున్నటువంటిదేనని భావించవలసి ఉంటుంది. అధ్యక్షా, తమకు తెలుసు, భారత దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ లో 1978లో జరిగినటువంటి ఎన్నికలలో ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అశేష ప్రజానీకం శ్రీమతి ఇందిరా గాంధి పార్టీ తాలూకు ప్రయోజనాల మీద ప్రత్యేకంగా పార్టీ మీద సంపూర్ణమైన విశ్వాసం ఉంచి ఈ రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ పార్టీ అధికారం స్వీకరించే అవకాశాన్ని కల్గించారు. దానిని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వం తలపెట్టిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దానిని ప్రక్కకు నెట్టి దేశంలో ఉన్నటువంటి ప్రజల తాలూకు ఆకాంక్షలు కాని, ఆశలను కాని దృష్టిలో ఉంచుకోకుండా ఇందిరా గాంధీని, ఆమె పార్టీని, ఆమెకు వత్తాసు పలికిన అనేకమంది కార్యకర్తలను మట్టుపెట్టడమే ప్రధానమైన ధ్యేయంగా పెట్టుకున్నటువంటి పరిస్థితుల నుంచే మరి గవర్నరుగారి ప్రసంగములో మనవిచేసినట్లుగా ఒక నూతన శకంలో అడుగుపెట్టిన సంధర్భములో మనము శాసనసభలో సమావేశం జరుపుకోవడం మహోత్కృష్టమైన మంగళకరంగా నేను భావిస్తున్నాను. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు - మరి గవర్నరు గారి ప్రసంగానికి మించినటువంటి పరిధిలో ఉన్నాయని చెప్పడానికి ఏ రకమైన సందేహమూ లేదు. అందుచేత భారతదేశం మొత్తం మీద గణనీయమైన ప్రగతిని సాధించినటువంటి రాష్ట్రప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది అక్షరక్రమంగా వరుసగా మొదట ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని అనడంలో ఏ రకమైన సందేహము లేదని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత అతివృష్టివల్ల కానివ్వండి లేక అనావృష్టివల్ల కానివ్వండి ఏర్పడిన ఎన్నో విషమ సమస్యలను ఎదుర్కోవలసిన పరిస్థితులువచ్చినప్పుడు ఆర్థికంగా అధిక వ్యయభారాన్నికూడా ఈ ప్రభుత్వం మోయవలసివచ్చింది. ఇటు ప్రభుత్వోద్యోగుల వేతన సవరణ సంబంధ నిర్ణయాలను

అమలుపరచడం వల్ల అయితేనేమి లేక పోలీసులు దేశ వ్యాప్తంగా ఆందోళన చేసినా ఈ రాష్ట్రములో పోలీసుల ఆందోళన లేకుండా వారి సమస్యలను సదవగాహన చేసుకొని ప్రభుత్వోద్యోగుల సంక్షేమం కూడా ఈ ప్రభుత్వము తాలూకు బాధ్యతలలో ఒకటిగా గుర్తించి వారి సంక్షేమానికి అదనపు వ్యయభారన్ని భరించిన ఘనతకూడా ఈ ప్రభుత్వానికి దక్కిందని చెప్పడంలో ఏరకమైన సందేహము లేదని మనవి చేస్తున్నాను. ఇకపోతే శాంతిభద్రతల విషయం. గత రెండున్నర సంవత్సరాలుగా ఈ దేశంలో శాంతిభద్రతల విషయం చూస్తే శాంతిభద్రతలకు నిర్వచనం లేకుండా పోయిన పరిస్థితి మనకు తెలుసు. అలనాడు బెల్చిలో జరిగిన సంఘటనా నిన్నగాక మొన్న నారాయణపూర్ లో జరిగిన సంగటనా తలచుకొన్నట్లయితే జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజాజీవనం స్థంభించిపోయిందనీ, శాంతిభద్రతలు మృగ్యమైపోయాయనీ, మనిషి తాలూకు మనుగడే దుస్తరమైపోయిందనే విషయం మనం గ్రహించవలసివుంటుంది. దానితో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ లో శాంతిభద్రతలను పరిరక్షించగలిగిన శక్తి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని అనేక సంఘటనలు రుజువు చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. అంతేకాదు. మతానికి మతానికి మధ్య వైషమ్యం ఏర్పడినప్పుడు అక్కడ శాంతిభద్రతలు కాపాడడమే కాకుండా మతాల మధ్య ఉన్నటువంటి సామరస్యాన్ని పరిరక్షించిన చెన్నారెడ్డిగారికి ఇటీవల సమైక్యతా అవార్డు ఇవ్వడంకూడా ఈ రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని కూడా ఈ రోజు మనవిచేస్తున్నాను. అంతేకాకుండా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను చూసినట్లయితే భారతదేశంలో ఎక్కడా జరగనటువంటి విప్లవాత్మకమైన మార్పులు ఈ రాష్ట్రంలో జరిగినాయి. ఇంతకుముందే రాజ్యాంగ సవరణమీద ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుమీద అనేకమంది పెద్దలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంతాలూకు చిత్తశుద్ధిని శంకించారు హరిజనులకు, ఆదివాసులకూ ఈ రాష్ట్రప్రభుత్వం చేసిన కార్యక్రమం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. నేను ఒక విషయాన్ని మనవి చేయక తప్పదు. కొంపా గోడూ లేక, తలదాచుకోవడానికి నీడలేక దౌర్భాగ్య పరిస్థితులలో ఉన్నటువంటి, అనాదిగా అణగబడి ఉన్నటువంటి తాడిత పీడిత ప్రజానీకానికి మూడు లక్షల ఇళ్లు ఒక్క సంవత్సరంలో నిర్మించిన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎందుకు అభినందించరని అడుగుతున్నాను. 200 రూపాయలు ఆహార ధాన్యాలక్రింద ఇచ్చి, 200 రూపాయల గృహ పరికరాల కోసం నగదుగా ఇచ్చి, 400 రూపాయల విలువైన ఒక గృహాన్ని నిర్మించి, అతను జీవనం గడుపుకోవడం కోసం ఇంటికి ఒక గేదెనిచ్చి, లేకపోతే ఆర్థికంగా అతను బాగు పడడానికి, ఒక వృత్తి చేసుకునేందుకు ఋణం ఇచ్చి, ఆ రకంగా అతనుకూడా సామాజికంగా, ఆర్థికంగా ఒక అడుగు ముందుకు వెళ్లడాన్ని ప్రయత్నం చేసినటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హృదయపూర్వకంగా అభినందించక తప్పదని నేను మనవిచేస్తున్నాను. అంతేకాక ఈ రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులలో ఉన్నటువంటి భావాలను, వారిలో ఉన్నటువంటి అసంతృప్తిని సకాలంలో గుర్తించి 5 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రయోజనాలు పరిరక్షించింది ఈ రాష్ట్ర ప్రభుత్వం. అంతేకాకుండా గ్రామ పరిపాలనా యంత్రాంగంలో అట్టడుగున ఉన్నటువంటి గ్రామోద్యోగులకు, అనువంశికంగా, సాంప్రదాయ సిద్ధంగా ఎన్నో సంవత్సరాలనుంచి వెనుకబడివున్న ఈ క్రింది

ఉద్యోగుల పరిస్థితులను మెరుగుపరచడానికి కూడా ఈ ప్రభుత్వం కృషి చేసింది. పోతే ఈ సందర్భంలో ఒక విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి మనవిచేయక తప్పదు. ప్రభుత్వంలో శాఖోపశాఖలుగా విస్తరిల్లుతున్న ఈ ప్రభుత్వ యంత్రాగంకు ప్రధాన జవాబుదారీగా ఉన్నటువంటి ఈ గ్రామీణ పరిపాలనా యంత్రాగం తాలూకు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచక పోయినట్లయితే ఈనాడు వస్తున్న విమర్శలకు ప్రభుత్వం సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతుంది. వారితాలూకు ఆర్థిక పరిస్థితినకూడా కొంతవరకు మెరుగుచేయాలని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడే మిత్రులు రామచంద్రరాజుగారు చెప్పారు. పట్టాదారు పాసుబుక్కుల గురించి, ఇది చాలా కాలంగా మనకు తెలుసు. ఎన్నో ప్రభుత్వాలు ప్రయత్నం చేసాయి. నినాదంగా మాత్రమే మిగిలిపోయింది. ఇది కేవలం రైతాంగం తాలూకు శ్రేయస్సుకే కాదు, ప్రభుత్వ శ్రేయస్సుకూడా ఇందులో ఇమిడి ఉంది. ఏ రైతునైనా మనం శిస్తు అడుగుతున్నప్పుడు అతనికి ఎంత భూమి ఉంది, ఆ భూమికి రేటు ఎంత పన్ను కట్టాలి చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వపరంగా మన మీద ఉన్నప్పుడు అతనికి పట్టాదారు పాసు పుస్తకాన్ని ఇచ్చి. అతని తాలూకు ఆస్థి వివరాలు, అతను ల్యాండ్ మార్టిగేజ్ బేంక్ ఋణం తీసుకొన్నాడా, లేక ఇంకొక బేంకునుంచి ఋణం తీసుకొన్నాడా లేదా అనే విషయాలను మనం పొందుపరచ గలగాం. రైతుతాలూకు భూమి హక్కులను భద్రపరచగలిగే శక్తి ప్రభుత్వానికి ఏర్పడుతుంది. ఆ రకంగా ఈనాడు 60 లక్షల పాసు బుక్కులను ఇచ్చి ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నిస్తున్నాను? అంతేకాదు. తుఫాను భీభత్సంలో ఎంతోమంది నిరాశ్రయులైనప్పుడు సకాలంలో ఆదుకొన్న ఈ ప్రభుత్వాన్ని అలనాడు జనతా పార్టీలో ఉన్నటువంటి హోం మంత్రిగారు కూడా ప్రశంసించిన విషయాన్ని మనం గుర్తించుకోవలసివుంటుంది. అంతకుముందు వచ్చినటువంటి తుఫాను సందర్భంలో కొన్ని వేలమంది ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినాలేదని ఎన్నో విమర్శలు వచ్చాయి భారతదేశం మొత్తంమీద. అందువల్ల ప్రజల ఆశలకు ప్రతిబింబంగా నిలవగలిగిన ప్రభుత్వం ఈ వేళ ఇక్కడ ఉంది. ఈనాడు దేశంలో ఇందిరాగాంధీగారు కేంద్రంలో సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగిందంటే ఇది ప్రజాస్వామ్యానికి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి మాకు ఓటు కావాలని వారు చెప్పారు. రెండున్నర సంవత్సరాల కాలంలో మనం చూసినట్లయితే అప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యం లేదని అనేక సంఘటనలు ఋజువుచేశాయి. నేతి బీరకాయలో నేయి ఎంతలేదో, బంగారు పిచ్చుకలో బంగారం ఎంతలేదో.... ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుండి, ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని చెప్పి ఓట్లు పుచ్చుకున్న వారే ప్రజాస్వామ్యాన్ని హరింపజేశారు. దానికి ఒకే ఒక నిదర్శనం ఏమిటంటే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలచేత ఎన్నుకోబడినటువంటి శ్రీమతి ఇందిరాగాంధీని సభనుంచి బహిష్కరించడం ప్రజాస్వామ్యమా అని చెప్పి దేశంలోని మేధావులు, విజ్ఞులు, చరిత్రను చర్చించినటువంటి పెద్దలు అడిగిన పరిస్థితిని మనం మర్చిపోవడానికి వీలులేదు. అందువేత గవర్నరుగారి ప్రసంగంలో

మనవిచేసినట్లు ఒక నూతన శకంలోకి మనం కాలు పెడుతున్నాం. ఒక నూతన కార్యక్రమానికి మనం అంకురార్పణ చేస్తున్నాం. ఏ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ఈ ప్రజల ఆర్థిక, సాంఘిక, సామాజిక పరిస్థితులను మెరుగుపరచి ముందుకు తీసుకపోతుందని ఆశించామో ఆ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచింది.

Sri M. Venkaiah Naidu:—Sir, I am on a point of order.

Sri N. Amarnath Reddy:—Why do you obstruct his speech ?

Sri M. Venkaiah Naidu:— I am not disturbing his speach. I am bringing to the notice of the Chair a relevant point. పార్లమెంటు తనకు ఉన్న పరిధులకు లోబడి, తన విజ్ఞానాన్ని ఉపయోగించి, అధికారులను ఉపయోగించి ఒక చర్య తీసికొని ఒకపార్లమెంటు సభ్యునిబహిష్కరించిన తరువాత ఆ పార్లమెంటు యొక్క చర్యను విమర్శించే సాంప్రదాయంకాని లేక హక్కు గాని ఈ శాసన సభలో ఉన్నటువంటి సభ్యులకు ఉందా?

శ్రీ ఎన్. అమర్‌నాథరెడ్డి:—అధ్యక్షా, పార్లమెంటు ఈ చర్య తీసుకుంది అని చెప్పారు. ప్రజలు కూడా ఒక తూరి నిర్ణయంచేసిన తరువాత పార్లమెంటు తీసుకుంది అని చెప్పారు. ఆయనేమి చెప్పారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు:—ఆ విధంగా రద్దుచేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం అని చెప్పారు. వారు.

